30-10Pg1A:Layout 1 30/10/22 11:39 PM Page 1

సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం
f: fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 269, పేజీలు : 08+4 వెల : 8.00

రాష్ట్రంలోకి ప్రవేశించిన ఈశాన్య రుతుపవనాలు 2లో

ద్వారకలో జనాభాకంటే మందిరాలు ఎక్కువ




## ఉత్తరాంధ్రకు నష్టం చేయొద్దు..



### కొందరి కుట్రలు ఫలించవు

### చంద్రబాబు బృందం ఆగడాలు చెల్లవు

### హేపెనింగ్ సిటీగా మారుతున్న విశాఖ

### - ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం అధినేత, మాజీ సీఎం ఎన్.చంద్రబాబు నాయుడు తన ఏలుబడిలో కలల రాజధాని అమరావతి నగర నిర్మాణం తేలిక కాదని తెలిసి మరీ నాటకాలు ఆడారని వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. శనివారం సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగొందల సంవత్సరాలకు పైగా చరిత్ర ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ నగరంలో సైబరాబాద్ నిర్మాత తానేనని ఆయన గొప్పలు చెప్పుకుంటూనే ఉన్నారని చెప్పారు. చంద్రబాబు హైదరాబాద్ తన పాలనలోనే మహానగరం అయిందనే కల్లబొల్లి కబుర్లతో 2014లో విభజిత ఆంధ్రకు మొదటి సిఎం అయ్యారని అన్నారు. రాజధాని పేరిట గుంటూరు, విజయవాడ మధ్య న్యూ సిటీ కట్టడానికి చంద్రబాబు వేసిన గట్టి పునాది ఆ దిశగా సాగలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం చావు దెబ్బతిన్నాక కూడా అమరావతి కబుర్లతోనే నారా వారు కాలక్షేపం చేశారని గుర్తుచేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్సీ ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఉత్తరాంధ్రకు గుండెకాయ విశాఖపట్టణాన్ని రాష్ట్రానికి పాలనా రాజధాని చేయాలని సంకల్పించింది. ఆర్థిక పునాదులు పటిష్టంగా ఉన్న వైజాగ్ వైఎస్సార్సీ పాలనలో శరవేగంతో ప్రగతి పథంలో పరుగులు తీస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతతో వ్యవహరించాల్సిన తెలుగు దేశం వికృత చేష్టలతో ఉద్యమాల పేరిట విధ్వంసకాండకు తెగబడుతోందని మండిపడ్డారు. చంద్రబాబు అండ్ కంపెనీ అరాచక ఆందోళనలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తుంటే విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా చూడడానికి ఇష్టపడని టిడిపి గావుకేకలు పెడుతోందని దుయ్యబట్టారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల విశాఖపట్నం బ్రాండ్ వాల్యూ ఊహించని రీతిలో పెరుగుతోందని స్పష్టం చేశారు. చంద్రబాబు వర్గీయులు రాజధాని అమరావతి అని భీష్మించుకుని కూర్చోవడంతో తమకు ≫2

## ఎఒబిలో భారీ డంప్

### స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులకు చెందిన పక్కా సమాచారం రావడంతో మల్కన్‌గిరి జిల్లా పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలు కటాఫ్ ఏరియాలో పెద్దఎత్తున గాలింపు చర్యలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఏవోబీలోని మల్కన్‌గిరి జిల్లాలోని జోడోంబో పరిధిలోని కుసుముపుట్టు అటవీప్రాంతంలోని భారీ డంప్‌ను పోలీసులు గుర్తించారు. ఈ డంప్‌లో ఆయుధాలతో బాటు భారీ పేలుడు సామాగ్రిను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ డంప్‌లో 303 రకం తుపాకీలు -3, గ్యాస్ గన్‌లు-2, దేశవాళీ తుపాకీలు -4, మందుపాతరలు-2, గ్రెనెడ్లు-2, డిటోనేటర్లు-20తో పాటు భారీఎత్తున పేలుడు సామగ్రి, విప్లవ సాహిత్యం, తదితర సామగ్రిను స్వాధీనం చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలు ఏవోబీ ఎస్‌జెడ్‌సీ మావోయిస్టు క్యాడర్‌కు చెందినదిగా పోలీసులు భావిస్తున్నారు. ఈ పేలుడు సామగ్రి, ఆయుధాలను అమాయక పౌరులు, భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని వారిని హతమార్చడానికి ఈ డంప్‌ను ఉంచినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో గాలింపు చర్యలను కొనసాగిస్తున్నట్టు బీఎస్ఎఫ్ అధికారులు పేర్కొన్నారు.

# ఇక ఇంటింటికి మంచినీరు



- రాష్ట్రమంతా మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు
- విశాఖ నగరానికి గోదావరి జలాలు
- గ్రామాలు, పట్టణాల్లో, శానిటేషన్, క్లోరినేషన్ సమర్థంగా జరగాలి: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు29, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామాల నుంచి నగరాల వరకు ఇంటింటికి మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. ఇదే సందర్భంలో మురుగు నీటి పారుదల వ్యవస్థలోను పలు మార్పులు చేస్తోంది.విశాఖ నగరానికి మంచినీటి అవసరాలకు గోదావరి జలాలను అందిస్తోంది.జగనన్న కాలనీలో, టిడ్కో ఇళ్లు ఉన్న ప్రాంతాల్లో కీలకంగా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసేందుకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఒక ప్రణాళికను రూపొందించి తదనుగుణంగా చర్యలు చేపట్టింది. కీలకంగా అనువును బట్టి భూగర్భడ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఎపి సమాచార పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి ప్రజారోగ్యానికి సంబంధించి సిఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అందులో భాగంగా సంబంధిత శాఖాధికారులతో ఎప్పటికప్పుడు నేరుగా ఇంట్రాక్ట్ అవుతున్నారు.ఇదే సందర్భంలో మురుగునీటిని సద్వినియోగం చేసే దిశలో చర్యలు గురించి వారికి కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. రాష్ట్రమంతటా వ్యర్థ జలాల శుద్ధికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.గ్రామాల నుంచి నగరాల వరకు ప్రతి ఇంటికి మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. మంచినీటి కాలుష్యం నియంత్రణ కోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టి ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గడప, గడపకు కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామ,వార్డు సచివాలయానికి రూ.20 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. వీటిలో సాధ్యమైనంత వరకు మంచినీరు సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు కృషిచేయాలని అధికారులు ఆదేశించారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేసే విషయంలో గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణలో కలిగుండాలన్నారు.

చెత్త లేకుండా గ్రామాలను, పట్టణాలు, నగరాలను తీర్చిదిద్దడం వలన స్వచ్ఛతతో కూడిన వాతావరణం ఎర్పడుతుందన్నారు. దీనివలన ఆరోగ్యభద్రత లభిస్తోందన్నారు. చెత్తను ఏరివేయడంతో పాటుగా,ఆ చెత్త ప్రాసెసింగ్‌ను జరగాలన్నారు. దీని వలన పర్యావరణానికి ఇబ్బంది ఉండదన్నారు. గ్రామాలు, పట్టణాల్లో శానిటేషన్, క్లోరినేషన్ సక్రమంగా జరగాల్సివుందన్నారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు.క్లాప్ కార్యక్రమానికి సంబంధించి మనం రూపొందించుకున్న కార్యక్రమం కార్యచరణ విషయంలో కచ్చి ≫2

## ఆ ముగ్గురూ జైలుకు



### తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసు

### జ్యుడీషియల్ రిమాండ్ విధించిన ఎసిబి కోర్టు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో రాజకీయంగా దుమారం రేపిన టిఆర్ఎస్ ఎంఎల్ఎలకు ప్రలోభ పెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో పట్టుబడ్డ ముగ్గురు నిందితులను రిమాండు తరలించాలన్న పోలీసుల పంతం ఎట్టకేలకు నెగ్గింది. శివార్లలోని మొయినాబాద్‌లో గల పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో గత బుధవారం సాయంత్రం వేళ వెలుగుచూసిన ఈ ఘటన టిఆర్ఎస్, బిజెపిల మధ్య తీవ్ర ఘర్షణకు దారితీయడం తెలిసిందే. తమ పార్టీకి చెందిన నలుగురు ఎంఎల్ఎలను ప్రలోభపెట్టి బిజెపిలోకి చేరేలా చూసేందుకు కుట్ర జరిగిందని తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులతో పాటు రోహిత్ రెడ్డిలు కలిసి స్టింగ్ ఆపరేషన్ నిర్వహించడం విదితమే. ఈ క్రమంలో ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మతో పాటు ఎపిలోని చిత్తూరుకు చెందిన సింహయాజీ అలియాస్ సింహయాజులు, హైదరాబాద్‌కు చెందిన నందకుమార్ ఊరఫ్ నందగోపాల్‌లు పట్టుబడ్డారు. ఈ ముగ్గురు రోహిత్ రెడ్డితో ఫోన్‌లో టిఆర్ఎస్ ఎంఎల్‌ల కొనుగోలుకోసం ఫోన్‌లో మాట్లాడిన వ్యవ ≫2

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ
(ఇంధన మంత్రిత్వశాఖ క్రింద చట్టబద్ధమైన సంస్థ, భారత ప్రభుత్వము)
4వ అంతస్థు, సేవాభవన్, ఆర్.కె.పురం, న్యూఢిల్లీ-110066 (ఇండియా)
వెబ్‌సైటు: www.beeindia.gov.in, ఫోన్: 011-26766700

బహిరంగ ప్రకటన

కొంతమంది తయారీదారులు విద్యుత్ ఆదా చట్టం విభాగము 14ని ఉల్లంఘిస్తూ BEE స్టార్ రేటింగు లేని LED బల్బులను విక్రయించుచున్నారు. కావున ఉత్పత్తుల కొనుగోలుకు ముందు స్టార్ లేబుల్‌ను పరిశీలించాల్సిందిగా సలహానివ్వబడుచున్నారు.


ఉత్పత్తి పై చూపబడిన స్టార్ లేబుల్ ప్రామాణికతను పరిశీలించేందుకు, BEE పోర్టల్‌ను దర్శించండి:

www.beestarlabel.com/searchCompare



CBC 34106/12/0008/2223

విద్యుత్ ఆదా కోసం ఎల్లప్పుడూ BEE స్టార్ రేటెడ్ పరికరాలను ప్రాధాన్యమివ్వండి








శనివారం మహబూబ్‌నగర్‌జిల్లాలో పాదయాత్ర సందర్భంగా గిరిజనులతో కలిసి కొమ్ముడ్యాన్స్ చేస్తున్న రాహుల్

# బిజెపిది విద్వేషం...టిఆర్ఎస్‌ది దోపిడి

## మోడీ, కెసిఆర్ ప్రజా వ్యతిరేక పాలనపై రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం

## తెలంగాణలో నాల్గవ రోజు ఉత్సాహంగా సాగిన భారత్ జోడో యాత్ర

**హైదరాబాద్, అక్టోబరు 29 ప్రభాతవార్త:** దేశంలో బిజెపి విద్వేషం, రాజకీయాలు చేస్తుంటే, టిఆర్ఎస్ ప్రతి అంశంలోనూ దోపిడికి పాల్పడుతున్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు దొందు దొందున్నారే వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. మోడీ, కెసిఆర్ ప్రజా వ్యతిరేక పాలనపై రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం భారత్ జోడోయాత్ర 52వ రోజు ధర్మాపూర్ లోని జయ ప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ప్రారంభించారు. ఉదయం ఆరుగంటలకే తెలంగాణలో నాలుగవ రోజు యాత్రలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం నుంచి పాదయాత్రగా సాగిన రాహుల్‌గాంధీ భారత్ జోడో జన జాతరగా ముందుకు సాగింది. పాదయాత్ర ప్రారంభం కాగానే ఎమ్మెల్యే సీతక్క ఆదివి బిడ్డలతో అడుగులు వేస్తూ దేశాన్ని ఐక్యం చేస్తూ ముందుకు కదులుదాం అంటూ నినదిస్తూ ముందుకు సాగింది. తమ ఆదివి బిడ్డలతో రాహుల్‌గాంధీ కొమ్ముడ్యాన్స్ చేశారు. తమ జాతి సంతోషం ఉన్న దుఃఖమున్న ఆదివాసీ డోలువాయిస్తూ ఆటపాటలతో సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటామని, అలాంటి సంప్రదాయాన్ని రాహుల్ అన్న గౌరవిస్తూ మాతో పాటు కలిసి కొమ్ము నృత్యం చేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని సీతక్క సంతోషాన్నివ్యక్తం చేసింది. భోజన విరామ సమయంలో వివిధవర్గాలతో సమావేశమైన రాహుల్ వారికి యాత్ర ద్వారా భరోసా ఇచ్చారు. అనంతరం అప్పన్నపల్లి, కెసిఆర్ ఏకోపార్కు, శంకరాయపల్లి, తండా మీదుగా రాహుల్ యాత్ర జడ్చర్ల చౌరస్తాకు చేరుకుంది. అక్కడ ప్రజలను ఉద్దేశించి రాహుల్‌గాంధీ ప్రసంగించగా, తెలంగాణ ఎన్ఎస్‌యుఐ నేతల బల్మూరి వెంకట్ అనువదించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ బిజెపి అన్నదమ్ముల నడుమవిద్వేషాలు రగిలించి మనదేశాన్ని బలహీన పరిచేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. నోట్ల రద్దుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసిందని ధ్వజమెత్తారు. ఒకవైపు నరేంద్రమోడీ రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెస్తే, తెలంగాణలో కెసిఆర్ ధరణి, గిరిజనుల భూములు గుంజుకునే పనిలో పడ్డారని ఆరోపించారు. మోడీ నల్ల చట్టాలను కెసిఆర్ పూర్తి ఇద్దాదని గుర్తుచేశారు. జిఎస్‌టి ద్వారా చేనేత కార్మికుల నడ్డి విరిచారన్నారు. దేశంలో విధ్వంసాలు, విద్వేషాలు వ్యతిరేకంగా ప్రజలు నిలుస్తున్నారన్నారు యాత్ర ద్వారా దేశ సమైక్యతను చాటిచెప్పే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ మన దేశ చరిత్రకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని వ్యాఖ్యానించారు. దేశంలోని నలుగురు సంపన్నులకు మాత్రమే సంపదను కొల్లగొట్టి పెడుతున్నారని మండిపడ్డారు. భారత్‌దేశంలో బిజెపి వలన అధిక సంపన్నులు, అధిక నిరుద్యోగులు ఉండటానికి బిజెపి కారణమన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు, రైతులకు ఈ దేశంలో న్యాయం జరగదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్యా, వైద్య సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. అనంతరం అక్కడి నుంచి నుంచి గొల్లపల్లి సమీపంలోని లలితాంబిక ఆలయం వద్ద ఏర్పాటుచేసి రాత్రి బస వద్దకు యాత్ర చేరుకుంది.

# ఇక ఇంటింటికి మంచినీరు

≫తత్వం ఉండాలన్నారు. కార్యక్రమం అమలులో చిత్తశుద్ధి లోపించకూడదన్నారు. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్డేట్ నివేదికలుండాలన్నారు. వాటిని అనుసరించి అన్ని విధాలుగా ఉండేవిధంగా కార్యాచరణను చేపట్టాలన్నారు. ప్రతి గ్రామం,పట్టణం,నగరం ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలుండాలన్నారు. మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేకశ్రద్ధను చేపట్టాలన్నారు.ఎక్కడా మంచినీటి తలెత్తకూడదన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలన్నారు ఆరోగ్యవంతమైన సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేశారు.సంక్షేమ పథకాలు ఫలాలు అందరికి అందుబాటులోకి తీసుకుని వచ్చే గురుతర బాధ్యతో పాటుగా గ్రామీణ,పట్టణ,నగర ప్రాంతాల్లో స్వచ్ఛమైన పరిసరాలు వాతావరణం ఉండే విధంగా చర్యలను చేపట్టామన్నారు. అందులో భాగంగానే జగనన్న స్వచ్ఛ సంకల్పం, క్లాప్ అమలుచేస్తున్నామన్నారు.ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్నివిధాలుగా సహకరించాలన్నారు.ఇప్పుడున్న కోవిడ్ సంక్షోభకాలంలో సైతం మనం రాష్ట్ర ప్రగతికి ఉరకేంచింది ప్రతి కార్యక్రమం అమలు చేయాలన్నారు.స్వచ్ఛ సంకల్ప, క్లాప్ ఇతర సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి సిఎం జగన్ అధికారులకు పలు ఆదేశాలు,మార్గదర్శకాలు జారీ చేశారు.జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లను వ్యయమవుతుందన్నారు, ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు.మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనావుతుందన్నారు.మెదటి విడత కాలనీల నిర్మాణానికి రూ.16వేల కోట్లు వ్యయం అయ్యే అవకాశాలున్నాయన్నారు. జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్‌)ను, అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం, పారిశుధ్యం కోసం ప్రత్యే క శ్రద్ధ వహించాలన్నారు.విశాఖపట్టణం,విజయవాడ నగరాల్లో మంచినీటి సమస్య అంశాలపై తక్షణ దృష్టిని కేంద్రీకరించాలనా న్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టు,బీచ్ కారిడార్ ప్రాజెక్ట్, పోలవరం నుంచి గోదావరి జలాలను పైపుల ద్వారా విశాఖకు తరలిస్తామన్నారు.ఈ పనులన్నింటిని శరవేగంగా పూర్తి చేయాలన్నారు.నాలుగు వారాల తరువాత ఈ అంశాలపై సమీక్షను నిర్వహించాలన్నారు.దీని తరువాత మెట్రో ప్రాజెక్టుపై దృష్టిపెట్టాలన్నారు,దీని తరువాత మెట్రో ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలన్నారు. విశాఖ నుంచి బీమిలి వరకు ఇప్పుడున్న బీచ్‌రోడ్డు విస్తరణ,బీమిలి నుంచి భోగాపురం వరకు బీచ్ రోడ్డు నిర్మాణంపై సమావేశంలో సీఎం జగన్‌కు పలు ప్రతిపాదనలను గురించి అధికారులు వివరించారు.రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వెంటనే పూర్తి చేయాలన్నారు.భూసేకరణతో కలుపుకుని భీమిలి నుంచి భోగాపురం రోడ్డు నిర్మాణానికి దాదాపు రూ.1,167 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఆ దిశలో కార్యాచరణను వేగంగా జరగాలన్నారు. బీచ్ కారిడార్ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.విశాఖలో ఐటి ప్రాధాన్యత పనిగా గుర్తించాలన్నారు. దేశంలోనే అందమైన రోడ్డుగా నిలిచిపోవాలన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణంపైనా ప్రత్యేక శ్రద్ధను పెట్టాలన్నారు.పోలవరం నుంచి విశాఖకు గోదావరి జలాలను పైపు లైను ద్వారా నీటిని తరలించే దిశలో చర్యలు సత్వరం ప్రారంభించాలన్నారు. రాబోయే 30 ఏళ్ల వరకు మంచినీటి ఎద్దడి లేకుండా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దాలన్నారు. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తించాలన్నారు. విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్ గేట్ నుంచి భోగాపురం వరకు మెట్రోను ప్రతిపాదించినట్టు తెలిపారు.ఇందుకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధమైందన్నారు.మొత్తంగా 76.9కిలో మీటర్ల మేర నిర్మాణానికి వీలుగా ఐది ఉందన్నారు.మొత్తంగా మెట్రో పరిధిలో 53 స్టేషన్లు ఉంటాయన్నారు.వీటితో పాటుగా 60.2కిలో మీటర్ల మేర ట్రాం కారిడార్ నిర్మాణం జరుగుతుందన్నారు.మొత్తంగా మెట్రో,ట్రాం కలిపి 137.1కిలో మీటర్ల కారిడార్ ఉంటుందన్నారు.ట్రాం సర్వీసులకు రూ.6వేల కోట్లకు పైగా ఖర్చు అవుతుందన్నారు.మెట్రో,ట్రాంలకు కలిపి మొత్తంగా రూ.20వేల కోట్లు వ్యయం అవుతుందన్నారు. మెట్రో,ట్రాం నిర్మాణ శైలిలో మంచి డిజైన్లు పాటించాలన్నారు.నగరానికి అందం తీసుకుని వచ్చే విధంగా ఉండాలన్నారు.




శనివారం న్యూఢిల్లీలోని జామియా మిల్లియా (వర్సిటీ)లో 102వ స్థాపనోత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి డా. సుభష్ సర్కార్

# నష్టం చేయొద్దు..

≫ఉత్తరాంధ్రలో నిలువ నీడ దక్కదనే భయంతో సేవ్ ఉత్తరాంధ్ర అంటూ దుర్మార్గమైన నాటకానికి స్క్రిపు రూపొందించారని మండిపడ్డారు. కడుపుమంటతో, రాజకీయ అసూయాద్వేషాలతో తెలుగుదేశం తెరతీస్తున్న అబద్దాలు, అర్థసత్యాల ప్రచారోద్యమం జనాదరణ లేక నీరుగారిపోతోందని చెప్పారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలు చేష్టలు, ప్రకటనల వల్ల గత మూడేళ్లుగా పెరగుతున్న విశాఖపట్నం ప్రతిష్టకు హానీ జరుగుతుందనే ఆలోచన విజనరీ మాజీ సిఎంలో కనిపించడం లేదన్నారు. ఉత్తరాంధ్రను కాపాడతామనే పేరుతో విశాఖనగరానికి కీడు చేస్తున్నామనే వాస్తవం 72 ఏళ్ల నేత కళ్లకు కానరావడం లేదు. తన హయాంలో రాజధాని పేరుతో కృష్ణా, గుంటూరు జిల్లాలకు చేసిన నష్టం ఆయన మరిచిపోయారన్నారు. ఐటీ ఫార్మ వంటి రంగాలు వేగంగా విశాఖ నగరానికి విస్తరించే అవకాశాలున్న హైదరాబాద్‌ను అభివృద్ధి జరుగుతున్న నగరం అనే అర్థంలో హేపెనింగ్‌సిటీ అనేవారని గుర్తుచేశారు. అదేవిధంగా నేడు విశాఖ కూడా ప్రగతిశీల నగరంగా పరుగులు పెడుతూ మరో హేపెనింగ్ సిటీ అవుతోందని తెలిపారు. ఈ తరుణంలో నగర అభివృద్ధికి గండికొట్టడానికి ఉత్తరాంధ్ర తెలుగుదేశం నేతలను వారి నాయకుడు నిస్సిగ్గుగా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఓటమి పాలైన టిడిపి ఏం చేయకూడదో అదే చేస్తున్నదనే వాస్తవాన్ని ఉత్తరాంధ్ర ప్రజలే కాదు అందరూ గమనిస్తున్నారని అన్నారు.

# రాష్ట్రంలో ప్రవేశించిన ఈశాన్య రుతుపవనాలు

**విశాఖపట్నం, అక్టోబరు 29,ప్రభాతవార్త :** ఈశాన్య రుతుపవనాలు, తమిళనాడు, ఎపిలో ప్రవేశించాయి. ఈమేరకు భారత వాతావరణ శాఖ ఓ ప్రకటన చేసింది. తమిళనాడు వార్షిక వర్షపాతంలో ఎక్కువ మొత్తం అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు కొనసాగే ఈశాన్య రుతుపవనాల ద్వారానే నమోదు కానుంది. తమిళనాడు తీరప్రాంతాలు, పుదుచ్చేరి, కరైకాల్, ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా ప్రాంతాల్లోకి ఈశాన్య రుతుపవనాలు ఇవాళ ప్రవేశించినట్టు వాతావరణ శాఖ ప్రకటించింది. బంగాళాఖాతం, దక్షిణ ద్వీపకల్పం మీదుగా ఈశాన్య గాలులు, రుతుపవనాల ప్రభావంతో ఆయా ప్రాంతాల్లో వర్షాలు మొదలైనట్టు తెలిపింది.

# మోడీ పెద్ద తప్పు చేశారు..

## ● విభజన హామీలు విస్మరించారు ● అమిత్‌షా చెప్పులుమోసిన చేతులతో బండి ప్రమాణం చేయడం పాపం ● మోడీ సర్కార్ పాలనపై ఐదు ఛార్జిషీట్లు వేసిన తెలంగాణ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 29:** మునుగోడు, తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ధనబలంతో కొనాలనుకుంటున్న బిజెపిపైన చార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఈ చార్జ్‌షీట్‌లో నిర్దిష్టమైన ఆధారాలతో కూడిన ఆరోపణలు చేసినట్లు కెటిఆర్ వివరించారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఉన్న పార్టీ చేసిన పనులుచెప్పాలి. వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదు. దివాళాకోరు రాజకీయాలను మునుగోడు ప్రజలు హర్షించరు. మునుగోడులో అసాధారణమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న మేం ఏం చేశామో స్పష్టంగా చెప్పి ఓట్లు అడుగుతున్నామని తెలిపారు. గెలిస్తే చేయబోయే పనులు కూడా చెబుతున్నామన్నారు. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే మునుగోడును అనాథలా వదిలేశాడు. కేంద్రంలో ఉన్న బిజెపి మునుగోడులో ఏం చేసింది? బిజెపి వ్యక్తిగత నిందారోపణలు చేస్తోంది. బిజెపిని ఎండగట్టేందుకే చార్జ్‌షీట్ తీసుకొచ్చామన్నారు. జేపీ నడ్డా ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఫ్లోరోసిస్ కేంద్రాన్ని పెడతానన్నారు. ఫ్లోరోసిస్ నిర్మూలన కోసం బిజెపి ఏమీ చేయలేదని పేర్కొన్నారు. ఫ్లోరోసిస్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయలేదు. ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులను అనాథలుగా చేసిందిని ఆరోపించారు. దేశంలో ఏ ప్రధాని చేయని తప్పు మోడీ చేశారని, చేనేత, ఖాదీ ఉత్పత్తులపై పన్ను విధించిన మొట్టమొదటి ప్రధాని మోడీ అని తప్పుపట్టారు. మోటార్లకు మీటర్లు పెట్టాలనే దుర్మార్గపు కుట్ర చేసింది బిజెపియేనన్నారు. తెలంగాణను విద్యుత్ సమస్యల వలయంలోకి నెట్టే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. సిలిండర్ ధర రూ.1100 దాటిందని తెలిపారు. పెట్రోలు ధర పెంపుతో దిగువ, మధ్య తరగతి,పేదల నడ్డి విరిచారని దుయ్యబట్టారు.. ముడి చమురు ధర పెరగక పోయినా మోడీ ధర పెంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రో ధరల పెంపుతో ఉప్పు, పప్పులు, బియ్యం,నూనె ధరలు పెరిగాయి. పేదల సంక్షేమ పథకాలకు కోత పెట్టాలని బిజెపి చూస్తోందన్నారు. నల్లధనం విషయంలో తెల్ల ముఖంవేశారన్నారు. జన్‌ధన్‌ఖాతాల విషయంలో మధ్య తరగతి కుటుంబాల తరఫున చార్జ్‌షీట్ వేస్తున్నామని కెటిఆర్ పేర్కొన్నారు.

# ఆ ముగ్గురూ జైలుకు

≫హారం స్టింగ్ ఆపరేషన్‌లో రట్టవడం సంచలనం రేపింది. రోహిత్ రెడ్డికి వ౦ద కోట్ల రూపాయలు, మిగతా ముగ్గురు ఎంఎల్ఎలకు తలా 50 కోట్ల రూపాయలు చెల్లించేందుకు రెడీగా వున్నట్లు నిందితులుగా వున్న రామచంద్ర భారతి, సింహ యాజి, నందకుమార్‌లు సిద్దమవడం స్టింగ్ ఆపరేషన్‌లో వెలుగు చూసింది. ఈ సందర్భంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, సిబిఐ పేర్లను కూడా వారు వాడడం మరింత సంచలనం రేపింది. దీని తరువాత స్టింగ్ ఆపరేషన్‌లో భాగంగా రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు రంగంలోదిగి ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లను 26వ తేదీ రాత్రి అరెస్టు చేసి వీరిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. దీని తరువాత 27వ తేదీన వీరిని సరూర్‌నగర్‌లోని ఏసిబి కోర్టులో హాజరు పరచగా ప్రైవేటు వ్యక్తులపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయడంపై న్యాయమూర్తి అభ్యంతరం చెప్పడంతో పాటు ఈ కేసులో లంచం తాలూకు సొమ్ము పట్టుబడక పోవడం వల్ల ముగ్గురు నిందితులకు వెంటనే బెయిలు మంజూరు చేయడంతో పాటు వీరికి సిఆర్‌పిసి 41ఎ సెక్షన్ కింద నోటీసులు ఇవ్వాలని పోలీసులను ఆదేశించారు. దీంతో సైబరాబాద్ పోలీసులు చేసేదిలేక ముగ్గురు నిందితులకు సిఆర్‌పిసి 41ఎ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చి పం పించి వేశారు. అయితే దీనిపై మరుసటిరోజు అంటే శుక్రవారంనాడు సైబరాబాద్ పోలీసులు ఎసిబికోర్టు తీర్పును హైకోర్టులో అత్యవసర పిటిషన్ కింద సవాల్ చేశా రు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ముగ్గురు నిందితులను హైదరాబాద్ విడిచి వెళ్లరాదని ఆదేశించింది. దీనిపై శనివారంనాడు అత్యవసరంగా విచారణ చేబట్టి ఈ కేసులో ఎసిబి కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయడంతో పాటు టిఆర్ఎస్ ఎంఎల్ఎలకు ప్రలోభపెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులు రామచంద్రభారతి, సింహ యాజి, నందకుమార్‌లను వెంటనే సైబరాబాద్ పోలీసులకు లొంగిపోవాలని ఆదేశించింది. వీరిని రిమాండుకు తరలించాలన్న సైబరాబాద్ పోలీసుల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. దీని తరువాత వెంటనే రంగంలో దిగిన సైబరాబాద్ పోలీసులు టోలిచౌకిలోని హిల్‌టాప్ అపార్ట్‌మెంట్‌లో వున్న రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లను అదుపులోకి తీసుకుని నేరుగా కమిషనర్ స్టీపెన్ రవీంద్ర ఎదుట హాజరు పరిచారు. అనంతరం న్యాయవాదుల సమక్షంలో సంతకాలు జరిగిన తరువాత ముగ్గురిని నార్సింగిలోని సైబరాబాద్ ఎస్ఓటి కార్యాలయానికి తరలించారు. అక్కడ వారిని కొంతసేపు విచారించారు. అనంతరం చేవెళ్లలోని సర్కారు ఆసుపత్రికి ముగ్గురిని తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇదే సమయంలో కరోనా పరీక్షలు కూడా నిర్వహించారు. ముగ్గురు ఆరోగ్యంగా వున్నట్లు వైద్యులు నిర్ధారించిన తరువాత సాయంత్రం ఆరు గంటల సమయంలో తిరిగి మొయినాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసు స్టేషన్‌లో రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లను పోలీసు అధికారులు మరోసారి విచారించి ఎంఎల్ఎ లను ప్రలోభ పెట్టేందుకు సంబంధించిన కుట్ర కేసుకు సంబంధించి వాంగ్మూలం తీసుకున్నారు. ఈ సమయంలో ముగ్గురు నిందితులు తమకు ఏమీ తెలియదని బుకాయించినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిన సమయంలో జరిగిన స్టింగ్ ఆపరేషన్‌లో రట్టయిన ఆడియో, వీడియో సాక్ష్యాలను ముందు వుంచి ముగ్గురు నిందితులను భిన్న కోణాల్లో విచారించి తగిన సమాచారాన్ని పోలీసులు రాబట్టినట్లు తెలిసింది. దీనితరువాత రాత్రి తొమ్మిది గంటల సమయంలో రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లను పోలీసులు భద్రత మధ్య సరూర్‌నగర్‌లోని ఎసిబి కోర్టు న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరిచారు. దీని తరువాత ఈ కేసును మరోసారి విచారించిన ఎసిబి కోర్టు న్యాయమూర్తి ముగ్గురు నిందితులకు రెండు వారాల పాటు రిమాండు విధించారు. దీని తరువాత ముగ్గురు నిందితులను సైబరాబాద్ పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:29/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 561668
2nd Prize Rs.7000/- 16247
3rd Prize Rs.3500/-
12522 13300 19607 33075 39851
59099 72199 75063 87659 87906
4th Prize Rs.200/-
0393 1977 4616 4780 5109 5410 6907
7814 8156 9627
5th Prize Rs.100/-
2475 4362 4722 4796 6074 7747 7978
8059 8994 9969
6th Prize Rs.50/-
0090 2620 3989 5335 6214 7503 8500
0130 2901 4024 5391 6236 7571 8511
0267 2906 4030 5490 6363 7629 9013
0365 2941 4223 5525 6474 7684 9068
0775 3142 4295 5722 6624 7692 9363
1127 3224 4300 5738 6694 7744 9665
1242 3266 4557 5749 6784 7896 9785
1392 3346 4632 5780 6795 7953 9835
2137 3376 4809 5796 6905 7968 9890
2228 3405 4812 5818 6996 8098 9982
2234 3455 4860 5906 6997 8139
2370 3484 4942 5913 7146 8152
2387 3828 4949 5965 7199 8189
2422 3869 5012 6088 7260 8363
2446 3911 5310 6149 7444 8372

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 625834
2nd Prize Rs.7000/- 05389
3rd Prize Rs.3500/-
01783 06695 20212 30255 58828
86321 87205 91169 96486 98311
4th Prize Rs.200/-
0677 0712 1163 1296 2738 3421 3564
4275 5039 6530
5th Prize Rs.100/-
1757 2568 3001 3145 3485 4434 4973
5513 6528 7917
6th Prize Rs.50/-
0206 1805 2812 4109 5965 7381 9331
0333 1901 2874 4127 6206 7730 9381
0418 1917 2903 4241 6331 7777 9444
0670 1959 2937 4414 6465 7948 9487
0837 2050 3085 4436 6526 8005 9506
0935 2054 3226 4445 6535 8036 9507
0974 2093 3313 4449 6654 8090 9565
1143 2130 3329 4476 6665 8200 9794
1149 2152 3398 4663 6732 8266 9804
1470 2375 3424 4987 6862 8372 9957
1483 2486 3536 5113 7087 8506
1522 2519 3682 5148 7107 8573
1728 2537 3895 5196 7182 8852
1755 2600 4058 5380 7263 8908
1766 2708 4103 5531 7323 9145

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:29/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 534526
2nd Prize Rs.7000/- 40365
3rd Prize Rs.3500/-
01027 09194 21471 25011 37369
43974 57610 60752 61960 90334
4th Prize Rs.200/-
2338 2583 3118 4564 5529 6288 6337
6938 7636 8803
5th Prize Rs.100/-
0111 1001 1428 2448 3158 4796 5648
6245 6776 9526
6th Prize Rs.50/-
0002 2197 3484 4357 5956 7146 8900
0013 2206 3602 4476 6118 7195 9196
0445 2238 3674 5061 6134 7262 9299
0712 2305 3680 5135 6137 7342 9384
0880 2441 3721 5337 6287 7368 9475
1115 2544 3875 5418 6335 7575 9645
1255 2558 3991 5534 6348 7874 9717
1307 2663 4076 5563 6496 7930 9766
1332 2831 4145 5615 6617 8080 9790
1344 2897 4146 5654 6669 8101 9939
1676 2926 4184 5656 6923 8427
1777 3065 4274 5685 6931 8507
1921 3076 4306 5793 7014 8552
1969 3136 4319 5852 7107 8785
2181 3426 4349 5869 7109 8831

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 639879
2nd Prize Rs.7000/- 87106
3rd Prize Rs.3500/-
08835 16275 23489 24141 39167
57885 69503 71644 78886 99906
4th Prize Rs.200/-
1498 1986 3353 3969 5519 6259 7374
7501 7667 9746
5th Prize Rs.100/-
0744 1947 2481 4309 5588 7605 7924
8003 9256 9883
6th Prize Rs.50/-
0210 1750 3149 4998 5942 7774 9462
0215 1761 3305 5033 5952 7853 9463
0295 1860 3471 5102 6330 7935 9472
0392 1895 3546 5192 6345 7958 9559
0719 1926 3728 5265 6606 8089 9576
0732 2159 3729 5326 6661 8177 9666
0817 2244 3918 5384 6714 8212 9728
0854 2311 4125 5444 6816 8512 9760
0976 2334 4238 5467 6830 8705 9764
1040 2443 4426 5556 7086 8734 9790
1143 2536 4502 5638 7161 8946
1197 2749 4537 5714 7235 8980
1375 2772 4539 5793 7398 9065
1641 2903 4544 5849 7585 9131
1728 2919 4894 5865 7648 9289

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:29/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 833285
2nd Prize Rs.7000/- 78434
3rd Prize Rs.3500/-
01357 20696 25327 45696 47603
54584 56923 57609 62282 94676
4th Prize Rs.200/-
1201 2352 2621 5506 7004 7445 7584
8392 8862 9228
5th Prize Rs.100/-
0449 0906 2859 2999 4358 4445 4580
6331 6971 8744
6th Prize Rs.50/-
0252 1649 3537 4943 6191 8049 9123
0330 1697 3615 5123 6363 8076 9150
0503 2002 3651 5208 6368 8100 9192
0550 2070 3707 5231 6414 8103 9321
0672 2201 3908 5232 6522 8196 9450
0728 2242 3922 5235 6532 8206 9531
0976 2480 4105 5292 6723 8290 9538
1106 2583 4182 5309 6873 8383 9590
1204 2806 4263 5315 6889 8501 9795
1240 2834 4399 5379 7203 8519 9851
1281 2912 4590 5567 7342 8737
1317 3196 4617 5648 7591 8775
1349 3232 4689 5834 7736 8895
1417 3322 4764 5855 8042 9096
1546 3367 4865 6127 8046 9099

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 429547
2nd Prize Rs.7000/- 14467
3rd Prize Rs.3500/-
07382 17755 23335 24519 42673
60059 65621 68470 72518 76931
4th Prize Rs.200/-
0476 2329 2476 3795 5665 5968 6176
8478 8995 9916
5th Prize Rs.100/-
0125 0884 1355 1498 3513 6678 7342
8947 9079 9872
6th Prize Rs.50/-
0031 1282 2574 3769 5023 6677 8681
0171 1311 2631 3888 5053 6698 8695
0191 1351 2679 4167 5134 6710 8705
0231 1410 2757 4200 5220 6739 9143
0311 1458 2859 4290 5371 6761 9385
0351 1510 2936 4372 5412 7136 9389
0422 1597 3035 4549 5618 7224 9561
0660 1765 3098 4631 5711 7524 9587
0699 1984 3317 4716 5825 7651 9650
0976 2278 3567 4733 6037 7738 9710
0991 2340 3584 4833 6144 7789
0999 2419 3586 4847 6241 8043
1142 2425 3701 4918 6345 8064
1145 2434 3723 4953 6432 8541
1214 2561 3743 5002 6501 8614

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:29/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 673503
2nd Prize Rs.7000/- 49015
3rd Prize Rs.3500/-
13065 17303 18734 31646 33111
42922 56945 65558 83028 93635
4th Prize Rs.200/-
0340 1329 3654 3908 4026 5690 6145
6209 6277 6392
5th Prize Rs.100/-
2853 3096 3234 3579 3986 4670 5181
5832 6049 8909
6th Prize Rs.50/-
0013 1056 2990 4457 5567 7274 9295
0027 1438 3200 4488 5844 7280 9344
0106 1931 3280 4518 5874 7344 9411
0201 1969 3419 4779 5888 7483 9452
0291 2000 3588 4841 5936 7487 9503
0382 2039 3590 4866 6152 7575 9535
0486 2067 3611 4954 6210 7619 9605
0519 2176 3685 4961 6283 7650 9701
0602 2442 3892 4978 6307 7930 9799
0640 2503 4069 5029 6364 7954 9867
0737 2582 4076 5042 6679 8062
0920 2733 4155 5063 6730 8215
0933 2771 4173 5098 6769 8414
0980 2939 4331 5169 6824 8878
1036 2976 4377 5399 7001 9031

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 419970
2nd Prize Rs.7000/- 27215
3rd Prize Rs.3500/-
03469 03630 19265 37546 49387
57446 67652 84409 92798 95054
4th Prize Rs.200/-
0218 0626 2311 3234 4968 5794 6174
6979 7475 8028
5th Prize Rs.100/-
0032 1698 2920 4154 4467 5940 6651
7636 7759 9454
6th Prize Rs.50/-
0176 0975 3197 5249 6198 7739 8951
0195 1281 3361 5402 6265 7780 9050
0281 1526 3429 5429 6295 7906 9158
0329 1655 3483 5463 6388 7981 9410
0346 1725 3698 5471 6425 8036 9414
0462 1817 3896 5757 6605 8273 9489
0503 2236 4032 5828 6668 8274 9600
0514 2360 4042 5865 6781 8299 9757
0650 2387 4133 5879 7037 8550 9940
0754 2429 4518 5891 7042 8625 9971
0771 2543 4611 5970 7276 8650
0830 2720 4789 5985 7338 8766
0877 2842 4833 5995 7394 8789
0910 2936 5109 6074 7555 8792
0950 3069 5230 6189 7693 8918

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:29/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 335818
2nd Prize Rs.7000/- 59549
3rd Prize Rs.3500/-
03305 16510 20240 24533 36817
74688 78986 79611 86389 94520
4th Prize Rs.200/-
1247 2498 3476 3842 4319 5898 6098
6364 8107 8957
5th Prize Rs.100/-
1025 1494 3204 3770 4757 5016 6067
6698 6699 7797
6th Prize Rs.50/-
0033 2111 3503 4763 6007 7562 8881
0131 2131 3530 4918 6025 7664 8906
0652 2312 3561 4938 6065 7725 9035
0746 2391 3860 4952 6185 7801 9044
0869 2698 4084 5057 6330 7818 9088
1001 2755 4171 5131 6447 7885 9393
1041 2765 4238 5134 6724 8005 9478
1354 2899 4353 5255 6738 8060 9690
1425 3153 4437 5273 6772 8228 9814
1564 3154 4521 5362 6820 8259 9817
1805 3180 4552 5395 6982 8298
1840 3241 4582 5467 7088 8367
1846 3258 4620 5732 7292 8686
2043 3343 4665 5876 7386 8771
2080 3368 4745 5930 7534 8831

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 178201
2nd Prize Rs.7000/- 63167
3rd Prize Rs.3500/-
02691 03605 04041 13735 36159
57789 62617 62908 77929 88188
4th Prize Rs.200/-
0943 1439 2417 4013 4803 5848 6781
7076 7604 8713
5th Prize Rs.100/-
0300 1286 3323 4785 4935 5103 6048
6761 8768 9254
6th Prize Rs.50/-
0048 1201 3051 4359 6272 7617 9033
0062 1430 3061 4422 6279 7622 9079
0137 1458 3144 4450 6386 7850 9256
0433 1520 3255 4524 6629 7870 9272
0466 1557 3407 4651 6630 8019 9405
0613 1634 3523 4904 6741 8032 9426
0618 1740 3809 4964 6888 8168 9719
0692 1750 3841 5019 6898 8269 9720
0723 1790 3890 5032 6939 8492 9752
0911 1885 4051 5215 6959 8563 9820
0941 2256 4114 5536 7151 8655
0948 2647 4190 5823 7168 8657
1010 2648 4259 5955 7348 8686
1105 2689 4261 6071 7505 8820
1156 2839 4294 6124 7587 8968

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:29/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 126210
2nd Prize Rs.7000/- 59739
3rd Prize Rs.3500/-
15358 15909 26840 37419 48200
59219 61440 72858 83912 94733
4th Prize Rs.200/-
2258 2544 2560 4364 6365 6906 7565
8415 8814 9208
5th Prize Rs.100/-
0088 0853 2894 2923 3088 3444 3946
6497 6972 9512
6th Prize Rs.50/-
0057 0936 2270 3434 4869 6721 8815
0223 0938 2302 3545 4917 6856 8873
0228 1125 2310 3579 5220 7126 9585
0424 1173 2340 3597 5543 7255 9654
0427 1201 2457 3719 5545 7324 9673
0479 1353 2678 3929 5546 7397 9719
0502 1589 2766 3949 5768 7541 9832
0540 1732 2876 3955 5874 7555 9917
0596 1745 2905 3981 5929 7775 9955
0617 1753 2928 4187 6011 7908 9976
0683 1787 3194 4513 6143 8166
0697 1854 3197 4527 6290 8293
0799 1934 3362 4556 6551 8498
0851 2013 3382 4612 6568 8555
0913 2190 3394 4824 6632 8696

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 214233
2nd Prize Rs.7000/- 47864
3rd Prize Rs.3500/-
14889 25278 25699 36269 47249
58265 69627 71372 82425 93227
4th Prize Rs.200/-
0425 1749 1753 1940 4714 7273 7490
7575 7892 9643
5th Prize Rs.100/-
0153 1221 1894 3820 5141 6111 7911
8770 8915 9299
6th Prize Rs.50/-
0101 2106 3140 4503 5758 7266 8738
0196 2199 3249 4651 5808 7324 9067
0248 2240 3277 4976 5839 7466 9079
0351 2258 3287 5085 5925 7720 9118
0361 2369 3432 5371 6020 7825 9129
0477 2413 3460 5373 6086 8039 9290
0669 2443 3493 5417 6253 8075 9325
0706 2450 3517 5460 6430 8175 9664
0777 2481 3605 5502 6609 8247 9862
1098 2679 3791 5526 6622 8342 9921
1204 2695 4006 5567 6641 8522
1258 3003 4085 5628 6703 8566
1583 3028 4237 5647 6743 8638
1643 3082 4251 5681 6856 8672
1714 3085 4311 5715 7171 8684

## వారం - వర్జ్యం

**30-10-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
పంచమి ఉ.07-46; తదుపరి షష్ఠి తె.05-26
మూల ఉ.10-08
వర్జ్యం ఉ.08-37 ల 10-08
తిరిగి వర్జ్యం రా.07-05 ల 08-34
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణం లాభిస్తుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి. చర్చలు వాయిదా.

**వృషభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి. ఖర్చులు అధికం.

**మిథునం:** వ్యాపారులకు పోటీ అధికం. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** కుటుంబ వివాదాలు సమసిపోతాయి. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య:** ఊహించని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**తుల:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి. ఉద్యోగులకు సామాన్యం.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ యోగం.

**ధనుస్సు:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. శత్రువులు మిత్రులవుతారు.

**మకరం:** స్థిరాస్తులు కొనుగోలు. ఉద్యోగులకు పనివత్తిడి పెరుగుతుంది.

**కుంభం:** కళాకారులకు సన్మాన యోగం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**మీనం:** మొండి బకాయిలు వసూలు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.51కోట్లు
మరణాలు-65.92 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 1569
మరణాలు - 4

**తెలంగాణలో**
తాజా కేసులు- 75
మృతులు -0

30-10Pg3exHMNWJQEV:Layout 1 30/10/22 11:22 PM Page 1



# ఇక టిటిడి ఉద్యోగులకు విద్యుత్ స్కూటర్లు!



## కొండపై విధులు నిర్వహించేందుకు ద్విచక్రవాహనాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లోని సప్తగిరుల్లో వెలసిన తిరుమల పుణ్యక్షేత్రాన్ని పర్యావరణ పరిరక్షణతో బాటు కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం మరో అడుగు వేసింది. ఇందుకోసం తిరుపతి నుంచి తిరుమలలో విధులు నిర్వహించేందుకు రోజువారీగా కొండకు వస్తున్న టిటిడిలోని పలు విభాగాల ఉద్యోగులు వినియోగిస్తున్న పెట్రోల్‌తో నడిచే మోటారుసైకిళ్ల స్థానంలో విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నారు. కొందరు దాతలు కూడా టిటిడికి ద్విచక్రవాహనాలు విరాళంగా అందించేందుకు సుముఖత చూపుతున్నారు. దాదాపు వందవరకు విద్యుత్‌తో నడిచే ద్విచక్రవాహనాలను విరాళంగా ఇవ్వనున్నారనేది టిటిడి వర్గాల సమాచారం. ఇవిగాక మిగిలిన ఉద్యోగులు కూడా విద్యుత్‌తో నడిచే మోటారుసైకిళ్లు (ద్విచక్ర వాహనాలు) వాడాలని తాజాగా టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సూచించారు. ఇందుకు టిటిడి ఉద్యోగులు సుముఖత చూపి ఆసక్తితో ముందుకు వస్తే బ్యాంకు రుణాలు ఇప్పించి వారికి విద్యుత్ వాహనాలను అందించే ఏర్పాటు చేస్తామని భరోసానిచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు టిటిడి ఉద్యోగులు కూడా యాజమాన్యం కల్పించే సదుపాయాన్ని వినియోగించుకోవాలని సుముఖంగా ఉంటున్నారు. ఇప్పటికే తిరుమలతో బాటు తిరుపతిలో వివిధ విభాగాల్లో, అనుబంధ ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఇఓ స్థాయి అధికారులు, విద్యుత్ విభాగం, వాటర్‌వర్క్సు, రెవెన్యూ,శ్రీవారి ఆలయం విభాగాల్లో ఉన్న అధికారులు, అర్చకులకు 25వరకు విద్యుత్‌తో నడిచే కార్లను టిటిడి అందించి ఏడాదిన్నరకాలంగా ఈ కార్లు తిరుమల ఘాట్‌లో ప్రయాణిస్తున్నాయి. దీనివల్ల పర్యావరణ పరిరక్షణ, కాలుష్యనివారణ కూడా కొంతశాతం తగ్గిందని అంచనా. తిరుమలకొండపై కాలుష్య శాతం పెరిగిపోయిందని, రానున్న రోజుల్లో ఇలాగే ఉంటే పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ఐదేళ్ళ క్రిందట పర్యావరణ శాస్త్రవేత్తలు, కాలుష్యనివారణ మండలి హెచ్చరించింది. దీంతో టిటిడి పాలక మండలి, అధికారులు కూడా కాలుష్యనివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలకు ఉపక్రమించింది. ప్లాస్టిక్ వినియోగాన్ని సంపూర్ణంగా నిషేధించి విజయవంతమయ్యారు. ఇప్పుడు టిటిడి కాలంచెల్లిన డీజిల్‌తో నడిచే కార్లను,కొండపై తిరిగే ఉచిత ధర్మరథాలను కూడా పక్కనపెట్టి విద్యుత్‌తో నడిచేవాటిని తీసుకువచ్చారు. భక్తులను తిరుమలకు చేర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఆర్టీసి బస్సులను 10వరకు విద్యుత్‌తో నడిచేవి ప్రవేశపెట్టారు. భక్తులు కూడా విద్యుత్ బస్సుల్లో ప్రయాణానికి సుముఖత చూపుతున్నారు. ఈ సమయంలో టిటిడి ఉద్యోగులకు బ్యాంకు రుణాలపై విద్యుత్‌తో నడిచే మోటారు సైకిళ్లు, కార్లను ఇప్పించేందుకు ముందుకువచ్చింది. రాష్ట్రప్రభుత్వం పాలన వ్యవహారాలు పర్యవేక్షించే సచివాలయం తరహాలో ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలనవ్యవహారాలు పర్యవేక్షించేందుకు మినీసచివాలయంగా అలరారు తున్న టిటిడిలో సుమారు 7వేలమందికిపైగా శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో తిరుమలలో శ్రీవారి ఆలయం, రెవెన్యూవిభాగం, నిఘాభద్రత విభాగం, విద్యుత్, ఉద్యానవనం, రవాణావిభాగం, వసతికల్పనవిభాగం, వాటర్ వర్క్సు పలు విభాగాల్లో శాశ్వత ఉద్యోగులు 400మంది వరకు ఉన్నారు. వీరంతా తిరుపతి నుంచి రోజువారీగా తిరుమలకు ప్రయాణిస్తున్నారు. యాభై శాతం మందివరకు ఉద్యోగులు వారివారి సొంత ద్విచక్ర వాహనాలు, కొందరు కార్లలో విధులకు హాజరవుతున్నారు. వీళ్లుగాక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మరో 2వేలమందివరకు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇప్పుడు తిరుమలలో 400మంది ఉద్యోగుల్లో వందవరకు దాతల సహకారంతో విద్యుత్‌తో నడిచే ద్విచక్ర వాహనాలు హోదాను బట్టి అందిస్తే మిగిలిన మరో 300మంది వరకు ఉద్యోగులకు బ్యాంకురుణాల ద్వారా విద్యుత్‌తో నడిచే ద్విచక్ర వాహనాలను ఇప్పించేందుకు టిటిడి యాజమాన్యం ఆలోచన మంచిదేననే అభిప్రాయం ఉద్యోగుల్లో వ్యక్తమవు తోంది. దీనివల్ల తిరుమల పర్యావరణ పరిరక్షణకు మరింత దోహదపడినవారవుతామని చెబుతు న్నారు. రానున్న మార్చిలోపు పూర్తిగా తిరుమలకు విద్యుత్‌తో నడిచే వాహనాల వినియోగం పెరగ నుందనేది వాస్తవం.



## నాగులచవితి పర్వదినాన
# పెద్దశేషునిపై దేవదేవుడు

**తిరుమల,అక్టోబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసాన...శనివారం సాయంత్రం చల్లటి గాలులు వీస్తుండగా నాగులచవితి పర్వదినాన మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగారు. కలియుగవైకుంఠం తిరుమలలో దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారిని విశేష ఆభరణాలంకృతుడ్నిచేసి మాడవీధుల్లో ఊరేగించారు. చిరుజల్లులు పడుతుండగా చల్లటిగాలులు వింజామరలా వీస్తుండగా మలయప్ప భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్యపూజలందుకుంటున్నాడు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరాముడిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీవైకుంఠంలోని నిత్యసూర్యులలో ఆద్యుడు. పెద్దశేషవాహనాన్ని వీక్షించిన భక్తులు గోవిందనామస్మరణలతో భక్తితో లీనమయ్యారు. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్,ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.



## వారాంతంలో తిరుమల కిటకిట!
### సర్వదర్శనానికి 30గంటలు

**తిరుమల,అక్టోబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ,వారాంతం శనివారం ఉదయానికి తిరుమలలో లక్షమంది భక్తులు చేరారు. ఉదయం 7గంటలకే వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సాధారణ సర్వదర్శనానికి 20గంటల పైగానే సమయం కేటాయించగా సాయంత్రానికి ఈ రద్దీ మరింతగా పెరగడంతో సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతుంది. పెరటాసి మాసం రద్దీ తగ్గిన వారం రోజులకు మళ్లీ ఏకంగా వరుసగా శని, ఆదివారాలు వారాంతం రావడంతో ఈ రద్దీ విపరీతంగా పెరిగింది. లక్షమందికి పైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో శనివారం సాయంత్రానికి కొండ కిటకిటలాడుతోంది.

ఓ వైపు చిరుజల్లులు కురుస్తున్నా, చలి వాతావరణం నెలకొన్నా భక్తులు గోవిందుని దర్శనానికి వెనుకంజ వేయడంలేదు. భక్తుల లైన్లు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు వెలుపల ఐదుకిలోమీటర్లు చేరాయి. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలంది స్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 53వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలి పాయి. శనివారం నాగులచవితి పర్వదినం కావడం, స్వామివారి పెద్దశేషవాహనసేవలో కూడా భక్తులు మాఢవీధుల్లో నిరీక్షించి మలయప్పస్వామిని మరింతమంది దర్శనం చేసుకున్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం



రెడ్‌క్రాస్‌సొసైటీ అవార్డుల కార్యక్రమంలో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** అవసరత,ఆపద సమయంలో ఉన్నవారికి మానవత్వంలో సాయం అందించాలని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు. మానవీయ విలువలను పాటించడం ఉత్తమోత్తమన్నారు. రక్తదానంతో సహా అనేక సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ కృషి ప్రశంసనీయమన్నారు.రక్తదానం అన్ని దానాల్లో కెల్లా ఉత్కృష్టమైందన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా రక్తదానం చేయాలన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ రక్తదానాన్ని ప్రోత్సహించడంతో పాటుగా ప్రకృతి వైపరీత్యాలు, ఇతర సమయాల్లో అత్యున్నత రీతిలో సేవలందిస్తుందన్నారు.కీలకంగా కోవిడ్ విపత్కర పరిస్దితుల్లో సంస్థ అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు.రక్తదాన శిబిరాలు,కోవిడ్ సంక్షోభ సమయంలో సేవలు.మొక్కల పెంపకం తదితర సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించిన వివిధ ప్రాంతాల్లోని రెడ్ క్రాస్ సొసైటీలకు, బాధ్యులకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేసారు.ఈ సందర్భంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో రక్తదానం చేసిన వారిని, రక్తదానాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ఆయన అభినందించారు. 201-20, 2020-21 సంవత్సరాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 94 మందికి అవార్డులు అందజేసారు.వివిధ కార్యక్రమాలు నిర్వహించి జిల్లా శాఖలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర వహిస్తున్న జిల్లా కలెక్టర్లు, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులను ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందించారు.వారికి పురస్కారాలను అందించారు.ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యంలో కీలకంగా ఉన్న ప్లాస్టిక్ నియంత్రణకు వ్యతిరేకంగా అంతా కృషి చేయాలన్నారు.సింగిల యూజ్ ప్లాస్టిక్ నిషేదమే కీలకం కావాలన్నారు.,ఈ కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య కార్యదర్శి ఆర్‌పి సిసోడియా,రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎకె ఫరీదా, ఉపాధ్యక్షుడు జగన్మోహనరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లోన్ యాప్‌ల పేరుతో మోసం

## తెలంగాణ, కర్ణాటక రాష్ట్రానికి చెందిన నలుగురి అరెస్టు

### హాంకాంగ్‌కు చెందిన లీసా అనే మహిళ ద్వారా ఈ మోసం జరిగిందని గుర్తించిన పోలీసులు

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని శనివారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నెల్లూరు జిల్లా ఎస్పీ సి.హెచ్.విజయరావు మాట్లాడుతూ యువతనే ప్రధానంగా టార్గెట్‌చేస్తూ సైబర్‌మోసాలకు పాల్పడుతున్న వివిధ ప్రాంతాలకు చెందిన నలుగురిని అరెస్టు చేసి వీరిని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయన్నారు. సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్లకు లింకులు పంపుతూ వీటిని ఓపెన్ చేయడం ద్వారా లిజనింగ్ యాప్ ద్వారా మన ఫోన్‌లోని డేటాతో పాటు కాంటాక్ట్ లిస్ట్ మొత్తం సైబర్ నేరగాళ్లకు చేరుతుందని తెలిపారు. దీంతో వారు బాధితుల ఫోటోలు మార్ఫింగ్ చేయడం, అకౌంట్‌లలోని నగదు దొంగలించడం, మనకు తెలిసిన కాంటాక్ట్స్ ద్వారా బెదిరించడం లాంటి పనులకు పాల్పడే వారని తెలిసిందన్నారు. సైబర్ నేరగాళ్లు ఓపెన్ చేసిన 29 అకౌంట్‌ల ద్వారా రూ.34 కోట్లను సీజ్ చేశామన్నారు. అలాగే వివిధ రకాల పేర్లతో 12 కంపెనీలు ఓపెన్ చేయడం ద్వారా పలువురిని మోసం చేశారని వెల్లడించారు. లీసా అనే విదేశీ మహిళ ఫిలిప్పీన్స్, హాంకాంగ్ దేశాల ద్వారా ఇన్‌స్టాగ్రామ్ అనే సోషల్ ఫ్లాట్‌ఫారం ద్వారా వివిధ రకాల మెసేజ్‌లు పంపుతూ వర్క్ ఫ్రమ్ హోం అనే మెసేజ్ ద్వారా ఫోన్‌ను హ్యాక్ చేస్తూ, లిసనింగ్ యాప్ ద్వారా మీ మొబైల్‌లో ఇన్‌స్టాల్ అయి ఫోన్‌లోని ఫోటోలు, డేటా మొత్తం మోసగాళ్ల చేతిలోకి వెళ్లిపోతాయని వివరించారు. నగరాల్లో యువత ఎక్కువగా ఈ ముఠా బారిన పడుతున్నారని, కావున పై విషయాలు దృష్టిలో ఉంచుకుని యువత జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విజయరావు కోరారు. ఇంత పెద్ద సైబర్ కేసు చేధించడంలో ప్రధాన పాత్ర వహించిన నెల్లూరు జిల్లా క్రైం ఎఎస్పీ చౌడేశ్వరితో పాటు ఉదయగిరి సిఐ గిరిబాబు, బాలాజీనగర్ సిఐ రాములు నాయక్, సైబర్ టీం సిబ్బందికి జిల్లా ఎస్పీ విజయరావు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసా పత్రాలు అందించారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధికే మూడు రాజధానులు



## ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి

### రాయలసీమ ఆత్మగౌరవ యాత్రకు పోటెత్తిన జనం

**తిరుపతిరూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త:** రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మూడు రాజధానులు తప్పనిసరి అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలఅభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్రానికి మూడు రాజధానులు అవశ్యమని తెలిపారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి రాయలసీమ ఆత్మగౌరవ యాత్ర పిలుపు మేరకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. శనివారం ఎమ్మెల్యే భూమన ఆధ్వర్యంలో స్థానిక కృష్ణాపురం ఠాణా నుండి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు చేపట్టిన రాయలసీమ ఆత్మ గౌరవ మహా పాదయాత్రకు జనం పోటెత్తారు. రాయలసీమ జిల్లాల నుండి ప్రజలు, ఉద్యోగులు, న్యాయవాదులు, వివిధ ప్రజా సంఘాలు, పొదుపు సంఘాల మహిళలు, విద్యార్థులు, వివిధ పార్టీనాయకులు, కార్యకర్తలు, సమాజంలోని అన్నిరంగాల ప్రజలు పాల్గొని ఆత్మగౌరవ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. మహాప్రదర్శనలో కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆత్మగౌరవ యాత్రలో భారీగా తరలివచ్చిన ప్రజలు 'మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం - న్యాయ రాజధాని సాధించుకుందాం, 'ఒక రాజధాని వద్దు - మూడు రాజధానులు ముద్దు', రాజధాని కర్నూలు - మన ఆత్మ గౌరవ అనవాలు, జై భూమన, జై జై భూమన అంటూ నినాదాలతో హోరెత్తించారు.

రాయలసీమ ఆత్మ గౌరవసభలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటన అందరికి అమోదమైనదన్నారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయడం జగనన్నకే సాధ్యం అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి వల్లే సీమకు నీటి ప్రాజెక్టులు వచ్చాయన్నారు. వైయస్సార్ మదిలో పుట్టిన శిశువు శ్రీసిటీ అయితే, ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకోవాలని బాబు పరితపిస్తున్నాడని ఎద్దేవా చేసారు. చంద్రబాబునాయుడు పాలనలో ఇటు రాయలసీమకు అటు ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగిందన్నారు. ఇలాంటి తరుణంలో విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా ప్రకటించడం ఉత్తమం అని అన్నారు. న్యాయ రాజధానిగా కర్నూలుకు పెరుగుతున్న మద్దతుకు తిరుపతి స్పందనను గ్రహించాలన్నారు. జాతీయ, రాష్ట్ర నాయకుణ్ని కాదని, కనీసం మంత్రిని కూడా కాదని, కేవలసం సాధారణ ఎమ్మెల్యే పిలుపుకు ప్రజలు స్వచ్ఛంధం భారీగా తరలివచ్చారని ఎమ్మెల్యే భూమనఅన్నారు. ఈ జనాన్ని చూస్తే బాబుకు దుష్టచతుష్టయనికి నిద్ర కూడా పట్టదన్నారు. ఆత్మగౌరవ మహాప్రదర్శన ప్రజల స్పందనకు ఓ రిహార్సిల్స్‌గానే భావించాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి పారదర్శక పాలన పట్ల, నిర్ణయం పట్ల ప్రజల్లో వున్న విశ్వాసానికి ఆత్మగౌరవ యాత్ర నిదర్శనం అన్నారు. గత 50 యేళ్ల తిరుపతి చరిత్రలో మునుపెన్నడూ లేని ప్రజలు వచ్చారన్నారు. ఆత్మగౌరవ సభలో తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ రాయలసీమ ఆత్మగౌరవ యాత్రకు వచ్చిన జనాన్ని మునుపెన్నడూ చూడలేదన్నారు. తిరుపతిలో యువతకు ఉపాధిని కల్పించేలా ఐటి కాన్సెప్ట్ సిటీకి రంగం సిద్ధమైందన్నారు. మూడురాజధానులకు వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎవరూనమ్మవద్దని, సిఎం పిలుపుకు అందరూ అండగా ఉండాలన్నారు. రాయలసీమ మేధావుల ఫోరమ్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ మూడు రాజధానుల నిర్ణయం సరైనది కాదని, స్వార్ధప్రయోజనాలు కోసం, రియల్ ఏస్టేట్ వ్యాపారాల కోసం ప్రాకులాడుతున్న దుష్టచతుష్ట్యానికి తిరుపతిలో జరిగిన ఆత్మగౌరవ యాత్ర ఓ చెంప పెట్టుగా వర్ణించాడు.

# మరో ఎల్‌విఎం3 ప్రయోగానికి ఇస్రో సిద్ధం

## మహేంద్రగిరిలో కీలక క్రయోజనిక్ ఇంజన్ పరీక్ష విజయవంతం

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 29 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మరో భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఎల్‌వీఎం3 ఎం3 పేరుతో రాకెట్‌ను రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా మహేంద్ర గిరిలోని ఎల్‌పీఎస్ఈ కేంద్రంలో క్రయోజనిక్ మోటారు స్థిర పరీక్ష విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో శనివారం ప్రకటించింది. ఈ స్థిర పరీక్ష 25 సెకన్లపాటు విజయవంతంగా మండింది. ఘన, ద్రవ ఇంధనాలతో కూడిన ఇంజన్లతో పాటు ఎల్‌వీఎం 3 రాకెట్‌తో క్రయోజనిక్ దశ కూడా కీలకంగా ఉంది.

ఈ దశలో 25 టన్నుల అతిశీతల క్రయో ఇంధనాన్ని వాడతారు. కీలకమైన ఈ పరీక్ష విజయవంతం కావడంతో వచ్చే జనవరి, ఫిబ్రవరిలలో రాకెట్‌ను ప్రయోగించడానికి మార్గం ఏర్పడినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. యూకేకి చెందిన వన్‌వెబ్ ఇండియా వారి మరో 36 ఉపగ్రహాల శ్రేణిని ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. ఇటీవలే ఇందులో మొదటి ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించి విశ్వవ్యాప్తంగా ఇస్రో జేజేలు అందుకుంది.

# దేశం వేగంగా రూపాంతరం

## సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ అద్వితీయ ప్రగతి

### రక్షణ మంత్రి సైంటిఫిక్ అడ్వయిజర్ డా॥ సతీష్‌రెడ్డి



సతీష్‌రెడ్డిని సన్మానిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ తదితరులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు29, ప్రభాతవార్త:** సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత దేశం వేగంగా రూపాంతరం చెందుతుందని రక్షణ శాఖా మంత్రి సైంటిఫిక్ అడ్వయిజర్ డా॥ జి. సతీష్‌రెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఇంటరాక్షన్‌లో పాల్గొన్న సతీష్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన కొన్నేళ్ళుగా శాస్త్ర సా ంకేతిక రంగాలలో అద్వితీయ ప్రగతి కనబర్చిన భారత్ ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దేశం చాలా రంగాలలో దూసుకుపోతుందని ఇందులో స్పేస్, డిఫెన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ వ్యవస్థ, క్వాంటమ్ టెక్నాలజీ, ఐ.టి రంగాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవాలని సూచించారు. ఆతరువాతే విజయాలు వస్తాయని అన్నారు. స్పేస్ టెక్నాలజీ అందుబాటులోకివచ్చాక ఇస్రో నుంచి ఎస్‌ఎల్‌వి, ఏఎస్‌ఎల్‌వి, పిఎస్‌ఎల్‌వి, మార్స్‌మిషన్, మూన్ మిషన్, జియో శాటిలైట్ లాంచింగ్ స్టేషన్ ద్వారా ఘననీయవృద్ధిని సాధించినట్లు పేర్కొన్నారు. సైన్స్ అంట్ టెక్నాలజీలో అకామిక్ ఎనర్జీ, న్యూక్లియర్, పోక్రాన్, డిఫెన్స్‌లో 1988 నుంచి విజయాలు సాధిస్తూనే ఉన్నామన్నారు. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుతో మేక్ ఇన్ ఇండియాను విజయవంతం చేశామని, ఇక ఆత్మ నిర్భర్ భారత్‌ను ఆదిశగా నడిపేందుకు అడుగులు పడుతున్నాయని వివరించారు. గతంలో 75శాతం వరకు పేరున్న విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్తున్నారన్నారు. నేడు ఆస్థితిలో మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. డ్రోన్ వ్యవస్థకు మనదేశం హబ్‌గా నిలుస్తుందన్నారు.

## ఆప్కాస్ పరిధిలోకి గురుకులపాఠశాలల్లోని వంట కార్మికులు

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని గురుకులాల్లో పనిచేసే వంటకార్మికులను ఎపి కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్సుడ్ సర్వీసెస్(ఆప్కాస్) పరిధిలోకి తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు సంబంధిత శాఖాధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో 1100 మంది పనిచేస్తున్నారు.వీరిలో 600మందిని గత ఏడాది డిసెంబరులో ఆప్కాస్ పరిధిలోకి తీసుకున్నారు.పోస్టుల మంజూరు కానందున వీరిని ఆప్కాస్ పరిధిలోకి తీసుకోలేమని అప్పట్లో ఆ సంస్థ ఎండి లిఖిత పూర్వకంగా లేఖ రాసారు. కుకింగ్, క్యాటరింగ్ పరిధిలోని ఈ ఉద్యోగులకు పోస్టింగ్‌లను ఆప్కాస్ పరిధిలో చూపించే విషయం వివాదస్పదంగా మారింది.వారు తమ విధుల్లో కొనసాగుతున్నారు.ఈ క్రమంలో మిగిలిన 500 మందిని ఆప్కాస్ పరిధిలో చేరుస్తున్నామని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంలోనే గతంలో మాదిరిగా సాంకేతిక అంశాలు తలెత్తకుండా ఈ కార్మికులను ఆప్కాస్ పరిధిలోకి తీసుకుని వెళ్లామని, వారికి నిబంధనలను అనుసరించి జీతభత్యాలు ఇబ్బంది ఉండదని చెబుతున్నారు.

# చంపావతి నదిలోదిగి ఇద్దరు యువకులు మృతి

## మృతులు విజయనగరం వాసులు

**నెల్లిమర్ల, అక్టోబరు 29 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల పరిధిలోని సారిపల్లి వద్ద చంపావతి నదిలో స్నానానికి దిగి ఇద్దరు యువకులు శనివారం ప్రాణాలు కోల్పోయారు.ఫలితంగా పండుగ పూట వారి కుటుంబాల్లో తీవ్ర విషాదంచోటు చేసుకుంది. నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయనగరం నగరానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన 16 మంది చంపావతి నదీ తీరానికి పుట్టలో పాలువేసేందుకు వచ్చారు. అందరు కుటుంబీకులతో నెల్లిమర్ల మండలం సారిపల్లి సమీపంలోని చంపావతి నదీ తీరంలో ఉన్న తోటలోని పుట్టలో పాలువేసిన తర్వాత తల్లిదండ్రులు, కుటుంబీకులు చంపావతి నదికి సమీపంలో సేద తీరుతున్నారు.

ఆ కుటుంబాలకు చెందిన ఇద్దరు యువకులు వనమాలి సతీష్‌కుమార్ (21),కర్రి సత్యవీర వెంకట సాయి హర్షవర్ధన్ (14) అందరి చూస్తుండగానే నదిలో స్నానానికి దిగి మునిగిపోయి కానరాని లోకాలకు వెళ్లిపోయారు.పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.విజయనగరం అద్దేపల్లివారి వీదికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన సుమారు 16 మంది పిల్లా పాపలతో సుమారు 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న సారిపల్లి చంపావతి నది తీరానికి శనివారం ఉదయం 10 గంటల సమయంలో చేరుకున్నారు. నదీ తీరంలో ఉన్న పుట్టల్లో పాలు, గుడ్లు వేసి ఎంతో ఆనందంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సమీపంలో ఉన్న పురాతన దిబ్బేశ్వరాలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. తర్వాత నది పక్కనే ఉన్న ఆయుర్వేద ఆసుపత్రి వద్ద తల్లిదండ్రులు,పెద్దలు సేదతీరుతుండగా వనమాలి సతీష్‌కుమార్ (21), కర్రి సత్యవీర వెంకట సాయి హర్షవర్ధన్ (14) ఇద్దరు అందరూ చూస్తుండగానే సరదాగా స్నానానికి దిగారు. ఇంతలోనే అక్కడ లోతైన ప్రాంతం ఉండడంతో మునిగిపోవడాన్ని కుటుంబీకులు గమనించారు. వారిని రక్షించేందుకు కుటుంబీకులు, స్థానికులు ప్రయత్నించినప్పటికి ప్రయోజనం లేకపోయింది. వారికి బయటకు తీసుకువచ్చి సపర్యలు చేసి 108 వాహనం ద్వారా నెల్లిమర్ల మిమ్స్ ఆసుపత్రికి తరలించినప్పటికి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు చెబుతున్నారు. మృతుల్లో సతీష్‌కుమార్ ఇటీవలే పోలిటెక్నిక్ డిప్లొమో పూర్తిచేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడని చెబుతున్నారు. ఈయన తండ్రి విజయనగరం మార్కెట్‌లో ఉల్లిపాయల వ్యాపారం చేస్తున్నారు. తల్లిదండ్రులకు సతీష్‌కుమార్ ఒక్కడే కుమారుడు కావడం, ఈ ప్రమాదంలో ఆయన మరణించడం తల్లిదండ్రులు, బంధువులు జీర్ణించుకోలేకపోతున్నారు.ఈయన ప్రస్తుతం శివమాలధారణలో ఉన్నారు. కాగా మరో మృతుడు హర్షవర్ధన్ విజయనగరం లోని కస్పా ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఈయనకు అక్క ఉంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ఒకే సారి మరణించడంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు సంఘటనా స్థలానికి చేరుకుని పూర్తి వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

# హీటెక్కిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారం

నాలుగు వందల కోట్ల రూపాయలతో నలుగురు అధికార టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే భారీడీల్ ప్రకంపనలు సృష్టించింది. పార్టీ ఫిరాయిస్తే ఒక్కొక్కరికీ రూ.100 కోట్లతోపాటు కాంట్రాక్టుల ఆశచూపుతూ ఢిల్లీలో అధికార బిజెపికి చెందిన ఒక అగ్రనేతతో ఫోన్‌లో మాట్లాడించే యత్నంచేసిన మధ్యవర్తులను రాష్ట్ర పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గాపట్టుకున్నారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాచారంతోనే పక్కాగా వల పన్ని, మొత్తం బేరసారాలనూ దాదాపు గంటన్నరపాటు ఆడియో,వీడియో రికార్డింగ్ చేసిన ఆధారాలతో సహా వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ తెలంగాణ రాజకీయాల్లో పెనుప్రకంపనలుచోటు చేసుకున్నాయి. అధికార టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను రూ.400 కోట్లతో కొనుగోలు చేసేందుకు కొందరు చేసిన యత్నాని సైబరాబాద్ పోలీసులు భగ్నం చేశారు. ఎమ్మెల్యే కొనుగోలుకు యత్నించిన మధ్యవర్తులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వ్యవహారం ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ విషయంలో తెలంగాణ బిజెపి హైకోర్టును ఆశ్రయించింది. కేసును సీబిఐకి బదిలీ చేయాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో రిట్‌పిటీషన్ దాఖలు చేసింది. ఘటనపై సిట్‌ను నియమించాలని పిటీషన్‌లో కోరింది. బిజెపి తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. బిజెపి పార్టీ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆ పిటీషన్‌లో పేర్కొన్నారు. మునుగోడు ఉపఎన్నికల నేపథ్యంలో తమపార్టీకి వస్తున్న ఆదరణ చూడలేకనే టిఆర్ఎస్ కుట్ర చేసిందని పిటీషనర్ పేర్కొన్నారు. సిబిఐ,సిట్టింగ్ జడ్జితో ఈకేసును సమగ్రంగా విచారణ జరిపించాలని కోరారు. పిటీషన్‌లో 8 మందిని ప్రతివాదులుగా చేర్చారు. తెలంగాణ హోం ప్రిన్సిపల్ సెక్రటరీ,తెలంగాణ డిజిపి,సైబరాబాద్ పోలీస్ కమీషనర్,రాజేంద్రనగర్ ఏసీపీ,మొయినాబాద్ ఎస్‌హెచ్‌వో,కేంద్ర హోంఅఫైర్స్,సిబిఐ,ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు.

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

ఫిరాయింపు తెలంగాణ రాజకీయాలకు పర్యాయపదంగా మారింది. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ హోరు పెరిగింది. రాజకీయ ఫిరాయింపులు దేశంలో అందునా తెలుగు రాష్ట్రాల్లో కొత్తేమీ కాదు. సందర్భాన్ని బట్టి ప్రభుత్వాన్ని కూల్చడానికో, ప్రభుత్వాన్ని ఏర్పటు చేసేందుకో ఫిరాయింపులు జరగిన ఉదంతాలు ఉన్నాయి. ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు ఫిరాయింపులను ఒక నిరంతర వ్యూహంగా మార్చుకోవడం అనేది తెలంగాణ రాష్ట్ర సమితి వినూత్న ప్రయోగమన్న విమర్శల ప్రతిపతాల నుంచి వినిపిస్తూ ఉంటుంది. ఇప్పుడు తాజాగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నలుగురిని బిజెపిలోకి ఆ పార్టీ యత్నాలు చేసిందని, రూ.100 కోట్లకు ఒకరు చొప్పన కొనుగోలు చేసేందుకు బేరసారాలు ఆడిందని వీడియో,ఆడియో లీక్‌లు బయటకు వస్తున్నాయి. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారానికి బిజెపి డబ్బుఆశ చూపినట్లుగా ఆరోపణలు ఉన్నా,రెడ్‌హ్యాండెడ్‌గా డబ్బులు దొరకనందున ఏసీబీ న్యాయమూర్తి సదరు ముగ్గురు వ్యక్తులను పోలీసుల రిమాండ్‌కు అంగీకరించలేదు. 41 సిఆర్‌పీసీ నోటీసు జారీచేసి నిందితులపై విచారణ జరపాలని ఆదేశించారు. ఈ మేరకుముగ్గురు నిందితులకు 41 సిఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చారు. 24 గంటల్లోగా పోలీస్ స్టేషన్‌లో హాజరవ్వాలని ఆందులో పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యేల కొనుగోలుకు ఎమ్మల్యే రోహిత్‌రెడ్డితో నిందితులు బేరసారాలు జరిగినట్లు శుక్రవారం సాయంత్రం కూడా రెండు ఆడియోలీక్‌లు వచ్చాయి. మొత్తంగా రోహిత్ రెడ్డితోపాటు మరో ముగ్గురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయించి బిజెపిలోకి వచ్చేందుకు వీలుగా ప్రోత్సహించారన్న ప్రయత్నం జరిగినప్పటికీ, ఆ ఫిరాయింపు జరగలేదు. పైగా తమను కొనుగోలు చేసేందుకు యత్నాలు జరుగుతున్నాయనే ఎమ్మెల్యేలు స్వయంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు ఫిర్యాదు చేశారుకూడా. దీనికి సంబంధించి మొయినాబాద్‌లో రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌజ్‌పై దాడులు చేసి ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఉన్నట్లుగా భావిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం (మొయినాబాద్ ఫామ్‌హౌస్) కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులను గురువారం రాత్రి సరూర్‌నగర్‌లోని ఏసీబీ కోర్టున్యాయమూర్తి ఎదుట హాజరు పర్చారు. పోలీసులు భారీ బందోబస్తు నడుమ 8 పోలీస్ వాహనాల్లో నిందితులను నివాసానికి తీసుకొచ్చారు. కాగా, ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పోలీసుల విజ్ఞప్తి మేరకు నిందితులను రిమాండ్‌కు ఇచ్చేందుకు న్యాయమూర్తి తిరస్కరించారు. సరైన ఆధారలు లేవని న్యాయ



మూర్తి పేర్కొన్నారు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ పీసీయాక్ట్ కింద ఈ కేసువచ్చిందని, 41 సిఆర్‌పీసీ నోటీసు ఇచ్చి విచారించాలని ఆదేశించారు. కాగా, బుధవారం రాత్రి హైదరాబాద్ శివారు మొయినాబాద్ అజీజ్‌నగర్‌లోని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో సోదాలు చేసిన పోలీసులు ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి, హైదరాబాద్‌కు చెందిన నంద కుమార్,ఏపీలోని అన్నమయ్య జిల్లా చిన్న మండెం మండలంలో శ్రీమంత్రరాజ పీఠం నిర్వహిస్తున్న సింహయాజీలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాత్రి నుంచి శంషాబాద్ గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లోనే ముగ్గురు నిందితులను విచారించారు. అనంతరం గురువారం సాయంత్రం శంషాబాద్ గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత నిందితులను సరూర్‌నగర్‌లోని న్యాయమూర్తి ముందు పోలీసులు హాజరుపరిచారు. జడ్జిఇంటి ముందు పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. కాగా, శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే వైద్య పరీక్షలు పూర్తి చేసినట్లు వైద్యులు చెప్పారు. నర్కుడ పీహెచ్‌సీ వైద్యుడు పీఎస్‌కు వచ్చి నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గురి సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ డేటా ఆధారంగా వీరు ఎవరితో టచ్‌లో ఉన్నారన్న కోణంలో ఎంక్వయిరీ చేస్తున్నారు. ఈ ముగ్గురూ, టిఆర్ఎస్‌కు చెందిన అచ్చంపేట,పినపాక,కొల్లపూర్,తాండూరు ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, రేగా కాంతరావు, హర్షవర్ధన్‌రెడ్డి, రోహిత్ రెడ్డిలు పార్టీ మారితే డబ్బు,కాంట్రాక్టులు,పదవులుఇస్తామంటూ ప్రలోభ పెట్టారని పోలీసుల అభియోగం. ఈ కుట్రను సైబరాబాద్ పోలీసులు భగ్నం చేయడంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సిఎం కెసిఆర్ ప్రెస్‌మీట్ పెడతారని ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యేలకు ఎరపై అన్ని వివరాలు చెబుతారని అంటున్నారు. ప్రగతి భవన్‌లో నలుగురు ఎమ్మెల్యేలు మూడు రోజులుగా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాంహౌస్ వేదికగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనుగోలుకు యత్నించిన ఘటనలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించిన ముగ్గురు నిందితుల్ని పోలీసులు విచారించారు. ఎమ్మెల్యేల బేరసారాల వెనుక ఎవరున్నారనే విషయంపై ప్రశ్నిస్తున్నారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్-8,సెక్షన్-120 బి కింద మెయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఏ1గా ఢిల్లీకి చెందిన రామచంద్ర భారతి,ఏ2గా హైదరాబాద్‌కు చెందిన నందకిశోర్,ఏ3గా తిరుపతికి చెందిన సింహయాజులును చేర్చారు. నిందితుల నుంచి వివరాలను సేకరించిన తర్వాత ఏసీబీ న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. కాగా, ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బిజెపిలో చేరితే వంద కోట్లు ఇప్పిస్తామని సతీశ్ శర్మ అలియాస్ రామచంద్ర భారతీ ఆఫర్ చేశారని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. నందు మధ్యవర్తిత్వంతో ఫామ్‌హౌజ్‌కు సతీశ్‌శర్మ,సింహయాజులు వచ్చారని ఫిర్యాదులో తెలిపారు. టిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరితే వంద కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రోహిత్‌రెడ్డి ఆరోపించారు. బిజెపిలో చేరకపోతే ఈడీ,సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలతో కేసులు నమోదు చేస్తామని బెదిరించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపింది. ఇప్పుడు ఈ వ్యవహారం ఢిల్లీకి చేరింది. పూర్తి సమాచారం కోసం కెసిఆర్ వేచి చూస్తున్నారు. పూర్తి సమాచారం రాగానే బిజెపికి వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా దేశవ్యాప్తంగా మద్దతు కూడగట్టేందుకు యత్నాలు చేయనున్నారు. ఈ పర్యటనలో పలువురు జాతీయ,ప్రాంతీయ పార్టీల నేతలను కెసిఆర్ కలవనున్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాన్ని హైదరాబాద్‌లో ఎండగట్టాలని మొదట్లో భావించినా ఢిల్లీ వేదికగా మీడియా సమావేశం నిర్వహించాలని కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. 2014 ఎన్నికల్లో మెజారిటీ సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి తిరుగులేని శక్తిగా మారేందుకు టిఆర్ఎస్ నిరంతరం వాడుతూ వస్తున్న ఆయుధం ఇది. 2020 దాకా ఫిరాయింపులనేవి కేవలం ప్రముఖంగా టిఆర్ఎస్‌లోకి మాత్రమే జరిగేవి. అప్పుడు కాంగ్రెస్,బిజెపిలకు రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్నట్లు ఎవరికీ అనిపించలేదు. అందువల్ల ఫిరాయింపుదారుల ఏకైక గమ్యస్థానం టిఆర్ఎస్ మాత్రమే. దుబ్బాక ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించాక పరిస్థితి మారింది. జిహెచ్ఎంసీ, హుజురాబాద్ ఎన్నికల తర్వాత బిజెపి మరింత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలు మారాలనుకునే వారికి బిజెపి మరొక గమ్యం అయింది. ఈ విషయంలో కాంగ్రెస్ వెనుకబడింది. ఇలా 2014లో మొదలైన ఫిరాయింపుల మునుగోడు ఉప ఎన్నికల నాటికి వికార రూపం తీసుకున్నాయి. పంచాయతీ వార్డు మెంబర్ నుంచి మాజీ ఎంపీలు,ఎమ్మెల్యేల దాకా ఫిరాయింపు వార్తలకెక్కని నాయకుల పేర్లు తక్కువ. పొద్దున ఒక పార్టీలోకి దూకి సాయం కాలానికి మరొక పార్టీలో తేలినవారూ ఉన్నారు. ఒక పార్టీ మారబోతున్నారని ఊహాగానాలకెక్కిన పేర్లకు లెక్కే లేదు. ఇప్పుడు పార్టీ అధ్యక్షులు, కుటుంబ సభ్యులు తప్ప మిగతా వాళ్లంతా పార్టీ మారరన్న గ్యారంటీ లేదు. ఇప్పుడు టిఆర్ఎస్‌లో ఉన్నా, కాంగ్రెస్‌లో ఉన్నా, బిజెపిలో ఉన్నా రేపు ఎక్కడ ఉంటారో వాళ్లు కూడా చెప్పలేరని వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ●

# 'ఆధిక్య'పోరు!

కేరళ

**ఎ.వి.వి ప్రసాద్**

వివాదం మొదలవకూడదు.. కానీ మొదలైతే అది తాడుతెగే దాకా వెడుతుంది. కేరళలో కనిపిస్తున్న పరిస్థితి అదే. అక్కడ వామపక్ష ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉంది. గవర్నర్‌గా కేంద్రంలోనిబిజెపి ప్రభుత్వం నియమించిన ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ఉన్నారు. ఇద్దరిమధ్య మొదటి నుంచి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితే ఉన్నా, అది ఇటీవల మరింతగా రాజుకొని ఒకరి ఆధిక్యతను మరొకరు ప్రశ్నించుకునే స్థాయి వరకు వెళ్లింది. ముఖ్యమంత్రిగా ఉన్న వామపక్ష నేత, పినరైవిజయన్, గవర్నర్ ఇద్దరూ కత్తులు ఝుళిపిస్తున్నారు. ఎవరి కత్తికి ఎక్కువ పదును ఉందన్నదే ప్రస్తుతం ప్రశ్నార్థకం. విజయన్ ప్రభుత్వం, గవర్నర్ ఆరిఫ్‌ఖాన్ మధ్య చాలాకాలం నుండి వివాదాలు నడుస్తున్నా,తాజాగా చెలరేగిన విసిల వివాదంతో అవి మరింత ముదురు పాకాన పడినట్లు కనిపిస్తుంది. అక్రమంగా నియామకాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో 11మంది వైస్‌ఛాన్సలర్లు పదవులకు రాజీనామా చేయాలంటూ గవర్నర్ ఇటీవల ఆయా విసిలకు రాసిన లేఖలు ఇప్పుడు పెద్ద దుమారాన్నే సృష్టిస్తున్నాయి. అక్కడితో ఆగకుండా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉన్న కె.ఎన్. బాలగోపాల్‌ను పదవి నుంచి తొలగించాలని సూచిస్తూ ముఖ్యమంత్రి విజయన్‌కు రాసిన లేఖ కూడాపెద్ద సంచలనాన్నే సృష్టిస్తోంది. గవర్నర్ ఈ రెండు చర్యలు సమర్థనీయమా, కాదా అన్నది పక్కన పెడితే, అసలు గవర్నర్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ చర్యలను ఎందుకు ఇంతలా టార్గెట్ చేస్తు న్నారనేది పెద్ద ప్రశ్నగా కనిపిస్తోంది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సహజమే అయినా, గవర్న మెంట్ అత్యున్నత రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి ఎందుకు ఈవిధంగా వివాదాస్పదమవుతున్నా డనేది పరిశీలించవలసి ఉంది. 11మంది విసిలు రాజీనామా చేయాలని గవర్నర్ డిమాండ్ చేయడంతొలుత అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తే,ఆర్థికమంత్రిని తొలగించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖ చాలా మందిలో ఆగ్రహాన్ని కూడా కలిగించింది. తాను ప్రమాణం చేయించిన వ్యక్తి తనవిశ్వాసాన్ని కోల్పోయినప్పుడు అతడిని తాను ఎలా కొనసాగించగలనంటూ గవర్నర్ వేస్తున్న ప్రశ్న కూడా వివిధ వర్గాలలో ఆలోచనను రేకెత్తిస్తోంది. గవర్నర్ లేఖకు విజయన్ సమాధానమిస్తూ ఆ మంత్రిపై తనకు విశ్వాసం తగ్గలేదనీ, అందువల్ల ఆయన్ని తాను కొనసాగించదలిచాననీ పేర్కొనడంతోరెండు మదగజాలు ఢీకొన్నట్లుగా పరిస్థితిమారింది. ఆ 11 మంది విసిలు గవర్నర్ లేఖపై హైకోర్టుకువెళ్లడంతో కోర్టు స్టేఇచ్చింది. దానితో పరిస్థితి మరింత గందరగోళంగా తయారైంది. ఎవరి కత్తులకు వారు మరింత పదును పెట్టడంలో నిమగ్నమయ్యారు. ఇటువంటి ఘటనలే కేజ్రివాల్ ఆప్ ప్రభు త్వం అధికారంలో ఉన్న ఢిల్లీ,పంజాబ్‌లోను, మమతా బెనర్జీ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లోను, స్టాలిన్ అధికారంలో ఉన్న తమిళనాడులో కూడా సంభవించాయి. అంత ఎక్కువగా కాకపోయినా, తెలంగాణలో కూడా గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య రుసరుసలు సాగుతూనే ఉన్నాయి. వర్సిటీలపై గవర్నర్ పెత్తనాన్ని తొలగిస్తూ మమత, స్టాలిన్ ప్రభుత్వాలు అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాయి. ఢిల్లీ, పంజాబ్‌లో రగడ కొనసాగుతోంది. అదే తరహాలో తమ గవర్నర్ అధికారాలకు కూడా కత్తెర వేయడానికి విజయన్ ప్రభుత్వం ఆలోచనలు సాగిస్తోంది. విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న గవర్నర్‌ను ఆపదవి నుంచి తొలగిస్తే సగం సమస్యలు పరిష్కారమవుతాయన్నది విజయన్ ప్రభుత్వ వ్యూహం. రేపోమాపో ఆ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టే సూచనలున్నాయి. అయితే ఈలోగానే తన ప్రత్యేకాధికారాలను ఉపయోగించి రాష్ట్రప్రభుత్వంపై గట్టి చర్యలు తీసుకోవాలన్నది ఆరిఫ్‌ఖాన్ ఆలోచన. ఈ రెండు కత్తుల్లో ఏ కత్తికి పదును ఎక్కువో కొద్ది రోజుల్లో తేలవచ్చు. ఆ మధ్య కలాం వర్సిటీ విసిగా డా.ఎం.ఎస్ రాజశ్రీ నియామకం రద్దుచేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఆయా రాష్ట్రాల్లోని వర్సిటీల్లో గవర్నర్‌జోక్యం ఎక్కువైందని పరిశీలకులు భావిస్తున్నారు. నిజానికి అవకతవకలు ఎక్కువగా జరిగేది విద్యారంగమే కావడంతో వివాదాలు కూడా వాటి చుట్టూరా ఎక్కువగా ముసురుతున్నాయి. తనకు అధికారం ఉన్న చోట గవర్నర్లు అందుకే కొరడా ఝుళిపిస్తున్నారు. ఆరిఫ్ ఖాన్ రాష్ట్ర ఆర్థిక మంత్రిపై ఇంత ఆగ్రహం వ్యక్తం చేయడానికి కొన్ని కారణాలు కనిపిస్తాయి. ఒక సందర్భంలో బాలగోపాల్ మాట్లాడుతూ 'కేరళలోని విశ్వవిద్యాలయాల గురించి యుపి నుంచి వచ్చిన వారికి ఏం తెలుస్తుంది? బెనారస్ వర్సిటీలో సెక్యూరిటీ గార్డులు ఐదుగురువిద్యార్థుల్ని కాల్చిచంపారు. అప్పట్లో ఎంపిగా ఉన్ననేను అక్కడికి వెళ్లి చూశాను. విసికి కొన్ని డజన్లమంది గార్డులు రక్షణగా ఉన్నారు. అక్కడ చాలా విశ్వవిద్యాలయాల పరిస్థితిఇంతే' అని వ్యాఖ్యానించడంతో దానిని నిరసిస్తూ గవర్నర్ సిఎంకుతొలుత ఓ లేఖరాశారు. దానికి సిఎం నుంచి స్పందన లేకపోవడంతో బాలగోపాల్ వెంటనే రాజీనామా చేయాలంటూ మరో లేఖ రాశారు. ఆ రెండో లేఖతో గవర్నర్, ప్రభుత్వం మధ్య ఉద్రిక్తపరిస్థితి పెరిగిపోయింది. యేడాదిగా గవర్నర్, ప్రభుత్వంమధ్య వివాదాలు నడుస్తుండడంతో, గవర్నర్ అధికారాలు కత్తిరించడానికి కేరళ న్యాయశాఖ కమిషన్ చేసిన సిఫారసులను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అవి అమలు చేయాలంటే రాష్ట్రపతి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రపతి అనుమతిస్తారా? అన్నది సందేహమే. ఈలోగా వివాదాలు మరింత ముదిరితే అది ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదంగా పరిణమించవచ్చు. అందుకే గవర్నర్, సిఎం తమ కత్తులను ప్రస్తుతానికైనా దాచి వేయడం ఉత్తమం. ●



ఆరిఫ్ మహ్మద్‌ఖాన్

# రష్యాకు 'డర్టీబాంబ్' ముప్పు

ఉక్రెయిన్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ఇపుడు ఒకే ఒక్కపేరు వినిపిస్తోంది. అది అణుబాంబా అంటే కానేకాదు. సామూహిక విధ్వంసమా అంటే అసలే కాదు. ఒకే ఒక్క చిన్న పేరుతో ఇపుడు ఉక్రెయిన్ ప్రపంచదేశాలను సైతం కలవరపాటుకు గురిచేసింది. అందులోను దండయాత్ర చేస్తున్న రష్యా ఇపుడు నిలువెల్లా వణికిపోతోంది. కారణం ఉక్రెయిన్ దేశం ఇపుడు ఒకే ఒక్క బాంబును ప్రయోగించేందుకు సిద్ధం అవుతోందని ప్రకటించి ఆందోళన వ్యక్తంచేసింది. అదే 'డర్టీబాంబ్' ఈపేరు గతంలో విన్నా అంతగా ప్రాచుర్యంలోకి రాలేదు. అణుబాంబు విధ్వంసం, వాటివల్ల ఒనగూరే ప్రమాదాలను హీరోషిమా, నాగసాకి నగరాలు ప్రత్యక్ష సాక్షులుగా ఇప్పటికీ మనకు చరిత్రలో కనిపిస్తుంటాయి. అలాంటిది ఇపుడు రష్యా ఆరోపిస్తున్నట్లుగా ఉక్రెయిన్ ప్రయోగించే ఈ డర్టీ బాంబువల్ల వచ్చే నష్టాలేమిటి? అసలు డర్టీబాంబ్ అంటేనే అణుబాంబా? లేక ప్రత్యామ్నాయమా? అన్నదే ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా నలుగుతోంది. యురేనియం వంటి అణుధార్మిక పదార్థాలను కలిపి మిశ్రమంచేసి తయారు చేస్తారు. సాంప్రదాయ పేలుడు పదార్థాలు పేలినపుడు వాటితోపాటు ఉన్న అణుధార్మిక పదార్థాలు గాలిలో కలిసి అపారమైనప్రాణనష్టం కలిగిస్తుంది. ఈ బాంబుకు అణుబాంబులో ఉపయోగించే తరహా అత్యంతశుద్ధి చేసిన అణుధార్మికపదార్థం ఏమీ అవసరం లేదని ఆసుపత్రులు,అణువిద్యుత్‌ప్లాంట్లు,పరిశోధన ల్యాబ్‌లో ఉండే అణుధార్మిక పదార్థాలనే ఈ బాంబుల్లో ఉపయోగిస్తారు. ఇప్పటివరకూ డర్టీబాంబు విజయవంతంగా ప్రయోగించలేకపోయారు. కొన్ని ప్రయత్నాలే జరిగాయి. ఇపుడు గడచిన ఏడునెలలుగా ఉక్రెయిన్‌పై దండయాత్రసాగిస్తున్న రష్యాపై ఫోకస్‌పెంచిన ఉక్రెయిన్ డర్టీబాంబు ప్రయోగిస్తోందన్న ఆరోపణలు పెంచింది. అమెరికా,ఫ్రాన్స్,టర్కీయే దేశాల రక్షణమంత్రులతోకూడా రష్యా రక్షణమంత్రి సెర్గేయి షోయిగు ఈ అంశం ప్రస్తావించారు. అంతేకాకుండా ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలోకూడా రష్యా ఇదే ఆరోపణలుచేసింది. డర్టీబాంబు ఉపయోగించడం అణుఉగ్రవాదచర్యలకు బీజం వేసినట్లేనని, అదేజరిగితే రష్యా అణుయుద్ధానికి మొగ్గుచూపించక తప్పదన్న పరోక్ష హెచ్చరికలుకూడా చేసింది. అయితే రష్యా వ్యాఖ్యలను బ్రిటన్, ఫ్రాన్స్ అమెరికా దేశాలు తిరస్కరించినా రష్యా తనకుమద్దతున్న దేశాల సాయంతో ఈ ప్రచారాన్ని ముమ్మరంచేసింది. వాస్తవానికి డర్టీబాంబును ప్రయోగిస్తున్నట్లు ఉక్రెయిన్‌నుంచి కూడా ఎలాంటి నిఘా సంస్థల హెచ్చరికలులేవు. దేశ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీమాత్రం యుద్ధంలో వెలువడే చెత్త, విషవాయువు అంతా కూడా రష్యావల్లనేవస్తోందని ప్రత్యారోపణలుచేసారు. అంతేకాదు రష్యా తనకు వ్యూహాత్మక మిత్రదేశంగా ఉన్నభారత్‌ను కూడా ఈ విషయమై సంప్రదింపులు జరిపి ఉక్రెయిన్ చర్యలను ఖండించేవిధంగా ప్రయత్నాలుచేసింది. అందులో భాగమే రక్షణమంత్రి చేసిన ప్రకటన అని తెలుస్తోంది. అణ్వాయుధాలకంటే చౌకగా వేగంగా ఇలాంటిపదార్థాలతో డర్టీబాంబును తయారు చేయవచ్చని అణుపరిశోధనరంగాల నిపుణుల విశ్లేషణ. వీటిని వాహనాల్లోకూడా సులువుగా తీసుకుపోవచ్చు. ఈ అణుధార్మికత సోకితే కేన్సర్ వంటి తీవ్రజబ్బులు వస్తాయి. ఈ బాంబుపేలిన ప్రాంతం చుట్టూ అత్యంత భారీ విస్తీర్ణంలో జనావాసాలను పూర్తిగాఖాళీచేయాలి. అమెరికా శాస్త్రవేత్తల సమాఖ్య లెక్కలప్రకారంతొమ్మిది గ్రాముల కోబాల్ట్60ని, ఐదు కిలోల టిఎన్‌టిని న్యూయార్క్‌లోని మన్‌హట్టన్ శిఖరాగ్రంపై పేల్చితే ఈ నగరం దశాబ్దాలపాటు నివాసయోగ్యంకాకుండాపోతుంది. అందువల్లనే ఈ డర్టీబాంబులను'సామూహికవిధ్వంసక ఆయుధం'గా కూడాపిలుస్తారు. ఈ డర్టీబాంబులోనింపే పొడి మరీపలుచగా ఉండి బాంబుపేలినపుడుగాలిలోకి విడుదలై భారీప్రాంతాలను చుట్టుముట్టేస్తుంది. ఫలితంగా అత్యధికశాతం ప్రాణనష్టం, విధ్వంసం కూడా జరుగుతుందని అంచనా. 1996లో చెచెన్యా తిరుగుబాటుదారులు మాస్కోలోని ఇజమాయిలోవోపార్కులో డైనమైట్ సిజిఎం137 బాంబును పెట్టినా భద్రతా సంస్థలు నిర్వీర్యం చేసాయి. 1998లో చెచెన్యాలోని రైల్వేస్టేషన్‌వద్ద పెట్టిన డర్టీబాంబుకూడా ఆ దేశ ఇంటెలిజెన్స్‌సర్వీస్ నిర్వీర్యం చేసింది. అల్‌ఖైదా సంబంధాలున్న బ్రిటిషర్ ధీరేన్‌బాలోట్‌ను డర్టీబాంబుతో అమెరికా బ్రిటన్‌లలో దాడిచేసాడన్న అభియోగాలపై30ఏళ్ల జైలుశిక్ష విధించారు. అలాగే ఆల్‌ఖైదాతో లింకులున్న మరోఅమెరికన్ డర్టీబాంబుదాడికి ప్లాన్‌చేసాడన్నఆరోపణలపై చికాగోలో అరెస్టుచేసి 21సం॥ జైలుశిక్ష విధించారు. దీన్నిబట్టే చరిత్రలో 'డర్టీబాంబ్'కుఉన్న ప్రాధాన్యత తెలిసిపోతోంది. రష్యాకు ఇప్పటివరకూ చెచెన్యా, చైనా,పాకిస్థాన్ వంటిదేశాలు ఉక్రెయిన్‌పై దండయాత్రలో మాటసాయం చేస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని దేశాలనుంచి పరోక్షంగామిలిటరీ వలంటీర్లు సైనిక సేవలందిస్తూనాటో చర్యలను తిప్పికొట్టే యత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ డర్టీబాంబు ప్రకటించిన పక్షంలో కేవలం అది రష్యాను టార్గెట్ చేసుకుని మాత్రమే ఉంటుంది. రష్యాపై డర్టీబాంబు ప్రయోగం మద్దతిస్తేరానురాను ప్రపంచదేశాల్లో ఈ అణుధార్మికశక్తి ఉన్న డర్టీబాంబు ప్రయోగాలు పెచ్చుమీరిపోతాయి. అందుకే ముందు రష్యాను'అణుయుద్ధం'మాటలనుంచి తప్పించేందుకు ప్రపంచదేశాలు నడుంబిగించాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌సైతం అణు యుద్ధానికి తెరతీస్తే తీవ్రపరిణామాలుంటాయని హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఇపుడు ఉక్రెయిన్‌పై రష్యాచేస్తున్న 'అణు' హెచ్చరికలకు దీటుగా జెలెన్‌స్కీ'డర్టీబాంబు' ప్రయోగానికి తెరతీస్తే రష్యాకే ఎక్కువముప్పు ఉంటుంది. అంతేకాకుండా పరిసరాల్లోని బెలారస్, మాల్డోవా, హంగరీ, స్లోవేకియా,పోలెండ్ వంటిదేశాలకు అణుధార్మికముప్పు ఎదురవుతుంది. ఇందుకోసమే రష్యాతోపాటు ఇపుడు ఉక్రెయిన్‌ను కూడా ఈ చర్యలనుంచి వారించేపరిస్థితి అగ్రరాజ్యాలకు ఎదురైందని చెప్పకతప్పదు. ●



డర్టీబాంబ్

# మాటల్లోనే పర్యావరణ పరిరక్షణ!



రుద్రరాజు

వాతావరణ మార్పులతో కలిగే వినాశకరమైన పర్యవసానాల నుంచి భూగ్రహాన్ని రక్షించేందుకు భారత్ నేతృత్వంలో అంతర్జాతీయ కార్యాచరణకు మరోఅడుగుపడింది. అదే మిషన్ లైఫ్ (ఎల్ఐఎఫ్ఇ) లైఫ్‌స్టైల్ ఫర్ ది ఎన్విరాన్‌మెంట్. అంటే పర్యావరణ పరిరక్షణను ఒక సామూహిక ఉద్యమంగా మార్చే దిశగా ప్రజలందరూ తమ జీవన శైలిని మార్చుకోవడం. ప్రధాని నరేంద్రమోడీ ఈ మధ్యగుజరాత్‌లో కేవడీయాలోని ఐక్యతా విగ్రహం వద్ద ప్రధానితోపాటు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ ఈమిషన్‌ఆరంభించారు. గ్లాస్గోలో నిర్వహించిన కాప్ 26 సమావేశంలోనే భారత ప్రధాని ఈ లైఫ్ కార్యక్రమాన్ని ప్రతిపాదించడం జరిగింది. ఈ కార్యక్రమ ప్రతిపాదనకు గల కారణాలు పరిశీలిస్తే ప్రపంచంలో ప్రతిచోట వాతావరణ మార్పుల ప్రభావం కనిపిస్తూ ఉంది. అయితే వాతావరణ మార్పుల ప్రభావం అనేది విధానపరమైన సమస్య తప్ప వ్యక్తిగత బాధ్యతకాదు అనేఅభిప్రాయం సాధారణంగా ఎక్కువ మంది ప్రజల్లో నెలకొని ఉంది. దీని కారణంగానే పర్యావరణానికి జరిగే హానిని అరికట్టవలసిన బాధ్యత దేశీయ ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలదే అనే భావం అందరిలో నాటుకుపోయింది. అయితే ఈ వాతావరణ మార్పులకు ప్రజలు కూడా కారణం అనేది దానికి విస్తృత ప్రచారం కలుగలేదనే చెప్పవచ్చు. ముఖ్యంగా పర్యావరణ విధ్వంసానికి ప్రపంచంలో గల కొన్ని దేశాలు ఎక్కువ కారణం కాగా దాని ఫలితాన్ని మాత్రం అన్ని దేశాలు భరిస్తున్నాయి. అయితే ఈ విషయంలో సదస్సులు పేరిట ప్రభుత్వాలు అంతర్జాతీయ సంస్థలు చర్చలు చేయడం లక్ష్యాలు ప్రకటించడం తప్ప వాస్తవంలో వాతావరణ మార్పులను అరికట్టగలగడం అనేది జరగడం లేదనే చెప్పవచ్చు. ఈ విషయంలో ప్రజలను దీనిలో భాగస్వామ్యం చేసి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజల జీవన శైలిని మార్చుకోవడం తప్పనిసరి అని వారిని చైతన్యవంతులను చేయగలిగితే మంచి ఫలితాలు సాధించగలం అనేది లైఫ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. అంటే ప్రతీ ఒక్కరూ దీనిని ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలి. అప్పుడే జీవన శైలిలో వచ్చే మార్పుల ద్వారా పర్యావరణానికి గొప్పలు చేసిన వారం అవుతాం. అయితే ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడంలో మాత్రం మన శ్రద్ధ చూపడం లేదు. ముందుగా మనం తీర్చుకునే అవసరాలు, పొందే సౌకర్యాలవలన పర్యావరణానికి ఎంత హాని కలుగుతుంది అనేది మనం గుర్తించగలగాలి. అంటే ఇక్కడ అవసరాలు వాయిదా వేయమని కాదు. సహజ వనరులు దుర్వినియోగం జరగకుండా వాటిని వినియోగించగలగాలి. అప్పుడే మనం పర్యావరణానికి మేలు చేసిన వాళ్లం అవుతాం. దీనికి భిన్నంగా ఇదొక విధానపర సమస్యగా భావించి సదస్సులు తీర్మానాలు థీమ్‌లు ప్రకటించుకుంటూపోతే ప్రయోజనం మాత్రం శూన్యమనే చెప్పాలి. వాతావరణ మార్పుల వలన గ్లోబల్ వార్మింగ్ ఉధృతమై హిమానీనదాలు కరిగి సముద్ర మట్టాలు పెరిగిపోయే ప్రమాదం పొంచి ఉంది. నదులు ఎండిపోతున్నాయి. మరోకపక్క మనం అవసరానికి మించి వినియోగించే వనరులవలన పరిశ్రమలనుంచి వెలువడే వాయువులు వలన,వాహనాలు నుంచి వెలువడే వాయువుల వలన రోజురోజుకు భూతాపం పెరిగిపోవడం చూస్తూనే ఉన్నాం. ఎడారీకరణ తీవ్రత కూడా రోజురోజుకూ పెరిగిపోతూ ఉంది. ఇటువంటి క్లిష్ట సమయంలో ఈ భూగోళంపై మెరుగైన జీవనాన్ని మనం కొనసాగించాలంటే భూగోళాన్ని కూడా మెరుగ్గా ఉంచాలి. దానికి ఈ భూగోళంపై గల మనందరమూ వ్యక్తిగతంగానూ,సమూహంగానూ బాధ్యతలు చేపట్టవలసిన అవశ్యకత ఉంది. దానికి అవసరం అయిన, మనం చేపట్టవలసిన కార్యక్రమాలపై మిషన్ లైఫ్ మనకు దిశానిర్దేశం చేస్తోంది. ఈ కార్యక్రమం మనల్ని భూగోళ హితాన్ని కోరేవారుగా మారుస్తుంది. మన లక్ష్యాన్ని మనకు ఎళ్లవేళా గుర్తుచేస్తూ ఉంటుంది. పర్యావరణానికి ప్రియమైన జీవన శైలిని ఇది ప్రసాదిస్తుంది. అంటే పర్యావరణంపై మనకు వ్యక్తిగత బాధ్యత లేకపోవడం వలన గతంలో ఎంత నష్టపోయాం అనేది గుర్తెరిగేలా చేస్తూ వర్తమానంలో పర్యావరణ హితంగా మన బాధ్యతలను చేపడుతూ భావితరాల వారి ప్రయోజనాలను కాపాడే దిశగా ఇది మార్గనిర్దేశం చేస్తుంది. ప్రభుత్వాలు



విధానపరంగానే కాదు వ్యక్తులు కూడా తమ ప్రాథమికబాధ్యతగా చేపట్టినప్పుడే సుస్థిర అభివృద్ధి సొంతం అవుతుంది. అందరూ కలిసికట్టుగా,దృఢంగా పనిచేసినప్పుడే సుస్థిరఅభివృద్ధి ముందుకు సాగుతుంది. సులువుగా,సమర్థవంతంగా ఉండే పర్యావరణ హితకరమైన పనులు చేసేవిధంగా ప్రజలను ప్రోత్సహించడం, ఈ పనులను ప్రజలు తమ దైనందిన జీవితంలో ఆచరించే విధంగా ప్రేరేపించడం, మారుతున్న డిమాండ్‌కు తగినట్లుగా వేగంగా స్పందించే విధంగా పరిశ్రమలు, మార్కెట్లను ప్రోత్సహించడం, సుస్థిర వినియోగానికి,ఉత్పత్తికి మద్దతునిచ్చే విధానాలను రూపొందించాలని ప్రభుత్వాలను, పరిశ్రమలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యాలు. భారతదేశం దృష్ట్యా చూస్తే రీయూజ్, రెడ్యూస్, రీసైకిల్ అనేవి మన సంస్కృతిలో ఎప్పటి నుండో భాగంగా ఉన్నప్పటికీ క్రమేపీ వాటికి మనం తిలోదకాలు ఇస్తూ వస్తున్నాం. దానివల్లనే నేడు వాతావరణంలో ప్రతికూల మార్పులు చవిచూస్తున్నాం. ఈ మార్పుల ప్రభావాన్ని అరికట్టాలి అంటేమన ఆలోచనలు ప్రపంచంతో పంచుకుని మనం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలవాలి అనేది భారతప్రభుత్వ ఆశయం. ఈ ఆశయం సాధనకు ప్రజల భాగస్వామ్యం ప్రధానం. దీనికోసం ప్రభుత్వ త్రిముఖ వ్యూహాన్ని కూడా సిద్ధం చేసింది. వాతావరణ మార్పుల ప్రభావంతో ఏదో ఒక దేశానికి చెందినదికాదు. దీనికి సరిహద్దులు లేవు. మనం ఒక్కరమే జాగ్రత్తలు పాటించినా ప్రయోజనం ఉండదు. ఈ భోగోళంపై సమిష్టిపోరు జరపాలి. ఎందుకంటే వాతావరణ మార్పుల ఫలితంగా ఏర్పడిన గ్లోబల్ వార్మింగ్ అరికట్టాలి. ఇది మొత్తంగా భూగోళం సమస్య దీనిపై సమిష్టి పోరు జరిపితేనే తప్ప సత్ఫలితాలు సాధించలేం. ఇది ఈ భూమిపై ఉన్న ప్రజలందరి బాధ్యత. మన మనుగడ మాత్రమే కాదు భావితరాల వారి మనుగడ కూడా దృష్టిలో పెట్టుకుని మనం బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అనేది ప్రతి ఒక్కరు గమనించే సమయం నేడు ఆసన్నమయింది. దీనికి ప్రకృతి పట్ల మనం చూపే సంప్రదాయాలకు సాంకేతికతను జోడించి చేయడం ద్వారా మిషన్ లైఫ్ ఉద్యమ లక్ష్యం సఫలీకృతం అవుతుంది అని భారత్ భావన. మనకు ఉన్నది ఒకే భూమి. దానిని కాపాడుకోవాలి అంటే పలు ప్రయత్నాలు చేయాలి. అప్పుడే వాతావరణ మార్పులను అరికట్టగలుగుతాం. దీనికి అత్యుత్తమ మార్గం పొదుపుగా వినియోగం, రీ సైకిల్ అనే సూత్రాలను అనుసరించడం అనేది అందరి తక్షణ కర్తవ్యంగా గుర్తెరగాలి. ఆనాడే రాబోయే తరాలకు మనం భద్రమైన భవిష్యత్తును అందించి సుస్థిర అభివృద్ధిని సాధించగలుగుతాం. మెరుగైన పర్యావరణాన్ని ప్రపంచ ఆరోగ్యాన్ని సాధించడానికి గాను చేసే ప్రయత్నమే మిషన్ లైఫ్. గతంలో కూడా పర్యావరణం పరిరక్షణకై శిలాజేతర ఇంధనాలు అవశ్యకతను దృష్టిలో ఉంచుకుని భారత్ అంతర్జాతీయ సౌరవేదిక అనే ప్రతిపాదనను తీసుకువచ్చింది. ఒక సూర్యుడు, ఒక ప్రపంచం, ఒకే గ్రిడ్, అనే కార్యక్రమాన్ని ప్రపంచం ముందు ఉంచింది. చాలా దేశాలు ఈ విషయంలో భారత్ కృషిని ప్రశంసించాయి. ఈ వ్యూహంలో భాగస్వామ్యం కావటానికి కొన్ని దేశాలు తమ సంస్థితను వ్యక్తం చేశాయి. అయితే విధానపరంగా భారత ప్రభుత్వ ప్రతిపాదనలు బాగానే ఉన్నా కార్యాచరణలో మాత్రం వెనుకబడి ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణలో అడవులు కూడా ప్రధాన పాత్ర వహిస్తాయి. అయితే ఈ మధ్యకాలంలో ప్రభుత్వం అటవీ చట్టానికి చేపట్టిన సవరణలు చూస్తే 33 శాతం అడవులు కొనసాగింపు అనేది సాధ్యం కాదు అనేది స్పష్టం అవుతోంది. అదేవిధంగా పర్యావరణ కాలుష్యానికి తీవ్రహాని కలిగింపచేసే ప్లాస్టిక్ ఉత్పత్తుల విషయంలో ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను జులై1వ తేదీ నుండిబ్యాన్ చేస్తున్నాం అని ప్రకటించినా వాస్తవంలో మాత్రం అవి అమలు చేయలేకపోతున్నారు. ఉత్పత్తి దశలోనేవాటిని కట్టడి చేయడంలో విఫలం కావడం మనం చూస్తూనేఉన్నాం. యధేచ్ఛగా నీటి కాలుష్యం వాయు కాలుష్యం జరిగిపోతూనే ఉంది. వెరసి కర్బన ఉద్గారాల కట్టడిలో ఆశించిన లక్ష్యాలను చేరుకోలేకపోయాం. ఈ సందర్భంలో ప్రభుత్వాలు విధానపరంగా పర్యావరణ పరిరక్షణకు చిత్తశుద్ధితో కఠిన చర్యలు చేపట్టిన నాడు ప్రజలు కూడా అదే రీతిలో తమ బాధ్యతలు గుర్తెరిగి ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ విధానాల పట్ల చిత్తశుద్ధి చూపకుండా ప్రజల బాధ్యతలు గురించి ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా దాని వలన పెద్ద ఫలితం ఉండకపోవచ్చు. మనం ప్రపంచానికి మార్గదర్శనం చేసే ముందు మన దేశంలో వాటి అమలు ద్వారా సత్ఫలితాలు సాధించిన నాడు మిగిలిన దేశాలు మనల్ని అనుసరిస్తాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆనాడే సుస్థిర అభివృద్ధి లక్ష్యానికి సార్థకత చేకూరుతుంది. ●



## ఛాత్ పూజలలో అగ్ని ప్రమాదం

### సిలిండర్లు పేలి 50మందికి గాయాలు

**పాట్నా:** బీహార్‌లోని ఔరంగాబాద్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఛాత్ పూజలకు సన్నాహాలు చేస్తుండగా..రెండంతస్థుల భవనంలో గ్యాస్ సిలిండర్లు పేలాయి. దాంతో, 50మంది గాయపడ్డారు. గాయపడ్డవారిలో ఏడుగురు పోలీస్ సిబ్బంది ఉన్నారు. వీరందరినీ సమీపంలోని సదర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన భవనం ఔరంగాబాద్‌లో ఇరుకైన వీధిగా పేరున్న ఒడియాగలీలో ఉన్నది. పాత జిటి రోడ్డులో ఉన్న మర్ఫీ రేడియో వీధిలో రెండంతస్థుల భవనంలో అనిల్ అనే వ్యక్తి జనరల్ స్టోర్‌ను నిర్వహిస్తున్నారు. స్టోర్ యజమాని కుటుంబం చాత్ పూజల కోసం శనివారం తెల్లవారుజామున ప్రసాదం తయారు చేస్తుండగా గ్యాస్ సిలిండర్లు పేలాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకొని మంటల్ని ఆర్పేందుకు యత్నిస్తుండగా ఏడుగురు పోలీసులు గాయపడ్డారు. గాయపడినవారిలో స్టోర్ యజమాని కుటుంబసభ్యులు కూడా ఉన్నారు. ఛాత్ పూజల్ని బీహార్, యుపి, బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లో జరుపుకుంటారు. కార్తీక మాసం శుక్ల షష్ఠినాడు ఈ పండుగ జరుపుకుంటారు. గంగా నదిలో స్నాన మాచరించి, ఉపవాస దీక్ష చేస్తారు. ఈ పండుగ సందర్భంగా సూర్యుడితో పాటు ఆయన సోదరి ఛాతిమాతను పూజిస్తారు. సూర్యోదయానికి ముందే ప్రసాదం చేయాలన్నది సంప్రదాయం.




## చక్కెర ఎగుమతులపై ఆంక్షల్ని పొడిగించిన కేంద్రం

**న్యూఢిల్లీ:** చక్కెర ఎగుమతులపై ఆంక్షల్ని కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఇంతకుముందు విధించిన ఆంక్షల గడువు అక్టోబర్ 31తో ముగియనున్నది. దాంతో, ఎగుమతులపై ఆంక్షల్ని 2023 అక్టోబర్ 31 వరకు పొడిగిస్తున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్(డిజిఎఫ్‌టి) శనివారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. అయితే, ఇయు,యుఎస్‌లకు సిఎక్స్ఎల్, టి ఆర్ క్యూ డ్యూటీ కింద పంపే కోటాలకు ఈ ఆంక్షలు వర్తించవని తెలిపింది. సిఎక్స్ఎల్, టి ఆర్ క్యూ కోటాల కింద నిర్దేశిత మొత్తంలో చక్కెరను ఆ దేశాలకు ఎగుమతి చేస్తారు. దేశీయ మార్కెట్‌లో చక్కెర తగినంతగా అందు బాటులో ఉండేందుకు వీలుగా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ప్రపంచంలోనే అత్యధిక చక్కెరను ఉత్పత్తి చేసే దేశం భారత్ అన్నది గమనార్హం. విదేశాలకు ఎగుమతుల్లో భారత్‌ది రెండో స్థానం. దేశీయంగా 2 కోట్ల 75లక్షల టన్నుల చక్కెర అవసరమని అంచనా. బఫర్‌స్టాక్‌గా కనీసం 60 లక్షల టన్నుల చక్కెర నిల్వఉంచాల్సి ఉంటుంది. ఈ ఆర్థిక సంవత్సరం మరో 45 లక్షల టన్నులను ఇథనాల్ ఉత్పత్తి కోసం వినియోగించనున్నట్లు అంచనా.

## యుపిలో 400 మందితో బలవంతపు మత మార్పిడి

### 9 మందిపై కేసు నమోదు

**మీరట్:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో బలవంతపు మతమార్పిడి సంఘటన వెలుగు చూసింది. కొవిడ్ సంక్షోభ సమయంలో సహాయమందించే మిషతో దాదాపు 400మందిని క్రైస్తవంలోకి బలవంతంగా మత మార్పిడి చేశారు. దీనిపై బాధితుల ఫిర్యాదుతో 9మంది నిందితులపై కేసు నమోదైంది. మంగత్‌పురంలోని మలిన్ గ్రామంలో ఈ మతమార్పిడి ఘటన జరిగింది. కొవిడ్ సమయంలో తమకు డబ్బు, ఆహారం ఆశ చూపి క్రైస్తవంలోకి మారాలని ఒత్తిడి చేశారని బాధితులు తమఫిర్యాదులో పేర్కొన్నారు. క్రైస్తవ ఆచారాలను పాటించాలని, హిందూ దేవుళ్ల ఆరాధనకు దూరంగా ఉండాలని తమపై ఒత్తిడి చేసినట్లు బాధితులు తెలిపారు.స్థానిక బిజెపినేతతో కలిసి బాధితులు తమ సమీపంలోని బ్రహ్మపుత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీపావళి రోజున తమ ఇళ్లల్లోకి ప్రవేశించి హిందూ దేవుళ్ల విగ్రహాలను ధ్వంసం చేశారని బాధి తులు తెలిపారు. ఆధార్‌కార్డుల్లో పేర్లు మార్చుకోవాలనికూడా చెప్పారని వారు తెలిపారు.తాము చెప్పినట్లువినకపోతే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో కేసునమోదు చేశామని జిల్లాఎస్‌పి పీయూష్‌సింగ్ తెలిపారు.

## ఉగ్రవాదుల టూల్‌కిట్‌లో కీలక ఆయుధంగా సోషల్ మీడియా: విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్



**న్యూఢిల్లీ:** సమాజాన్ని అస్థిరపరిచే లక్ష్యంతో కుట్ర సిద్ధాంతాలను వ్యాప్తి చేయ డానికి ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలు ఉగ్ర బృందాల టూల్‌కిట్‌లో శక్తిమంతమైన సాధనాలుగా మారాయని విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ ఆం దోళన వ్యక్తం చేశారు. మానవాళికి ఉగ్రవాద ముప్పు పెరుగుతోందని, అది మరింత విస్తరిస్తోందని జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి చెందిన కౌంటర్ టెర్రరిజం కమిటీ ఢిల్లీలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో జరుగుతున్న కౌంటర్ టెర్రరిజం కమిటీ(సిటిసి) సమావేశాల్లో ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొ న్నారు. మొదటిరోజు ముంబయిలో, రెండోరోజు ఢిల్లీలో ఈ సమావేశాలను నిర్వహించారు.నూతన సాంకేతిక పరిజ్ఞానం సరికొత్త సవాళ్లను విసురుతోందని ఆయన గుర్తు చేశారు. మానవాళికి పొంచి ఉన్న ఉగ్రముప్పును ఎదుర్కో వడానికి ఐరాస భద్రతామండలి తగిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఉగ్రవాదం విస్తరిస్తోందని జైశంకర్ అన్నారు. ఉగ్ర సంస్థలకు నిధులు అందించే దేశాలను కట్టడి చేయడంలో భద్రతా మండలి కీలకంగా వ్యవహరించిందని జైశంకర్ అన్నారు. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్(ఎఫ్‌టిఎఫ్) గ్రేలిస్ట్ వల్లే జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడులు తగ్గిపోయాయన్నారు. పరోక్షంగా పాకిస్థాన్‌ను గుర్తు చేస్తూ జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇటీవల గ్రేలిస్ట్ నుంచి పాక్‌ను తొలగించారు. దాంతో, ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్, ఎడిబి తదితర సంస్థల నుంచి నిధులు పొందే అవకాశం పాక్‌కు లభించింది. ఉగ్ర సంస్థలకు నిధులు అందకుండా చేయడంలో గతంలో విఫలమైన కారణంగా నాలుగేళ్లపాటు పాక్‌ను గ్రే జాబితాలో ఉంచారు.

ఉగ్ర సంస్థలను ప్రభుత్వ నిధులతో నడిచే వ్యవస్థగా మార్చిన దేశాలపై ఆంక్షలు విధించాల్సిన అవసరాన్ని మరోసారి జైశంకర్ గుర్తు చేశారు. ఐరాస పలు చర్యలు చేపట్టినా ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఉగ్రవాదం ఇంకా విస్తరిస్తూనే ఉన్నదని జైశంకర్ తెలిపారు. ఐరాస కౌంటర్ టెర్రరిజం ట్రస్ట్‌కు భారత్ ఈ ఏడాది 5 లక్షల డాలర్లను అందిస్తుందని జైశంకర్ తెలిపారు. ఉగ్రవాదంపై పోరాడే సభ్య దేశాలకు ఈ నిధులు అందించాలని సూచించారు.

# ద్వారకలో జనాభాకంటే మందిరాలెక్కువ

## కోస్తా తీరప్రాంత భద్రతకు ముప్పు: హోంమంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్‌షా




**చండీగఢ్, అక్టోబరు 29:** గుజరాత్‌లోని ద్వారక కోస్తా ప్రాంతంలో జనాభా కంటే ఎక్కువ మందిరాలు అక్రమంగా ఉన్నాయని, వీటివల్ల ద్వారక ప్రతిష్టకు మచ్చ రావడమేకాకుండా కోస్తా తీరానికి సైతం ముప్పు కలుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆందోళన వ్యక్తం చేసారు. కోస్తా రక్షణకు ఈ మందిరాల పెరుగుదల కొంత ప్రమాదం తెచ్చిపెడుతుందని హోంమంత్రులు, డిజిపిల సమావేశంలో మంత్రి వెల్లడించారు. సమావేశం ముగింపురోజు హోంమంత్రి మాట్లాడుతూ ఈ చిన్న ద్వీపంలో ఎక్కువ మందిరాలు స్థూపాలు జనాభాకంటే ఎక్కువ ఉన్నాయన్నారు. ఇటీవలే గుజరాత్ యంత్రాంగం వీటిని కూల్చివేత కార్యాచరణచేపట్టి మంచిపని చేసిందని, అక్రమ నిర్మాణాలనను కూల్చివేస్తోందన్నారు. ముస్లిం జనాభా అత్యధికంగా ఉన్న ఈ ద్వీపంలో ద్వారకాధీష్ ముఖ్యమందిర్ ఉందని, ఈప్రాంతం కష్ణుడినివాసంగా భావిస్తారన్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ప్రధాని మోడీ కూడా ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ చేపట్టిన ఈ కూల్చివేతను ఆమోదించారు. చింతన్‌శివిర్‌పేరిట నిర్వహించిన రాష్ట్రాల హోంమంత్రుల సమావేశం బిజెపి అధికారంలోకి వచ్చిన మొట్టమొదటిసారి జరిగింది. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈసమావేశాలు నిరంతరం జరుగుతుండేవి. అంతర్గత భద్రత సమీక్షకింద సమావేశాలు నిర్వహించేవారు. ఇపుడు జన్మదినం, మరణధృవీకరణలను డిజిటైజేషన్‌చేయడం మంచిపని అయిందని పలువురు రాష్ట్రాల డిజిపిలు వెల్లడించారు. అలాగే భారత్‌లో అక్రమంగా నివసిస్తున్న విదేశీయుల సమస్య కూడా పెరిగిందని వెల్లడించారు. సైబర్ సమస్యలు, శిక్షలు పడుతున్న కేసుల్లో వృద్ధి, డ్రగ్‌మాఫియా అరాచకాలు, జాతీయ భద్రత, సరిహద్దు నిర్వహణ అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలుజరిగాయి. 2047 నాటికి శాతిభద్రతల నిర్వహణలో కేంద్రం రాష్ట్రాలు పూర్తిగా పరస్పరం సహకరించుకుని నేరాలను కట్టడిచేయాలని, ఇప్పటివరక సుమారు 9200 మంది మిలిటెంట్లు ఈశాన్యప్రాంతంలో లొంగిపోయారని, అందువల్లనే ఇపుడు అభివృద్ధి ఈ ప్రాంతంలో వేగం పుంజుకుందని అన్నారు. అఫ్‌స్పా చట్టం అమలుతో ఈ ప్రాంతంరూపురేఖలు మారుతున్నాయన్నారు. రాష్ట్రాల న్నింటికీ ఒకే విధమైన శాంతిభద్రతల చట్టాలుండాలని, అందుకు ఒకే విధానం రూపొందించాలన్నారు. వీటిసాయంతో సరిహద్దు ఉగ్రవాదం, సైబర్‌నేరాలను అరికట్టగలుగుతామని ప్రాంతీయ సరిహద్దు వివాదాలను సైతం పరిష్కరించుకోగలుగుతామని అమిత్‌షా వెల్లడించారు.

## గుజరాత్ ఆప్ సిఎం అభ్యర్థిపై ప్రజాభిప్రాయసేకరణ

### మూడో తేదీ ఒపినియన్‌పోల్,4వ తేదీ అభ్యర్థి వెల్లడి

### ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



**అహ్మదాబాద్, అక్టోబరు 29:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ గుజరాత్ ఎన్నికల్లో పోటీచేయనున్న ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తామని వెల్లడించారు. వచ్చేనెల నాల్గవ తేదీ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని వెల్లడిస్తామని, రాష్ట్రప్రజలనుంచి వచ్చే అభిప్రాయసేకరణ మెజార్టీతోనే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికవుతారని ప్రకటించారు. మీడియాతో మాట్లాడుతూ ఆప్ జాతీయ కన్వీనర్ పార్టీని ఎస్ఎంఎస్, వాట్సాప్, వాయిస్ మెయిల్, ఇమెయిల్‌లను వినియోగించి వారి అభిప్రాయాలను వెల్లడించాలని, ముఖ్యమంత్రి అభ్యర్థి ఆప్‌నుంచి ఎలా ఉండాలని కోరుకుంటున్నారో తెలియజేయాలనిసూచించారు. గుజరాత్‌లో ఇపుడు ప్రజల మనోభావాలు మారాయని, ఆప్ ప్రభుత్వం ఏర్పాటుచేసే వాతావరణం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. రానున్న ముఖ్యమంత్రిని ఏపార్టీ లేదా ఏతరహా నాయకుడిని ఎన్నుకుంటారో చెప్పాలని కోరారు. ఇందుకోసం ఆయన ఒక ప్రత్యేక నంబరును కూడా విడుదలచేసారు. ఈనెంబరుకు ఎస్ఎంఎస్, వాట్సాప్ సందేశాలు, వాయిస్ మెసేజ్‌లను కూడా విడుదలచేయవచ్చని, ఆప్‌నోసిఎంజిమెయిల్ డాట్‌కామ్‌కు కూడా తమ పేర్లు అభిప్రాయాలు పంపించవచ్చన్నారు. నాలుగు మార్గాల్లోప్రజలు తమ విజ్ఞప్తులు పంపించవచ్చని, నవంబరు మూడోతేదీ సాయంత్రం ఐదు గంటలవరకూ ఈ సేకరణ జరుగుతుందని, తర్వాత నాల్గవతేదీనే ఫలితాలను వెల్లడిస్తామన్నారు. గుజరాత్‌లో ముఖ్యమంత్రులను బిజెపి తరచూ మార్చివేస్తోందని, ప్రజాభిప్రాయం లేకుండానే విజయ్ రూపానిని మార్చి భూపేంద్ర పటేల్‌ను నియమించిందన్నారు. రూపానిని తొలగించడం ద్వారా రాష్ట్రంలో ఏదో తప్పుజరిగిందని బిజెపి అంగీకరించినట్లేనన్నారు. ఆయన అవినీతిపరుడు లేదా అసమర్థుడని తొలగించారా మరెందుకు చేసారని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి విధానాలు ఆప్‌లో ఉండబోవని, అందువల్లనే ప్రజల నుంచే నేరుగా సిఎం అభ్యర్థిని అభిప్రాయసేకరణతో ఎంపికచేస్తున్నట్లు తెలిపారు. పంజాబ్ ఎన్నికల్లోకూడా ఇదేవిధానం అనుసరించామని, ప్రజలు భగవంత్ మాన్‌ను భారీ మెజార్టీతో ఎంపిక చేసుకున్నారన్నారు. ప్రజాభిప్రాయం మేరకే ఆయన పేరును ప్రకటించామని కేజ్రీవాల్ వెల్లడించారు.

## రెడ్‌లైట్ ఆన్ గాడీఆఫ్‌కు ఎల్జీ అభ్యంతరాలు

### కేజ్రీవాల్ ఆప్‌ప్రభుత్వం మరోసారి గవర్నర్‌పై ధ్వజం



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన రెడ్‌లైట్ ఆన్, గాడీ ఆఫ్ కార్యాచరణకు అడ్డువేస్తున్నారని అరవింద్ కేజ్రీవాల్ ఆప్ ప్రభుత్వం ధ్వజమెత్తింది. తాత్కాలిక చర్యలతో కాలుష్యనివారణ ఎలా సాధ్యం అవుతుందని గవర్నర్ ప్రశ్నలు వేస్తూ ఈ కొత్త కార్యాచరణను నిలిపివేసారని విమర్శించింది. ఆప్ అధ్యప్రభుత్వం ఢిల్లీలో ఆ తకుముందు వాతావరణ కాలుష్యం కట్టడిచేసేందుకు ట్రాఫిక్ కూడళ్లలో రెడ్‌లైట్ ఆన్ అయినంతే వాహనాల ఇగ్నిషన్‌ను నిలిపివేయాలని దీనిపై కొంతమేర వాతావరణపరిరక్షణ జరుగుతుందని ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు గవర్నర్ ఆమోదంకోసం ఫైలును పంపించింది. అయితే సక్సేనా నిర్ణయం వల్ల ఈనెల 28నుంచి ప్రారంభించాల్సిన ఈ ప్రజారంజకాను వాయిదావేయాల్సి వస్తోందని ఆప్ వాదిస్తోంది. అయితే లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయ వివరాలనుచూస్తే కాలుష్యనివారణమంత్రి గోపాల్‌రాయ్ అబద్ధాలవల్లనే ఫైలునిలిపివేసారని చెప్తున్నారు. నెలరోజులపాటు రెడ్‌లైట్ ఆన్ గాడీ ఆఫ్ ప్రచార నిర్వహించాలనినిర్ణయించారు. ట్రాఫిక్ సిగ్నళ్లవద్ద వేచి ఉండే సమయాల్లో వాహన ఇంజన్లను పూర్తిగా ఆపివేయాలన్నదే ఈ కార్యాచరణ సారాంశం. అయితే లెఫ్టినెంట్‌గవర్నర్ ఈ కార్యాచరణలో సివిల్ డిఫెన్స్ వలంటీర్లను వినియోగించడం భారీగా కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో వీరి విధులు వీరి ఆరోగ్యానికి చేటు తెస్తాయని అభ్యంతరాలు వ్యక్తంచేసారు. తాత్కాలిక పద్ధతులతోకాకుండా సాంకేతికపరంగా పరిజ్ఞానంతో శాశ్వతప్రాతిపదికన దూరం చేయాలని ఏటికేడాది ఎప్పటికప్పుడు తాత్కాలిక చర్యలు ఎందుకని లెఫ్టినెంట్ గవర్నర్ ప్రశ్నించారు. గతంలోచేపట్టిన కార్యాచరణన్ని సత్ఫలితా లివ్వలేదని అన్నారు. అంతేకాకుండా వలంటీర్ల భద్రత, ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుందని అందువల్ల మరోసారి పునరాలోచనచేయాలని లెఫ్టినెంట్ గవర్నర్ తిప్పిపంపించారు. ముఖ్యమంత్రివద్దనే ఈనిర్ణయం ఫైలు పదిరోజులు ఉందని, ఈనెల 12నుంచి 21వ తేదీవరకూ సిఎం వద్దనే ఉందని, తన కార్యాలయానికి ఈనెల 21వ తేదీ మాత్రమే వచ్చిందని గవర్నర్ కార్యాలయం వివరణ ఇచ్చింది. మొత్తంమీద ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్; ఆప్ ప్రభుత్వం మధ్య ఉన్న ఈ అంతరాలు రోజురోజుకూ పతాకస్థాయికి చేరుతున్నాయి.

## విదేశీ సాయం నిలిపివేతకు రిషి సునాక్ నిర్ణయం



**లండన్, అక్టోబరు 29:** ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో కఠిన నిర్ణయాలు తప్పవని ఇప్పటికే స్పష్టంచేసిన బ్రిటన్ నూతన ప్రధాని రిషి సునక్ మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విదేశీ సాయాన్ని మరో రెండేళ్లపాటు నిలిపివేయాలని భావిస్తున్నట్లు టెలిగ్రాఫ్‌పత్రిక తన కథనంలో వెల్లడించింది. మొత్తం జాతీయ ఆదాయంలో 0.5శాతం మొత్తాన్ని బ్రిటన్ విదేశీ సాయంకోసం వినియోగిస్తోంది. అయితే కరోనా నేపథ్యంలో ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయిన యుకె రెండేళ్లక్రితం విదేశీ సాయాన్ని పూర్తిగా నిలిపివేసింది. తాజాగా రిషి సునక్ నేతృత్వంలోని ప్రభుత్వం దీనిని మరో రెండేళ్లపాటు పొడిగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విదేశీ సాయానికి సంబంధించిన అన్ని నిర్ణయాలను ప్రధానితోపాటు ఛాన్సలర్ ఉమ్మడిగా తీసుకుంటారని యుకో ట్రెజరీ అధికారప్రతినిధి వెల్లడించారు. కరోనా విజృంభణకు ముందు బోరిస్‌జాన్సన్‌ప్రభుత్వంలో రిషిసునక్ ఆర్థిక మంత్రిగా ఉన్నారు. పరిస్థితులు సాధారణ స్థితికి వస్తే 2025 నాటికి విదేశీ సాయాన్ని 0.7శాతానికి పెంచుతామని అప్పట్లో ప్రకటించారు. అయితే తాజాగా 2026 వరకూ విదేశీ సాయాన్ని పూర్తిగా నిలిపివేయాలని రిషి ప్రభుత్వం యోచిస్తున్నట్లు టెలిగ్రాఫ్‌పత్రిక వెల్లడించింది. బ్రిటన్ తీవ్ర ద్రవ్యోల్బణపరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేవలం విదేశీ సాయాన్ని నిలిపివేయడమే కాకుండా ఇతర అంశాల్లోనూ మరో మూడేళ్లపాటు కోతలుపడే అవకాశం ఉందని రాసుకొచ్చింది. దేశంలో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు ఆహారం ఇంధనం గృహకొనుగోలుపై పన్ను తగ్గింపును రద్దుచేస్తూబ్రిటన్‌ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## టోల్‌ప్లాజా సిబ్బందిపై ఎమ్మెల్యే దాడి




**రాంచి, అక్టోబరు 29:** జార్ఖండ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే టోల్‌ప్లాజా ఉద్యోగి చెంప ఛెళ్లుమనిపించాడు. హజారీబాగ్ పాట్నారోడ్‌లో ఉన్న నాగ్వాన్ టోల్‌ప్లాజా ఉద్యోగిపై బర్హి ఎమ్మెల్యే ఉమాశంకర్ అకేలా దాడిచేసారు. ఆలస్యంగా గేట్‌తీయడంతో ఎమ్మెల్యే ఉమాశంకర్ ఆగ్రహానికి గురయ్యారు. దాంతో లోపలికి ప్రవేశించి టోల్‌ప్లాజా ఉద్యోగిని కొట్టారు. గురువారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించి సిసి ఫుటేజి వీడియోబయటకు రావడంతో వైరల్ అయింది. అయితే దీనిపై ఎవరూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయలేదు. ఎమ్మెల్యే ఉమాశంకర్ బర్హినుంచి రాంచీకి వెళుతుండగా ఆతడితోపాటు బాడీగార్డులు, భద్రతా సిబ్బందికూడా కారులో ఉన్నారు. నాగ్వాన్ టోల్‌ప్లాజాలోని రెండులైన్లలో బారికేడ్ వేయడంతో అక్కడ చాలాసేపు వాళ్లు ఆగిపోయారు. అయితే ఎమ్మెల్యే బాడీగార్డ్ కిందకు దిగి అడ్డంకులను తొలగించి టోల్‌ప్లాజా దాటేందుకు ప్రయత్నించాడు. అయినా వారిని అడ్డుకోవడంతో ఎమ్మెల్యే ఉమాశంకర్ కారుదిగి టోల్‌కార్మికుడిని కొట్టారు. స్థానిక కొర్రపోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జి ఉత్తమ్ తివారీ ఎమ్మెల్యేకు, టోల్‌వర్కర్‌కు మధ్య వాగ్వాదంజరిగిందన్నాడు. అయితే ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదురాలేదని వెల్లడించారు. మరోవైపు ఇదే విషయమై ఎమ్మెల్యే స్పందించారు. టోల్‌ప్లాజా కార్మికుడు దుర్భాషలాడాడని అసభ్యకరకంగా ప్రవర్తించాడని ఎమ్మెల్యే చెప్పారు. అసభ్యకరంగాప్రవర్తించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని టోల్‌ప్లాజాలోని అన్ని లైన్లను తెరిచి ఉంచాలని టోల్ మేనేజర్‌ను కోరారు.

## జర్నలిస్టులకు కర్ణాటక సిఎంఒ నగదు గిఫ్టులు

### మరో వివాదంలో చిక్కుకున్న సిఎం బొమ్మయి


**బెంగళూరు, అక్టోబరు 29:** కర్ణాటకలో జర్నలిస్టులకు దీపావళి గిఫ్ట్ బాక్సుల్లో లక్షరూపాయల నగదును ముఖ్యమంత్రి కార్యాలయం పంపిణీ చేయడంపై జర్నలిస్టుల్లో నిరసన వ్యక్తం అవుతోంది. బెంగళూరుకు చెందిన



కొందరు జర్నలిస్టులకు మాత్రమే ఈ గిఫ్టులు అందాయని తెలియడంతో మిగిలిన జర్నలిస్టులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. ఒక్కొక్క జర్నలిస్టుకు లక్షరూపాయలు నగదును కవర్‌లో ఉంచి ఈ గిఫ్టుబాక్సులను ముఖ్యమంత్రి కార్యాలయం అందచేసిందన్న విమర్శలు వెల్లువెత్తడంతో ఇపుడు కర్ణాటక సిఎం బొమ్మయి మరో వివాదానికి గురయ్యారు. బొమ్మయి వెంటనే క్షమాపణలు చెప్పారని జర్నలిస్టుల కానుకగా ఇచ్చిన సొమ్ములపై తనకు తెలియదని సిఎంఒ వర్గాలు కూడా ప్రకటించాయి. ఆయన విచారణకు ఆదేశించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలంటున్నాయి. ఎంపికచేసిన మీడియా సంస్థల జర్నలిస్టులకు దీపావళి సందర్భంగా ఈనెల 22న స్వీట్లు డ్రైఫ్రూట్స్ తోకూడిన గిఫ్ట్ బాక్సులతోపాటు లక్ష రూపాయల నగదు ఉన్న కవర్ కూడా ఉందన్న ఆరోపణలు వినిపించాయి. అయితే ఈ మొత్తం వ్యవహారంలో ఇపుడు కర్ణాటక సిఎంఒ విమర్శలపాలయింది.

## ఆవును ఢీకొట్టిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు: నెల రోజుల్లో మూడో ప్రమాదం

**గాంధీనగర్:** కొన్ని వారాల క్రితం ప్రారంభమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. శనివారం గుజరాత్‌లోని అతుల్ రైల్వే స్టేషన్ సమీపంలో సెమీ హైస్పీడ్ రైలును ఆవు ఢీకొనడంతో కొద్దిసేపు ఆగిపోయింది. ఉదయం 8 గంటల 17 నిమిషాల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రైలులో డ్రైవర్ కూర్చునే బోగీ నోస్ కోన్ కవర్ ధ్వంసమైందని రైల్వేశాఖ తెలిపింది. నెల రోజుల వ్యవధిలో ఇది మూడో ఘటన. ఈ



నెల 6న ఈ రైలు నాలుగు బర్రెలను ఢీకొట్టింది. ఆ మరుసటి రోజే గుజరాత్‌లోని ఆనంద్ స్టేషన్ సమీపంలో ఓ ఆవును ఢీకొట్టింది. గాంధీనగర్..ముంబయి మధ్య ప్రధాని మోడీ ఇటీ వలే వందేభారత్ సెమీ హైస్పీడ్ రైలును ప్రారంభించారు. అక్టోబర్ 1 నుం చి ఈ రైలు సేవలు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయి. పశువులు ఢీకొనకుండా చేయలేకపోతున్నామని రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ గత ప్రమాదాల సందర్భంగా అన్నారు. రైలు డిజైనింగ్‌లో మార్పులు చేయడం ద్వారా వీలవుతుందేమో చూడాలన్నారు.

## ఎన్నికల బాండ్ల విరాళాల్లో 95 శాతం బిజెపికే..

### ఇతర పార్టీలకిస్తే ఇడి, ఐటి దాడులు:

### రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లాట్



**సూరత్ :** ఎన్నికల బాండ్ల ద్వారా వస్తున్న విరాళాల్లో 95 శాతం బిజెపికే వెళ్తున్నాయని రాజస్థాన్ సిఎం, కాంగ్రెస్ నేత అశోక్‌గెహ్లాట్ ఆరోపించారు. దాతలు భయంతో ఇతర పార్టీలకు విరాళాలు ఇవ్వడంలేదన్నారు. గుజరాత్ అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గెహ్లాట్ శనివారం సూరత్ లో మీడియాతో మాట్లాడారు. కార్పొరేట్లను బిజెపి బెదిరిస్తోందని, దాంతో అత్య ధిక విరాళాలను ఆ పార్టీకే ఇస్తున్నారని గెహ్లాట్ విమర్శించారు. కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలకు విరాళాలు ఇవ్వొద్దని బిజెపి బెదిరిస్తోందన్నారు. ఇతర పార్టీలకు ఎవరైనా విరాళాలు ఇస్తే..వెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయం పన్నుశాఖ అధికారులు విరాళాలిచ్చిన దాతల ఇళ్ల తలుపులు తట్టుతారని ఆయన అన్నారు. బిజెపి పెద్ద మొత్తాల్లో విరాళాలు వసూలు చేస్తోందని, ఆ డబ్బుతో ఫైవ్‌స్టార్ పార్టీ కార్యాలయాను నిర్మించుకుంటోందని గెహ్లాట్ ఆరోపించారు. విరాళాల డబ్బుతోనే రాష్ట్రాల్లోని ప్రతిపక్షాల ప్రభుత్వాలను కూలుస్తోందని ఆయన విమర్శించారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలను కూలగొట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బిజెపిని ఫాసిస్ట్ శక్తిగా గెహ్లాట్ అభివర్ణించారు. మతం ఆధారంగా ఆ పార్టీ గెలుస్తోందని.. విధానాలు. పథకాల ప్రాతిపదికన గెలవడంలేదని ఆయన అన్నారు. మహాత్మాగాంధీ పుట్టిన గుజరాత్‌లో ఇప్పుడు హింస, అశాంతి నెలకొన్నాయని గెహ్లాట్ అన్నారు. ఈ పరిస్థితి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. బిజెపి పట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రభుత్వాన్ని మార్చేందుకు సమయం ఆసన్నమైందన్నారు. తదుపరి ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నదన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీపైనా గెహ్లాట్ విమర్శలు గుప్పించారు. ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత కేజ్రీవాల్ తనకు వ్యతిరేక వార్తలు రాకుండా మీడియాకు డబ్బులు వెదజల్లుతున్నారని ఆరోపించారు. అది కూడా ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1569, మృతులు 4

### దేశంలో మొత్తం బాధితులు 4,46,50,662

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1569 కేసులు నమోదయ్యాయి.నలుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,50,662కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,02,852మంది కోలుకోగా 18,802మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకుదేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,29,008కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,31,139కిచేరగా,79,81,135మంది వరకు కోలుకున్నారు. 1,48,383మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,21,230కి చేరింది.అందులో 67,46,453మంది కోలుకున్నారు.71,375మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,68,558కి చేరింది.అందులో 40,26,318మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,91,571కి చేరింది.అందులో 35,51,409మంది కోలుకున్నారు.38,048 మంది మరణించారు.

## ప్రపంచంలో 63.51కోట్లమందికి కరోనా, 65.92 లక్షలమంది మృతి

**జెనీవా, అక్టోబరు 29:** ప్రపంచదేశాల్లో కరోనా చాపకిందనీరులా విస్తరిస్తోంది.రోజురోజుకూ కొత్తకేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది శనివారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 63.51 కోట్లమందికి కరోనాసోకి 65.92 లక్షల మంది చనిపోయారు. మరో 36,287 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 61.41 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.42 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.41 లక్షలమంది చనిపోయారు. మరో 7726 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.67 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 55.02 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.77 కోట్లకుపైగా కరోనా కేసులురాగా వారిలో 15.52 లక్షలమంది చనిపోయారు. మరో 7873 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.46 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనకరంగానే కొనసాగుతున్నారు.

ఆసియా దేశాల్లో మొత్తం 19.35 కోట్లమందికికరోనాసోకి 14.87 లక్షల మంది చనిపోయారు. మరో 9535 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 49.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరా డుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.32 లక్షలమందిచనిపోయారు. మరో 10,152 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,29,851 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,850 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటే వారిలో 4,.09 లక్షలమంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లోనే ఉన్నట్లు సమాచారం. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 21,563 మందిచనిపోయారు. రికవరీలు 1.23కోట్లకుపైగా ఉంటే మరో 2,45,402 మందిపరిస్థితి మరింతగా విషమించినట్లు తేలింది.





మున్సిపల్ కార్యాలయంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, పక్కన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్లు, నాయకులు.పర్యావరణ పరిరక్షణ నినాదంతో పట్టణంలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ ప్రభాకరరావు.

# జగ్గయ్యపేట-చిల్లకల్లు రోడ్డు విస్తరణకు రూ.14 కోట్లు

### రేపు శంకుస్థాపన చేయనున్న మంత్రి దాడిశెట్టి రాజా

### స్విమ్మింగ్‌పూల్‌ను ప్రారంభించనున్న శాప్ చైర్మన్ సిద్ధార్థరెడ్డి

### ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట-చిల్లకల్లు రోడ్డు విస్తరణకు రూ.14 కోట్లు ప్రభుత్వం మంజూరు చెయ్యగా ఈనెల 31వ తేదీన రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా శంకుస్థాపన చేయనున్నట్లు ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను వెల్లడించారు. శనివారం మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఉదయభాను ఆధునీకరించిన చైర్మన్ ఛాంబర్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని సుందరీకరించటంలో కూడా మనకు బాధ్యత ఉన్నదని, జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైనదిగా తీర్చిదిద్దుకునే క్రమంలో పాటుపడాలని చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పాలకవర్గ సభ్యులను కోరారు. గత ప్రభుత్వం నిర్మించి నిరుపయోగంగావున్న స్విమ్మింగ్‌పూల్‌కు రూ.35 లక్షలు వెచ్చించి అన్ని హంగులతో ఆధునీకరించామని అదే రోజు ఏపి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి దీన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే నూతనంగా ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి ప్రమాణస్వీకారోత్సవాన్ని కూడా అదే రోజు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యార్డు చైర్మన్‌గా ముత్తినేని విజయశేఖర్, ఉపాధ్యక్షునిగా మానేపల్లి బ్రహ్మం, 12 మంది డైరెక్టర్లు ప్రమాణం చేస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్-చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాగా పర్యావరణ పరిరక్షణ నినాదంతో పట్టణంలో రెండు వేల మొక్కలు నాటే సంకల్పంలో భాగంగా శనివారం 27 వార్డులో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ ప్రభాకరరావు పలు మొక్కలు నాటారు.

# ఆల్ ఇండియా ఓపెన్ ఫిడే ర్యాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

**తిరుపతి (క్రీడ), అక్టోబర్ 29, ప్రభాతవార్త:** తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్తంగా రూ. 5 లక్షల నగదు బహుమతితో నిర్వహిస్తున్న తిరుమల తిరుపతి ఆల్ ఇండియా ఓపెన్ ఫిడే ర్యాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ 2022 శనివారం క్రీడా శాఖ మంత్రి ఆర్కె రోజా ప్రారంభించారు. రెండు దశాబ్ధాల తర్వాత ఐదు లక్షల ప్రైజ్ మనీతో అతిపెద్ద ఫిడే రేటింగ్ ఈవెంట్‌ను రాయలసీమలో జరపడం ఉత్తీర్ణులైనటువంటి 33 మందికి సర్టిఫికేట్స్‌ను ఈ సందర్భంగా రోజా, ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేసారు. అదే విధంగా సీనియర్ నేషనల్ ఆర్బిటర్ సెమినార్ కూడా ఇదే వేదికలో నిర్వహిస్తున్నారు. దీని ద్వారా 40 మందికి పైగా చెస్ అఫీషియల్స్‌గా ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉంది. ఆర్బిటర్స్ కమిషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ ధర్మేంద్ర కుమార్, చీఫ్ - ట్రైనర్‌గా వివరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అట్ ది రేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్





చెస్ పోటీని ప్రారంభిస్తున్న క్రీడా శాఖ మంత్రి ఆర్కె రోజా

హర్షనీయమని, దానికి ముఖ్య అతిధిగా రావడం మరింత సంతోషాన్ని కలిగిస్తుందని, చదరంగా అభివృద్ధికి తమ తరపున మరింత సహాయ సహకారాలు అందిస్తామని క్రీడా శాఖ మంత్రి రోజా తెలిపారు. చదరంగంలో మొదటి ఎత్తుని రోజా, సులోచన పోటీలను ప్రారంభించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వారు సంయుక్తంగా చేపట్టిన చెస్ ఇన్ స్కూల్ ట్రైనర్స్ పైలెట్ ప్రాజెక్టులో ప్రభాకర్‌రెడ్డి, తిరుపతి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మురళి కృష్ణ, అఖిల భారత చదరంగ సమాఖ్య సంయుక్త అధ్యక్షుడు డిపి అనంత, ఆర్బిటర్స్ కమిషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ ధర్మేంద్ర కుమార్, ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్ చైర్ పర్సన్ సులోచన, చిత్తూరు చెస్ డెవలప్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసాద్, టోర్నమెంట్ డైరెక్టర్ జ్వాలాముః, ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవివి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ అండ్ టెక్నాలజీలో అద్వితీయ ప్రగతి

### రక్షణ మంత్రి సైంటిఫిక్ అడ్వయిజర్ డా॥ సతీష్‌రెడ్డి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో భారతదేశం వేగంగా రూపాంతరం చెందుతుందని రక్షణ శాఖా మంత్రి సైంటిఫిక్ అడ్వయిజర్ డా॥ జి. సతీష్‌రెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఇంటరాక్షన్‌లో పాల్గొన్న సతీష్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన కొన్నేళ్ళుగా శాస్త్ర సాంకేతిక రంగాలలో అద్వితీయ ప్రగతి కనబర్చిన భారత్ ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దేశం చాలా రంగాలలో దూసుకుపోతుందని ఇందులో స్పేస్, డిఫెన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ వ్యవస్థ, క్వాంటమ్ టెక్నాలజీ, ఐ.టి రంగాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవాలని సూచించారు. ఆతరువాతే విజయాలు వస్తాయని అన్నారు. స్పేస్ టెక్నాలజీ అందుబాటులోకివచ్చాక ఇస్రో నుంచి ఎస్ఎల్‌వి, ఏఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి, మార్స్ మిషన్, మూన్ మిషన్, జియో శాటిలైట్ లాంచింగ్ స్టేషన్ ద్వారా ఘననీయవృద్ధిని సాధించినట్లు పేర్కొన్నారు. సైన్స్ అంట్ టెక్నాలజీలో అకామిక్‌ఎనర్జీ, న్యూక్లియర్, పోక్రాన్, డిఫెన్స్‌లో 1988 నుంచి విజయాలు సాధిస్తూనే ఉన్నామన్నారు. ప్రధాన మంత్రి ఇచ్చిన పిలుపుతో మేక్ ఇన్ ఇండియాను విజయవంతం చేశామని, ఇక ఆత్మ నిర్బర్ భారత్‌ను ఆదిశగా నడిపేందుకు అడుగులు పడుతున్నాయని వివరించారు. గతంలో 75శాతం వరకు పేరున్న విద్యాసం స్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్తున్నారన్నారు. నేడు ఆస్థితిలో మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. డ్రోన్ వ్యవస్థకు మనదేశం హబ్‌గా నిలుస్తుందన్నారు. ఏరంగంలోనైనా విజయాలు సాధించాలంటే ప్రతీ రంగాన్ని సవాళుగా స్వీకరించాలన్నారు. ఇందులో విద్యా సంస్థలు ప్రముఖపాత్ర వహిస్తున్నాయన్నారు. నూతన ఆవిష్కరణలు చేసి ప్రపంచానికి అందించేలా నేటి యువత పరిశోధనలు జరపాలన్నారు. అందుకు తగిన సహాయసహకారాలు ఆయా ప్రభుత్వాలు, సంస్థలు అందిస్తాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాలని విద్యార్థులకు సూచించారు. ఆలోచనలు ఉంటే వాటిని ఆచరణలోకి తెచ్చేలా ఇంకు బేటర్ సెంటర్‌లు ఉంటాయని వాటిని బలోపేతం చేయాలని యూని వర్సిటీ అధికారులను కోరారు. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో సతీష్‌రెడ్డికి ప్రముఖస్థానం ఉందన్నారు. నేటి యువతకు ఆయన ఆదర్శవంతుడని అన్నారు. సైన్స్‌తోనే జీవితం ఉంటుందని దాని అభివృద్ధి దేశాభివృద్ధికి తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ సమావేశంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బండి కరుణ, ప్రిన్సిపాల్స్ గంగాధరరావు, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి, అధికారులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





సతీష్‌రెడ్డిని సన్మానిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ తదితరులు, పాల్గొన్న అధ్యాపకులు, పరిశోధకులు

# సిఎం జగనన్న ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీచేస్తా: సత్యప్రియ



**ఎ కొండూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ డాక్టర్ కోనేరు సత్యప్రియ ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో శనివారం విస్తృతంగా పర్యటించి వైసిపి శ్రేణులను ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో ఎ కొండూరు, కంభం పాడు, చీమలపాడు తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి వైసిపిలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులను, ప్రజా ప్రతినిధులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యప్రియ శనివారం ప్రభాతవార్త"తో మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుండి పార్టీలో చేరి పనిచేస్తున్నానని, సిఎం జగనన్న తనకు రాష్ట్ర లిడ్‌క్యాప్ సంస్థలో డైరెక్టర్‌గా నియమించి తన సేవలను వినియోగించు కుంటున్నారని, సిఎం జగనన్న ఆదేశిస్తే తిరువూరు ఎస్సీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని, తన తాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోం శాఖ మంత్రిగా స్వర్గీయ కోనేరు రంగారావు తిరువూరు నియోజకవర్గంలో చివరి శ్వాస వరకు జాతీయ కాంగ్రెస్‌లో ఉండి రాష్ట్రానికి విశేష సేవలందించారని డాక్టర్ సత్యప్రియ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన తాత స్వర్గీయ రంగారావు అనుచరులను, ప్రస్తుతం వైసిపిలో ఉన్న ఎంపిపి, జడ్పీటిసి, ఎంపిటిసి వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లను ఆత్మీయంగా మర్యాదపూర్వకంగా కలుసుకున్నానని సిఎం జగనన్న తనకు తిరువూరు వైసిపి సీటు కేటాయిస్తే ప్రజా సహకారంతో గెలిచి నియోజకవర్గ ప్రజలకు నిష్పక్ష పాతంగా సేవలందిస్తానని డాక్టర్ కోనేరు సత్యప్రియ తెలిపారు.



చంద్రబాబు జగ్గయ్యపేట పర్యటనకు రూట్ పరిశీలన, నిర్వహణ తీరుతెన్నులపై ఎంఎల్‌సి సత్యనారాయణరాజు, గౌతమ్‌లతో చర్చిస్తున్న మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్.

# చంద్రబాబు జగ్గయ్యపేట రాక సందర్భంగా రూట్‌మ్యాప్ పరిశీలన

**జగ్గయ్యపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పర్యటనకు నవంబర్ 4వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు విచ్చేయుచున్న సందర్భంగా శనివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు జగ్గయ్యపేటకు విచ్చేసి రూట్ పరిశీలన జరిపారు. మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎంఎల్‌సి సత్యనారాయణరాజు, గౌతమ్ తదితరులు చంద్రబాబు పర్యటించే ప్రాంతాన్ని పరిశీలించి చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు కసరత్తు ప్రారంభించారు. కాగా ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు గట్టిడి దుర్గాప్రసాదు, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, యలమంచిలి రాఘవ, గింజుపల్లి రమేష్, కళ్యాణం కృష్ణారావు, ఎం సురేష్, బొందిలి బాలాజీసింగ్, చిలుకూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై నాగుల చవితి



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** ఇంద్రకీ లాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల ఆలయంలో శనివారం నాగుల చవితి సందర్భంగా నాగేంద్రస్వామి ప్రతిమలకు, పుట్ట లోను అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు పాలు పోశారు. అలాగే ఆలయంలో కార్తీక మాసం సంద ర్భంగా నిత్యం స్వామి అమ్మవార్లను ఉయలలో ఉంచి అర్చకులు ఊంజలసేవ చేస్తుండగా, భక్తులు స్వామి అమ్మవార్ల చుట్టూ వున్న సహస్ర దీపాలను వెలిగించారు. నిత్యం సహస్ర లింగాలను అర్చక స్వాములు తయారు చేసి, లింగాకారములో అలం కరించి సహస్ర లింగార్చన పూజలు నిర్వహిం చడమైనది. కార్తీకమాసంలో నిత్యము నిర్వహించే ఈ ప్రత్యేక పూజలను కార్తీక మాసాంతము వరకు నిర్వహిస్తారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు.

# కట్టలేరు వాగువంతెన ప్రాంతంలో రూ.20లక్షలతో తాత్కాలిక రహదారి నిర్మాణం

### 26కోట్లతో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్థిక శాఖ వద్ద ప్రతిపాదన



ఆర్‌అండ్‌బి ఎస్ఈ జాన్‌మోషేతో కలిసి కట్టలేరు వాగు వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

**ఎ కొండూరు, అక్టోబరు 29, ప్రభాత వార్త :** నూజివీడు - గంపలగూడెం ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారిపై ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం తోటమూల - వినగడప గ్రామాల మధ్య కట్టలేరు వాగుపై భారీవర్షాల వరదలకు ధ్వంసమైన వంతెన ప్రాంతంలో ఆర్‌అండ్‌బి ఎస్ఈ జాన్‌మోషేతో కలిసి తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కట్టలేరు వాగుపై రూ.26కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి ఆర్థిక శాఖ వద్ద ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, త్వరలో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు ప్రస్తుతం ధ్వంసమైన వంతెన ప్రాంతంలో రూ.20లక్షలతో తాత్కాలిక రహదారి నిర్మాణానికి ఎస్ఈ జాన్‌మోషే, ఎఇ అచ్చారావుల ఆధ్వర్యంలో పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రక్షణనిది తెలిపారు. కార్య క్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కిటకిటలాడుతున్న శివయ్య సన్నిధి



శ్రీకాళహస్తి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబరు29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీతో శనివారం కిటకిట లాడింది. సాధారణంగా అమావాస్య,పౌర్ణమి సందర్భంగా భక్తులు భారీఎత్తున హాజరై పూజలు జరిపించుకోవటం ఆనవాయితి.ఈ వారమంతా ఆలయానికి భక్తుల తాకిడితో పాటు అతిధుల తాకిడి పెరిగింది, ఈ నేపధ్యంలో శుక్రవారం వర్షంతో భక్తులు ఇక్కట్లు పడ్డారు.శనివారం ఉదయం నుంచి తిరుమల నుంచి వచ్చిన భక్తులతో శ్రీకాళహస్తీశ్వరాలయం కిటకిట లాడింది.ఓ వైపు సామాన్య భక్తులు,మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కళ కళ లాడింది. దీనికి తోడు కార్తీక మాసం కావటంతో స్థానిక మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుటకు ప్రత్యేక షెడ్డులను ఏర్పాటు చేసారు. సోమవారం కార్తీక మాసం మొదటిసోమవారం కావటంతో భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతారని ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన అతిధులను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో ఆలయాధికారులు పర్యవేక్షించారు.శనివారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమైనా,వాతావరణం చల్లగా ఉన్నా భక్తులు కదలి వచ్చారు.

**నాగుల చవితికి ప్రత్యేక ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంకు సమీపంలోని మోక్ష్ గోపురం దిగువన ఉన్న నాగాల పుట్ట,రుద్రపాదాల వద్ద భారీ ఏర్పాట్లు చేసారు. నాగుల చవితి సందర్భంగా మహిళా భక్తులసౌకర్యార్థం ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఉదయం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు, వారి సహచరులు హాజరు కాగా ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి సారధ్యంలో పూజలు నిర్వహించారు. శనివారం సుమారు 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. రాహుకేతు దోష నివారణ పూజలు నాలుగువేలు జరగగా అభిషేకాలు 50 వరకు జరిగాయి. అయితే ఉదయం నుంచి ఆలలయ ఆలయాధికారులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు,వారి సహచరులు స్వతహాగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులు అక్కడ దర్శనం చేసుకున్నాక శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి వస్తున్నారు. అంతేకాక వరుస సెలవులతో భక్తుల తాకిడి పెరుగుతుంది. ఎటు చూసినా భక్త జనమే అన్నట్లుమారింది. సన్నిధివీధి అంతా జన మయంగా మారింది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిట కిట లాడింది. సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.శనివారం అధికారికంగా దేవస్థానం జారి చేసినసమాచారం మేరకు 25 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు.రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 4వేలు వరకు జరిగినట్లు శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది.అలాగే విఐపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది. బస కోసం భక్తులు,విఐపిల పరిస్తితి ఆగమ్యగోచరంగా మారింది.రోజుకొక నిబంధనలతో గందరగోళంగా మారుతుంది.

**నాలుగువేలు దాటిన రాహుకేతుదోష నివారణ పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 834 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 1585 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 2302 మంది, రూ.750 టిక్కెట్లతో 869, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 249 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 204 మంది, రూ.5వేల టిక్కెట్లు 57 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 50 శనీశ్వరాభిషేకాలు, మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 31 శనీశ్వ రాభిషేకాలు 44,నిత్య కళ్యాణ సేవల్లో 01 జరిగినట్లు సమాచారం అందించారు.

# అనుబంధ ఆలయాలకు మహర్దశ

### ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 29 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని పుణ్యక్షేత్రాల్లో ఎంతో ప్రాశస్త్యం కల్గిన శ్రీకాళహస్తీశ్వరాలయం పేరు ప్రతిష్టలు మిక్కిలి ఇనుమడింపజేయుటక అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వాడ వాడల్లో శిధిలమౌతున్న ఆలయాలను జీర్ణోద్ధారణ గావించి శివతత్వంను వాడ వాడల్లో చాటాలన్నది లక్ష్యంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన శ్రీకాళహస్తిలోని ప్రెస్‌క్లబ్‌లో 'మీట్‌ది ప్రెస్' కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తీసుకున్న నిర్ణయాలను గురించి వివరించారు.

**శివతత్వంను పెంపొందించుటకు చర్యలు:** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాలు శైవాలయాలకు నిలయంగా ఉన్నాయి. ఇక్కడ గ్రామాల్లో శిధిలమౌతున్న శివాలయాలను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహకారంతో రూ.2కోట్లు నిధులు కేటాయించి రూ.5లక్షలతో ఆలయాలను మరమ్మత్తులు చేసి వాడ వాడల్లో శివతత్వాన్ని పెంపొందించుటకు ప్రణాళికలు రూపొందించామన్నారు.శ్రీకాళహస్తి క్షేత్ర ప్రాశస్త్యన్ని నలుదిశలా వ్యాపింపజేయుటకు ధర్మకర్తల మండలి కట్టుబడి పని చేస్తుందన్నారు. ఇక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు ఒక్కడే ఆంధ్ర రాష్ట్రంలో ఉందని వాటితో అనుబంధం పెంచుకొనుటకు తమిళనాడులోని ప్రతి ఏటా ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె పంపే కార్యక్రమాలను రూపొందిస్తున్నామని వివరించారు.

**శివరాత్రికి ముస్తాబులు:**

దక్షిణ భారత దేశంలోని పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రిని 'బ్రహ్మోత్సవాలుగా' నిర్వహిస్తారని ఇందుకు రాబోవు శివరాత్రికి ఏర్పాట్లు చేస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శివరాత్రి నాటికి భక్తకన్నప్ప కొండపై చక్కటి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఇక్కడ ధ్వజస్థంభం చుట్టూ తిరగటానికి వీలుగా ప్లాట్‌ఫారం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పైకి ఎక్కె మెట్లు ఆరు అడుగుల వేడల్పుతో ఉన్నాయని వాటిని 12 అడుగులకు పెంచుతున్నామన్నారు.అలాగే సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.రాబోవు రోజుల్లో భక్తులకు బస సదుపాయం కల్పించుటకు, కాటేజీల స్కీంను రూపొందించామన్నారు.ఇప్పటికే లోబావిలో టిటిడి ఓ సత్రాన్ని, డార్మెంటరీని నిర్మించారని దేవస్థానం రూ.12కోట్లు వెచ్చించి మరో 125గదుల సత్రాలను నిర్మించిందని అలాగే భక్తుల భాగస్వామ్యంతో మరో సత్రాన్నినిర్మించుటకు కాటేజీల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని ఇప్పటికే రూ.60లక్షల విరాళాలు వచ్చాయని వివరించారు.

**అనుబంధ ఆలయాలకు మహర్దశ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న అనుబంధ ఆలయాలకు మహర్దశ కల్పించుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో బాగంగా పట్టణ నడిబొడ్డులోని ప్రసన్న వరదరాజ స్వామి ఆలయం జీర్ణోద్ధారణను రూ.4.4కోట్లతో,



కుమారస్వామి కొండ పై వెలసినసుబ్రమణ్యం స్వామి ఆలయాన్ని రూ.2.9కోట్లతో కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయంను రూ.2.4కోట్లతో, గంగాసదన్‌కు రూ.2.5కోట్లతో రోడ్డు వేయించామని,అలాగే కొండచుట్టుకు రూ.18కోట్లతో రోడ్డు నిర్మించామని వివరించారు. అభివృద్ధికి మారు పేరుగా తాము చిత్తశుద్దితో పని చేస్తున్నామని అంజూరు శ్రీనివాసులు వివరించారు.

**దళారీ వ్యవస్థపై చర్యలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారీ వ్యవస్థను రూపుమాపుటకు చర్యలు తీసుకుంటామని చైర్మెన్ వివరించారు.అయితే తనకు పూర్తి అధికారాలు కల్గిస్తే 72 గంటల్లో రూపుమాపుతామని ఇందుకు శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి తనకు పూర్తి సహకారం అందిస్తేచాలని శ్రీనివాసులు ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

# శ్రీలంకపై న్యూజిలాండ్ ఘనవిజయం

## 65 పరుగుల తేడాతో లంకేయుల ఓటమి





**సిడ్నీ:** గ్లెన్‌ఫిలిప్స్ వీరోచిత శతకం, ట్రెంట్‌బౌల్ట్ అద్భుత బౌలింగ్‌తో సిడ్నీవేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 167 పరుగులుచేయగా బదులుగా శ్రీలంక 19.2 ఓవర్లలోనే 102 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ విజయంతో న్యూజిలాండ్ టి20 ప్రపంచకప్ సెమీస్ బెర్త్‌ను దాదాపు ఖరారుచేసుకున్నట్లయింది. తర్వాత మ్యాచ్‌ల్లో ఇగ్లండ్, ఐర్లాండ్‌లతో తలపడనున్న కివీస్ ఇంగ్లండ్ చేతుల్లో ఓడినప్పటికీ మెరుగైన నెట్‌రన్‌సాయంతో సెమీఫైనల్‌కు చేరుకోగలుగుతుంది. ఈమ్యాచ్‌లో టాస్ గెలిచిన కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ బ్యాటింగ్ ఎంచుకోగా తొలి ఓవర్‌లోనే కివీస్‌కు షాక్ తగిలింది. అలెన్‌ను తీక్షణ ఔట్‌చేసాడు. ఫామ్‌లో ఉన్న కాన్వే విలియమ్సన్‌లు సైతం ఔట్ కావడంతో న్యూజిలాండ్ 15పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. కానీ ఫిలిప్స్ 64 బంతుల్లో 104 పరుగులు, మిచెల్ 22 పరుగులతో కివీస్‌ను ఆదుకున్నారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 84 పరుగులు జోడించారు. 18వ ఓవర్‌లో శతకం బాదిన ఫిలిప్స్ 19 వ ఓవర్‌లో ఔట్ అయ్యాడు. ఇక 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక ఆరంభంలోనే వికెట్లునష్టపోయి కష్టాల్లో పడింది. తొలి ఓవర్‌లోనే సాథీ నిస్సంకను ఔట్‌చేయగా రెండో ఓవర్‌లో కుశాల్ మెండిస్ ధనంజయ డిసిల్వాను ఔట్‌చేసిన బౌల్ట్ మరుసటి ఓవర్‌లో అసలంకను సైతం ఔట్‌చేసాడు. దీనితో లంక ఎనిమిది పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది.

కరుణరత్నేకూడా తర్వాత ఔట్ కావడంతో 24 పరుగులకే సగం వికెట్లను కోల్పోయిన శ్రీలంక పీకల్లోతు కష్టాల్లోపడింది. ఈ దశలో భానుక రాజపక్స కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 22 బంతుల్లో 34 పరుగులుచేసిన రాజపక్స ఫెర్గుసన్ బౌలింగ్‌లోభారీ షాట్‌కు యత్నించి ఔట్ అయ్యాడు. హసరంగ కాసేపటికే ఔట్‌కాగా కెప్టెన్ దసున్ షనక 32 బంతుల్లో 35పరుగులుచేసాడు. కివీస్ బౌలర్లను కట్టడిచేసాడు. కానీ ఆతడిని బౌల్ట్ పెవిలియన్‌కు పంపించాడు.

దీనితో 17 ఓవర్లలో ఆ జట్టు 93/9గా నిలిచింది. ఇష్‌సోదీ వేసిన చివరి ఓవర్‌లో లాహిరుకుమార స్టంపౌట్ కావడంతో శ్రీలంక 102 పరుగులకు ఆలౌట్ అయింది.

# రాహుల్‌కు మరో ఛాన్స్

## హ్యాట్రిక్ విక్టరీపై భారత్‌ఫోకస్

## నేడు పెర్త్‌లో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా




**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా హ్యాట్రిక్ విజయంపై ఫోకస్‌పెట్టింది. ఇప్పటికే రెండు మ్యాచ్‌లు నెగ్గిన భారత్ ఆదివారం కఠిన ప్రత్యర్థి దక్షిణాఫ్రికాతో తలపడుతోంది. ఈమ్యాచ్‌లో నెగ్గితే భారత్ సెమీఫైనల్‌కు సుమారుగాచేరు కున్నట్లే. దాంతో భారత్ ఈమ్యాచ్‌ను సీరియస్‌గా తీసుకుంది. పెర్త్‌వేదికగా ఈ మ్యాచ్ జరుగుతోంది. బౌలర్లకు పండగ అవుతోంది. భారత కాలమానంప్రకారం ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభం అవుతుంది. భారత్‌తోపాటు దక్షిణాఫ్రికాకు కూడా ఈమ్యాచ్‌కీలకం. ఈమ్యాచ్‌తర్వాత సఫారీజట్టు పాకిస్థాన్,నెదర్లాండ్స్‌తో ఆడాల్సి ఉంటుంది. టి20 ప్రపంచకప్‌లో ఇప్పటివరకూ బ్యాటింగ్‌పరంగా ఆశించిన స్థాయిలో ఆడని ప్లేయర్ ఒకే ఒక్కడు ఆతడు కెఎల్‌రాహుల్.తొలిమ్యాచ్‌లో కేవలం నాలుగుపరుగులు మాత్రమే చేసాడు. నెదర్లాండ్స్‌లో జరిగిన రెండోమ్యాచ్‌లో అంపైర్ తప్పిదం కారణంగా 12పరుగులుచేసి పెవిలియన్‌కు చేరాడు. దాంతో రాహుల్‌ను రిషబ్‌పంత్‌ను తీసుకోవాలని నెటిజన్లు సూచిస్తున్నారు. అయితే రాహుల్‌కు మరో అవకాశం ఇచ్చేందుకే టీమ్ డిసైడ్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. దాంతో ఆతడు సౌతాఫ్రికాతోజరిగే పోరులో ఆడే అవకాశం ఉంది. గత మ్యాచ్‌లో రోహిత్ ఆడినా ఆది ఆతడి స్థాయికి తగ్గ ఆటకాదు. దాంతో దక్షిణాఫ్రికాపై భారీ ఇన్నింగ్స్ ఆడాలని పట్టుదలగా ఉన్నాడు. కోహ్లి సూర్యకుమార్‌యాదవ్ హార్థిక్ ఫామ్‌లో ఉన్నారు. ఇక బౌలింగ్‌లో భువనేశ్వర్‌కుమార్ అర్షదీప్‌సింగ్, షమీలతోపాటు హార్థిక్ పాండ్యాలు మెరుగ్గానే ఉన్నారు. ఇక నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షర్‌పటేల్ అశ్విన్‌లు మెరిసారు. పెర్త్‌పేస్‌కు సహకరించే పిచ్‌కావడంతో దక్షిణాఫ్రికా బౌలింగ్‌ను భారత్ ఏవిధంగా ఎదుర్కొంటుందో చూడాలి. గత రెండు మ్యాచ్‌ల్లో ఆడిన జట్టునే కొనసాగించే అవకాశం ఉంది. టీమిండియా మూడు విభాగాల్లో మెరుగుపడాలి. ఓపెనింగ్, పవర్‌ప్లే, డెత్‌ఓవర్లలో భారత్ మెరుగవ్వాలి. గత మ్యాచ్‌ల్లో భారత్ పవర్‌ప్లేలో ఆరుకంటే తక్కువరన్‌రేట్‌తో పరుగులుచేసింది. ఓపెనర్లు ఇప్పటివరకూ బోణీచేయలేదు. ఇక డెత్ ఓవర్స్‌లో భారత బౌలర్లు ధారాళంగా పరుగులు ఇచ్చేస్తున్నారు. దక్షిణాఫ్రికా బ్యాటింగ్ మంచి టచ్‌లో ఉంది. రోసో బంగ్లాదేశ్‌పై సెంచరీతోమెరిసాడు. డీకాక్‌కూడా టచ్‌లో ఉన్నాడు. వీరితోపాటు హిట్టర్లు మిల్లర్ స్టబ్స్ ఉండనే ఉన్నారు. అయితే వీరి ప్రధాన సమస్య కెప్టెన్ బవుమా. గాయంనుంచి కోలుకుని వచ్చాక ఒక్కసారికూడా మంచి ప్రదర్శనచేయలేదు. దాంతో ఆతడు జట్టుకు భారంగామారాడు. ఆతడిస్థానంలో క్లాసెన్‌ను తీసుకునే అవకాశం ఉంది. అదేజరిగితే మిల్లర్ కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. బౌలింగ్‌పరంగా నోకియా రబాడా, ఎంగిడిలతోబలంగా ఉంది.

# తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రల్వే, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వేఉభయ తెలుగురాష్ట్రాల్లో ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07481 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లు ఈనెల 30న ఆదివారం రాత్రి 7:50 గంలకు తిరుపతి నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 8:50 సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07482 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 31న సోమవారం సాయంత్రం 7:05 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మం గళవారం ఉదయం 8:10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, మధిర, ఖమ్మం, డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్, ఖాజీపేట, జనగాం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే, కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07421 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 30న ఆదివారం రాత్రి 10:30 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్‌నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07422 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు యశ్వంతపర్ నుంచి సోమవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి సోమవారం మధ్యాహ్నం 3 : 50 గంటలకు బయల్దేరి, మంగళవారం తెల్లవారు జామున 4:00 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం(డోన్), అనంతపురం, ధర్మవరం, హిందపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# కోహ్లితో పాక్ బౌలర్ల చిట్‌చాట్



**పెర్త్:** టి20 ప్రపంచకప్ 2022లో భారత క్రికెట్ జైత్రయాత్ర కొనసాగుతోంది. రెండు మ్యాచ్‌ల్లో ఘనవిజయం అందుకుంది. ప్రత్యర్థులను చిత్తుచేసింద.ఇ గ్రూప్2 పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉంది. టీమిండియా ఖాతాలో నాలుగు పాయింట్లు ఉన్నాయి. తదుపరిమ్యాచ్ ఆదివారం ఆడనున్నది. దక్షిణాఫ్రికాను ఎదుర్కొనబోతోంది. ఈ రెండుజట్లు గ్రూప్2లో తొలిరెండుస్థానాల్లోనిలిచాయి. ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు మ్యాచ్ జరుగుతుంది. పెర్త్‌స్టేడియం ఇందుకు వేదిక అయింది. ఈ మ్యాచ్‌కోసం టీమ్ మొత్తం పెర్త్‌కు చేరింది. అక్కడే నెట్‌ప్రాక్టీస్‌చేస్తోంది. నెదర్లాండ్స్ ఓడించిన భారత్ పాకిస్తాన్‌ను కూడా మట్టికరిపించి ఇపుడు దక్షిణాఫ్రికాను ఢీకొంటోంది. ఈనేపథ్యంలోప్రాక్టీసులో ఉన్న పెర్త్ సేటడియంలో అరుదైన సన్నివేశం వెలుగుచూసింది. క్యాంటీన్‌లో విరాట్‌కోహ్లి, పాకిస్థాన్ బౌలర్లు హ్యారిస్ రవూఫ్ షహీన్‌షా ఆఫ్రిదిలు ఎదురుపడ్డారు. అప్యాయంగా పలకరింపులు జరిగాయి. కోహ్లి బౌల్‌తో క్యాంటీన్‌సూప్ తాగుతోండగా ఆతడిని పలకరించారు. ఆఫ్రిది, రవూఫ్ మాట్లాడుతుండగా కోహ్లి నవ్వుతూ బదులిచ్చాడు. ఆఫ్రిదిచేతిలో జ్యూస్‌గ్లాస్, రవూఫ్ చేతిలో ఖాళీ ప్లేట్ కనిపించింది.

ఈనెల 23న మెల్‌బోర్న్ గ్రౌండ్‌లోజరిగిన మ్యాచ్‌లో కోహ్లి ఈ ఇద్దరి బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. హ్యారిస్ రవూఫ్ బౌలింగ్‌లోనే కోహ్లి రెండు సిక్సర్లు బాది టీమిండియాకు విజయం ఇచ్చాడు. చివరి 12 బంతుల్లో 33పరుగులుచేయాల్సిన దశలో 19వ ఓవర్‌ను బౌల్ చేసాడు రవూఫ్. చివరి రెండు బంతులను సిక్సర్లుగా మలిచాడు కోహ్లి. దీనితో సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.



## సిఎంకు ప్రాజెక్టులపై ఉన్న ప్రేమ

# రైతుల మీద లేదు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ప్రాజెక్టుల మీద ఉన్న ప్రేమ రైతుల మీద లేదని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. శనివారం ప్రజాప్రస్థాన పాదయాత్రలో భాగంగా జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామం మీదుగా రైతులు, మహిళలతో కలిసి పాదయాత్ర చేసుకుంటూ ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామములో ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన మాట ముచ్చట కార్యక్రమంలో పాల్గొని రైతుల సమస్యలపై, రైతు కూలీలు, మహిళల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్లు ఖర్చు చేసి కొల్లగొట్టిన డబ్బుల్లో కొంతైనా నిజాం షుగర్ ఫ్యాక్టరీలపై వెచ్చించి ఉంటే మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు తెరుచుకుని చెరుకు రైతులు, ఉద్యోగులు, ఫ్యాక్టరీపై ఆధారపడ్డ సిబ్బంది బాగుపడే వారాని తెలిపారు. తెలంగాణకే తలమాణికం అన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీలను ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మూడు షుగర్ ఫ్యాక్టరీలను ముచ్చటగా మూసివేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాజన్న బ్రతికుంటే ఫ్యాక్టరీలు ప్రభుత్వపరమయ్యేవని తెలిపారు. రైతాంగం రోడ్డెక్కి పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రభుత్వమే ఫ్యాక్టరీలను నడపలేని స్థితిలో ఉంటే రైతులు ఎలా నడిపిస్తారాని 80వేల పుస్తకాలు చదివిన కెసిఆర్‌కు సోయి లేదని ప్రశ్నించారు. వరి వేస్తే ఉరి అన్న సన్నాసి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం దౌర్భగ్యమన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పుకోవడమే తప్ప రైతులకు చేసేంది ఏమి లేదన్నారు. నిజం దక్కన్ కర్మాగారాలు తెరిచే వరకు ఉద్యమాన్ని ఆపొద్దని రైతులకు భరోసా ఇచ్చారు. అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీలను తెరిచి రైతుల చేతుల్లో పెడతామన్నారు. అనంతర గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వసతిలో ఆమె బస చేశారు. ఆమె వెంట వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, వైఎస్సార్ నాయకులు రెబ్బటి రాజేంధర్‌యాదవ్, మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్, రైతు నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జి పర్యవేక్షణలో

# ఎమ్మెల్యేల కొనుగోలు కేసుపై విచారణ జరిపించాలి

- ఎ1, ఎ2లుగా కెసిఆర్, కెటిఆర్‌లను చేర్చాలి
- పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**మునుగోడు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు జడ్జి పర్యవేక్షణలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసును విచారించాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని కొంపల్లిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను, మునుగోడు ఉప ఎన్నికలను పక్కదోవ పట్టించే క్రమంలో టిఆర్ఎస్, బిజెపిలు ఎమె ్మల్యేల కొనుగోలు అంటూ నాటకాలు ఆడుతున్నాయని ఆయన విమర్శించారు. సిబిఐ, ఈడి, ఐటి సంస్థలు కేంద్రం చేతుల్లో ఉన్నాయని, రాష్ట్ర పోలీసులు, ఎసిబి కెసిఆర్ డైరెక్షన్‌లో పనిచేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద నమ్మకం లేదని సుప్రీం కోర్టు జడ్జి పర్యవేక్షణలో రోజూ నివేదికలు ఇచ్చే విధంగా ఎమ్మెల్యేల కొనుగోలు కేసును విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎ1, ఎ2లుగా కెసిఆర్, కెటిఆర్‌లను చేర్చాలన్నారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చినప్పుడల్లా రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే విధంగా టిఆర్ఎస్, బిజెపిలు సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు. కెసిఆర్‌ను ఓడించాలనుకునే వారు బిజెపికి, బిజెపిని ఓడించాలనుకునే వారు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. తద్వారా కాంగ్రెస్ పార్టీ లేకుండా చేయాలనుకుంటున్నాయన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఇదే జరిగిందని, అప్పుడు హరీష్‌రావు ఏదో ఒక వివాదం సృష్టించే వారన్నారు. ఆ ఎన్నిక సందర్భంగా రఘునందన్‌రావు బంధువు వద్ద డబ్బులు దొరికాయి. రఘునందన్‌రావు మీద కేసులు పెట్టారు. ఫలితంగా రఘునందన్‌రావు మీద సానుభూతితో కెసిఆర్‌ను ఓడించాలనే లక్ష్యంతో దుబ్బాకలో బిజెపికి ఓటు వేశారన్నారు. గెలిచిన రఘునందన్‌రావు అసెంబ్లీకి పోయారని, ఆయన మీద పెట్టిన కేసులు, దొరికిన డబ్బులు ఎటుపోయాయో ఇప్పటికీ తెలియదన్నారు. హుజూరాబాద్‌లో కూడా ఈటెల రాజేందర్ సానుభూతితోనే గెలిచాడన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

సానుభూతితో కాంగ్రెస్ ఓట్లు కూడా ఈటెలకు పడ్డాయన్నారు. గెలిచిన తరువాత ఈటల ఆక్రమించుకున్న భూముల కేసులు ఏమయ్యాయని, ఆయనను జైలుకు పంపిస్తామన్న వారు ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీలో అమిత్‌షా, రాష్ట్రంలో కెసిఆర్ ఇద్దరు కలిసి ఉమ్మడి శత్రువు కాంగ్రెస్ పార్టీని ఆటలో నుండి తప్పించే కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. ఉప ఎన్నికలు వచ్చినప్పుడల్లా భావోద్వేగాలను ముందు పెట్టి రాజకీయ ప్రయోజనం పొందుతున్నాయన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కూడా అదే జరిగే అవకాశం ఉందని, ఇలాంటి కుట్రలను తిప్పి కొట్టాలని కొన్ని రోజులకు ముందే పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చామన్నారు.

మూడు రోజుల క్రితం వెలుగు చూసిన ఫామ్‌హౌజ్‌లో నాటకం పరాకాష్టకు చేరిందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను, మునుగోడు ఉప ఎన్నికల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నాటకానికి తెర లేపారన్నారు. కెసిఆర్, కెటిఆర్‌లకు ఫామ్‌హౌజ్‌లుగా బాగా అచ్చొచ్చాయన్నారు. అందుకే టిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనుగోలు అంశాన్ని చర్చకు తెచ్చారని, ఇప్పటి వరకు విడుదలైన ఆడియో రికార్డుల ప్రకారం పైలట్ రోహిత్‌రెడ్డి వాళ్లను డబ్బులు అడుగుతున్నాడని, ఇతరులను తీసుకువస్తానని బేరం చేసు_న్నాడన్నారు. అప్పుడు రోహిత్‌రెడ్డితో పాటు అతని వెంట ఉన్న ఎమ్మెల్యేలను నిందితులుగా చేర్చకుండా పీసీ యాక్ట్ ఎలా నిలబడుతుందన్నారు. డబ్బు డిమాండ్ చేసిన రోహిత్‌రెడ్డిని నిందితుడిగా చేర్చకుండా ఆ డిమాండ్‌ను నెరవేరుస్తామన్న తాంత్రికుల మీద కేసు పెడితే ఎలా నిలబడుతుందని, అందుకే ఎసిబి రిమాండ్‌ను తిరస్కరించిందన్నారు. ఈ మాత్రం కూడా స్టీఫెన్ రవీంద్రకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో భాగస్వాములైన తాంత్రికుల ఫోన్లను సీజ్ చేసిన పోలీసులు ఎమ్మెల్యేల ఫోన్‌లను ఎందుకు సీజ్ చేయలేదన్నారు. కేసును నిరూపించాలన్న సెల్‌ఫోన్‌లు, సిసి కెమెరాలు చాలా కీలకమన్నారు. నేరం జరిగిన ప్రదేశం నుండి ఎమ్మెల్యేలను ప్రగతిభవన్‌కు పోలీసులే తీసుకెళ్లారని, అప్పటి నుండి ఎమ్మెల్యేలు కనిపించడం లేదన్నారు. కెసిఆర్ పర్యవేక్షణలోనే ఈ వ్యవహారమంతా నడిచిందని కెసిఆర్‌ను ఎ1గా, కెటిఆర్‌ను ఎ2గా సంతోష్‌జీని ఎ3గా తర్వాత తాంత్రికులను నిందితులుగా చేర్చి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. మునుగోడు ఎన్నికల్లో డబ్బులు, మందు పంచకుండా ఓటు అడగాలని యాదగిరిగుట్ట నర్సింహస్వామిపై ఒట్టు వేస్తారా అని నేను సవాల్ విసరగా బండి సంజయ్, కెటిఆర్ వచ్చి ప్రమాణం చేస్తారా అని లేకపోతే అభ్యర్థులు వచ్చి ఒట్టేస్తారా అని ప్రశ్నించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. మునుగోడు ఆత్మగౌరవాన్ని కాపాడి కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చెరుకు సుధాకర్, పిసిసి అధికార ప్రతినిధి పున్నా కైలాష్‌నేత, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

# రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేసే యోచనలో బిజెపి అధిష్ఠానం

**హైదరాబాద్ (గోషామహల్), అక్టోబరు 29, ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం బిజెపిశాసనసభ్యులు టి.రాజాసింగ్‌పై విధించిన సస్పెషన్ ఎత్తివేసే యోచనలో బిజెపి అధిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది.రాజాసింగ్‌పై సస్పెషన్ ఎత్తివేత వెనుక తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కీలకంగా వ్యవహరిస్తున్నట్లు ఆపార్టీ బిజెపి నేతలు చర్చించుకుంటున్నారు.రాజాసింగ్‌పై సస్పెషన్ ఎత్తివేయాలని అధ్యక్షులు బండి సంజయ్ కోరారు.మునుగోడు ఎన్నికల పోలింగ్ ముందే సస్పెషన్ ఎత్తివేసే యోచనలో బిజెపి ఉన్నట్లు సమాచారం. రాజాసింగ్ ఇచ్చిన వివరణపై బిజెపి హైకమాండ్ సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది.రాజాసింగ్‌కు అన్నివిధాలుగా మద్దతివ్వాలని అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.రాజాసింగ్‌కు సంబంధించిన కేసుల విషయంతోపాటు పార్టీకి వ్యవహారాల్లో ఎప్పటికప్పుడు బిజెపి లీగల్‌సెల్ టీమ్‌తో బండి సంజయ్ చర్చిస్తున్నారు.పార్టీ తరపున రాజాసింగ్‌పై ఎమ్మెల్యే రఘునందన్‌రావు,మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు న్యాయ సహాయం అందిస్తున్నారు.రాజాసింగ్‌పై సస్పెషన్ ఎత్తివేసే మునుగోడులో బలం పెరుగుతుందని రాష్ట్రబిజెపి నేతలు భావిస్తున్నారు.ఆగస్టు25వ తేదిన రాజాసింగ్‌పై పిడియాక్టు నమోదు చేసి చర్లపల్లి జైల్‌కు తరలించిన విషయం తెలిసిందే.

# సిసిఎస్‌కు చిక్కిన నైజీరియా సైబర్ నేరగాడు

- వివాహాల పేరిట మహిళలకు టోకరా

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** భారత్‌లో అక్రమంగా వుంటూ, వివాహాల పేరిట అమాయక యువతులను నమ్మించి వారి వద్ద నుంచి దండిగా డబ్బులు దో చుకుంటున్న ఓ నైజీరియా సైబర్ నేరగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిందితుడి వద్ద నుంచి కొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబం ధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ శనివారం మీడియాకు వెల్లడించారు. నైజీరియా దేశానికి చెందిన అమ్యూల్యన్స్ ప్రిన్స్ ఫెలిక్స్ (50) అనే వ్యక్తి 2012లో భారత్‌కు బిజినెస్ వీసాపై వచ్చాడు.

ఈ వీసా గడువు 2016లో ముగిసింది. అయినా ఇతను తన దేశానికి వెళ్లకుండా భారత్‌లో అక్రమంగా వుంటూ మ్యాట్రమోనియల్ నేరాలకు పాల్పడుతున్నాడు. తన వద్ద వున్న సెల్‌ఫోన్‌లో కొన్నిరకాల ఉపకరణాలను వాడి +44, +1 సీరీస్ వచ్చేలా చేస్తూ తాను విదేశాలలో వు న్నట్లు అమాయక మహిళలను మ్యాట్రమోనియల్ పేరిట నమ్మించేవాడు. అవివాహితులు, రెండవ వివాహం చేసుకోవాలనుకునే మహిళలను టార్గెట్ చేసేవాడు. ఈ క్రమ ంలో ఇతను అనేక మంది మహిళలను మోసం చేసి వారి వద్ద నుంచి లక్షలాది రూపాయలను దండుకుని తప్పించుకుని తిరుగసాగాడు.

నగరంలోని సంజీవరెడ్డి నగర్‌కు చెందిన ఓ యువతి ఇతని మాటలను నమ్మి నిండా మునిగి 18 లక్షల రూపాయలు పోగొట్టుకుంది, ఈ యువతిని మ్యాట్రమోనియల్ పేరిట ఈ నేరగాడు వంచించాడు. తాను అమెరికాలో ఉన్నత ఉద్యోగినని నమ్మించాడు. అనంతరం ఆ యువతితో కొంకాలం చాటింగ్ చేయడంతో పాటు ఫోన్‌లో మాట్లాడాడు. ఆ తరువాత అమెరికా నుంచి ఖరీదైన బహుమతి పంపుతు న్నట్లు నమ్మించాడు. దీని తరువాత ఇదే నేరగాడు ఢిల్లీ విమానాశ్రయం అధికారిగా నమ్మించి ఆ యువతికి ఫోన్‌చేసి మీకు అమెరికా నుంచి ఖరీదైన బహుమతి వచ్చింది, కస్టమ్స్ ఛార్జిల కింద 18 లక్షల రూపాయలు చెల్లించాలని కోరా డు. ఇది నిజమని నమ్మిన యువతి 18 లక్షల రూపాయలు ఇచ్చి మోసపోయింది. దీని తరువాత బాధిత యువతి ఈ ఏడాది జూన్ నెలలో సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు నిందితుడి గురించి ఆరా తీయగా ఇతను నైజీరియాకు చెందిన అమ్యూల్యన్స్ ప్రిన్స్ ఫెలిక్స్‌గా తేలింది. ఇతను ఢిల్లీ సమీపంలోని గ్రేటర్ నోయిడాలో వుంటున్నట్లు తేలగా అక్కడికి వెళ్లిన సిసిఎస్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిందితుడి వద్ద నుంచి మూడు లాప్ టాప్‌లు, ఎనిమిది సెల్‌ఫోన్లు. పది సిం కార్డులు, రెండు డెబిట్ కార్డులను జప్తు చేశారు.

నిందితుడిని శనివారం హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి న్యాయ మూర్తి ఆదేశాల మేరకు రెండు వారాల రిమాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు.



సిసిఎస్‌కు చిక్కిన నైజీరియా సైబర్ నేరగాడు

# నా రాజీనామాతో అసెంబ్లీనే మునుగోడుకు రప్పించా: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**మర్రిగూడ, అక్టోబరు 29, ప్రభాతవార్త :** కనీసం మునుగోడు సమస్యలను వినడానికి కూడా సమయం కేటాయించని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రివర్గం, అసెంబ్లీని నా రాజీనామాతో మునుగోడుకు రప్పించానని మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి, యరుగండ్లపల్లి, మర్రిగూడ, కొండూరు, కమ్మగూడెం, వట్టిపల్లి గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. యరుగండ్లపల్లిలో గజమాలతో ఆయనను పార్టీ నాయకులు గజమాలతో సన్మానించారు. మహిళలు బోనాలు, బతుకమ్మలు, కోలాటాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో పలుమార్లు మునుగోడు అభివృద్ధి విషయంపై గళం విప్పినప్పటికీ నిర్లక్ష్య ధోరణి వ్యవహరించారని సిఎం కెసిఆర్‌పై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి, తన పదవికి రాజీనామా అనంతరం తెలంగాణలో 10 లక్షల మందికి ఫించన్లు, మునుగోడు నియోజకవర్గంలో గట్టుప్పల్ మండలం, రోడ్ల మరమ్మత్తులు కొనసాగాయన్నారు. బిజెపి అభ్యర్థి అయిన నన్ను ఓడించడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఇంచార్జిలు మునుగోడు నియోజకవర్గం నిండా ప్రచారంలో పాల్గొనడమే తన బలానికి నిదర్శనమన్నారు. బిజెపితో రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలదోయడమే తన కర్తవ్యమని, కెసిఆర్ కుటుంబ పాలనను అంతమొందించేందుకు రాజీనామాకు సిద్ధమయ్యానని తెలిపారు. తనను ఓడించడానికి రాష్ట్ర సిఎం కెసిఆర్ ఎన్నో ఎత్తులు, కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మునుగోడు ప్రజల అభివృద్ధి తన ధ్యేయంగా ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భాగంగా తండ్రి గెలుపు కోసం కొడుకు సంకీర్తన్‌రెడ్డి కూడా రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేయడం మరింత ఆకర్షణీయంగా మారింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఇంచార్జి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, స్థానిక నాయకులు అమరేందర్‌రెడ్డి, రాందాసు శ్రీనివాస్, నర్సి రెడ్డి, పిట్టల శ్రీనివాస్, యాదయ్య, రాజేందర్‌నాయక్, ఎంపిటిసి బాలయ్య, కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అది కదా 'మెగా' క్రేజ్...

తెలుగుసినీ పరిశ్రమ మొత్తం మీద ఎలాంటి సమస్య వచ్చినా ముందుగా గుర్తుకువచ్చే పేరు చిరంజీవి.. ఎలాంటి సినిమా బ్యాక్‌గ్రౌండ్‌లేకుండా సినీ పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చిన ఆయన సినీ పరిశ్రమమొత్తానికి పెద్దదిక్కుగా మారారు. తనకు ఆ 'పెద్ద' అనే బాధ్యతలు వద్దు అంటూనే సినీ పరిశ్రమకు ఏ కష్టం వచ్చినా తానున్నాను తన భుజం కాస్తాను. అంటూ ఆయన అన్ని



విషయాల్లో నూ అండగా ఉంటూ వస్తున్నారు. మెగాస్టార్ కుర్ర హీరోలకు సైతం పోటీ ఇస్తూ తన చరిష్మాతో తెలుగు సినీ పరిశ్రమను ఎప్పటికపుడు ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు. హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా మెగాస్టార్ చిరంజీవి పేరు వింటేనే ఎంతోమందికి వైబ్రేషన్స్ వస్తూఉంటాయి.. సినీ పరిశ్రమలో సైతం ఎంతో మంది నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు మెగాస్టార్ చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకుని సినీపరిశ్రమకు వచ్చారంటే అతిశయోక్తి కాదు.. సామాన్య ప్రేక్షకులకు గురించి చెప్పాల్సిన అవసరమే లేదు.. చిరంజీవి పేరు చెబితే దేనికైనా రెడీ అనే అభిమాన గణాన్ని ఆయన సంపాదించుకున్నారు. తాజాగా సీనియర్ జర్నలిస్టు ప్రభు 'శూన్యం నుంచి శిఖరాగ్రాలకు' అనే పుస్తకాన్ని రచించి మెగాస్టార్ చిరంజీవి చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు.. ఇక ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరవ్వగా, ఆయనతో ఫొటోలు దిగేందుకు సెలబ్రిటీల భార్యలు సైతం ఆసక్తిచూపించటం చర్చనీయాంశమైంది.. వారంతా సినీ పరిశ్రమలో దర్శకులు, నిర్మాతలు అలాగే పలువురు ఉన్నతాధికారుల కుటుంబాలుకూడ ఉన్నాయి.. అయితేనేమీ మెగాస్టార్ అభిమానులే.. మెగాస్టార్‌చిరంజీవి హాజరైన కార్యక్రమానికి హాజరవుతున్నామనే ఆనందంతో వచ్చిన వారందరికీ ఆయనతోఫొటోదిగే అవకాశం వస్తే వదులుకుంటారా. వెంటనే వెళ్లి ఆయనతో ఫొటోలు దిగేందుకు ప్రయత్నించారు. అంతేకాదుమెగాస్టార్ కూడఫొటోలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఒక్కసారిగా సందడి నెలకొంది..

# 'బ్లాక్ అండ్ వైట్' టీజర్

గ్లామరస్ బ్యూటీ హెబ్బాపటేల్ ప్రధాన పాత్రలో తెరకెక్కినచిత్రం బిఅండ్‌డబ్ల్యు ('బ్లాక్ అండ్ వైట్).. పద్మనాభరెడ్డి, సందీప్ రెడ్డి ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. ఎస్ఆర్ ఆర్ట్స్, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ ప్రై.లి సహకారంతో ఎ.మేఘనారెడ్డి సమర్పిస్తున్నారు. ఎల్ఎన్‌వి సూర్యప్రకాష్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో సూర్య శ్రీనివాస్, లహరిశారి, నవీన్ నేని



ముఖ్యపాత్రల్లనటిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యుడు వి.విజయేంద్రప్రసాద్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈచిత్రం విజయవంతం కావాలని ఆకాక్షించారు. కాగా ట్రైలర్ విశేషంగా ఆకట్టుకుంటోంది.. ఈచిత్రంలో హెబ్బాపటేల్ డిఫరెంట్‌షేడ్స్‌లో కన్పించారు.. ఉత్కంఠభరింగా ఉన్న ఈ టీజర్ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది.. ఇందులోయువతకు నచ్చే అంశాలు న్నాయి. టీజర్‌కట్‌తోదర్శకుడుసూర్య ప్రకాష్ ఆసక్తిని పెంచేశారు.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# 'హలో మీరా'

సింగిల్ క్యారెక్టర్, డిఫరెంట్ స్టోరీ లైన్ తీసుకుని హలోమీరా.. అనే ఓ కొత్త తరహా థ్రిల్లింగ్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు దర్శకుడు కాకర్ల శ్రీనివాసు.. ఎలాంటి భారీ తారాగణం ఎంచుకోకుండా ప్రయోగాత్మక కథతో ఈ మూవీప్లాన్ చేసి షూట్ చేశారు. ప్రముఖ దర్శకులు బాపు గారితోపలుసినిమాలకు సహ దర్శకునిగా పనిచేసిన అనుభవాన్ని రంగరించి ఈ సినిమాను రూపొందిస్తున్నారు డైరెక్టర్ కాకర్ల శ్రీనివాసు. తాజాగా టీజర్‌ను రిలీజ్ చేసిన సినిమాపై అంచనాలను మరింత పెంచేశారు. ప్రముఖ దర్శకుడుహరీశ్ శంకర్ చేతుల మీదుగా ఈచిత్రం టీజర్‌నువిడుదల చేశారు. ఈసందర్భంగా హరీశ్ శంకర్ మాట్లాడారు.. ఈమూవీ ఎంతో ఆసక్తికరంగా ఉండటమో కాకుండా వైవిధ్యభరితంగా కూడ ఉందన్నారు. ఈ విషయం టీజర్‌తో తెలిసిపోతోందన్నారు. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. మీరాగా గార్గేయి యల్లా ప్రగడ నటించారు.. డాక్టర్ లక్ష్మణరావు దిక్కల, వరప్రసాదరావు దుంపల, పద్మ కాకర్ల నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఎస్ చిన్నసంగీతం అందిస్తున్నారు.. సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్‌గా ఉండేఈచిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.

# టైటిల్‌కు ఇంత స్పందన వస్తుందని అనుకోలేదు

సీట్ ఎడ్జ్ మూమెంట్స్‌తో రూపొందిన క్రైమ్ థ్రిల్లర్ తగ్గేదే లే .. భద్ర ప్రొడక్షన్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. యువ హీరోనవీన్ చంద్ర లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈచిత్రాన్ని శ్రీనివాస్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఇంట్రెస్టింగ్ టీజర్, నైనా గంగూలీ నర్తించిన స్పెషల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. ప్రమోషన్స్‌లో భాగంగా దర్శకుడు శ్రీనివాస్‌రాజు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. త్వరగా పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో మర్డర్ మిస్టరీని ఎంచుకున్నా. ఈ తరహా కథలను కరోనా సమయంలో అందరూ చూశారు. ఏ సినిమా కథ అయినా కూడ లవ్, లస్ట్, వెంజెన్స్ మీదే రన్ అవుతుంటాయి.. దండుపాళ్యం సినిమాను కరోనా సమయంలో చాలామందిచూసి ఫోన్లు చేశారు.. ఈ కథలో వెంజెన్స్ ఉంటుంది.. అయితే ఈసినిమాకు టైటిల్ ముందుగానే ఏమీ అనుకోలేదు.. కానీ కరోనా సమయంలోతగ్గేదే లే అనే పదం క్కువగా పాపులర్ అయ్యింది.ఈ కథలోకూడ తగ్గేదే లే అన్నట్టుగా పాత్రలుంటాయి.. అందుకే ఈ టైటిల్ పెట్టాం.. అయితే టైటిల్ ఇంతవైరల్ అవుతుందని, స్పందనవస్తుందని మేం అపుడు అనుకోలేదు.. ఈసినిమా నిడివి దాదాపు రెండు గంటల పదిహేను నిముషాలుంటుంది.. అందులో సగానికి పైగా లవ్ స్టోరీ ఉంటుంది. నాకు ఇపుడు ప్రేమ కథలు తీయాలని ఉంది.. ఎపుడూ ఒకే రకమైన జానర్‌లో ఉన్న సినిమాలనుచేయాలనుకోవటం లేదు.. ఇపుడుమంచి ప్రేమ కథలు తీయాలని అనుకుంటున్నాను.. అయితే ఇందులో దండుపాళ్యం టీం అంతా అనుకోకుండా వచ్చేసింది.. తెలిసిన కథనే కొత్తగా చెప్పాలని అనుకుంటున్నాను. చాలా సింపుల్‌గా చెప్పాలని అనుకున్నాను. మెదడు మీద ఒత్తిడి ఉండదు..అలా చూస్తుండిపోయేలా ఉంటుంది.. నవీన్ చంద్రకు కథ చాలా బాగా నచ్చింది. ఆయనది లవ్‌స్టోరీమాత్రమే..నేను ఆయనకు పాయింట్స్ రూపంలోనేచెప్పాను.. చాలా సింపుల్‌గా ఉందని, చేద్దామని వెంటనే ఒకే చెప్పారు.. ప్రేక్షకులకు నచ్చితేనే సినిమాలు చూస్తారు.. సినిమా అంటే వినోదం మాత్రమే.. హీరోకి ఉండే డెమీ గాడ్ ఇమేజ్ ఇపుడు పోతోంది..ఒరిజినల్ సినిమా అంటే ..ఇపుడు కాంతారా అందరినీ ఆకట్టుకుంటోంది.. లిప్‌లాక్స్ పెట్టినంత మాత్రాన ప్రేక్షకులు థియేటర్లకు రారు.. దర్శకుడిగా నేను నా స్క్రిప్టు విషయంలో వెనకడుగువేయను.. వెంటవెంటనే సినిమాలుచేయాలనే ఉద్దేశ్యం లేదు.. చేసిన ఒక్కసినిమాను మనసుపెట్టి చేయాలని అనుకుంటున్నాను..



'తగ్గేదే లే' దర్శకుడు శ్రీనివాస్ రాజు

**సమంత టైటిల్‌పాత్రలో నటించిన చిత్రం 'యశోద'.. ఇందులో వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్ర చేశారు. శ్రీదేవి మూవీస్ పతాకంపై నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు.. హరి,హరీష్ దర్శకత్వం వహించారు. నవంబర్ 11న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా వరలక్ష్మీ శరత్‌కుమార్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.. ఈ ఆదివారం మీకోసం..**

# మీ మనీకి వాల్యూ ఇచ్చే మూవీ



**యశోద..కథ విన్నపుడు మీ రియాక్షన్ ఏంటి?**

ఇటువంటి క్యారెక్టర్లను ఎలా రాశారు... ఈ కథను ఎలా అలోచించారా అని ఆశ్చర్యపోతూ అడిగాను.. మీరు ట్రైలర్ చూస్తే.. నా క్యారెక్టర్ చాలా కామ్‌గా ఉంటుంది.. కథ ముందు సాగేటపుడు క్యారెక్టర్ గురించి మరింత రివీల్ అవుతుంది.. గ్రేషేడ్స్ ఉన్న రోల్ చేశా.. సమంత క్యారెక్టర్, నా క్యారెక్టర్ మధ్య రిలేషన్..మా కథలు ఆసక్తిగా ఉంటాయి.

**ఈ స్క్రిప్టు వరకు మీరు ఫేస్ చేసిన ఛాలెంజెస్?**

పెద్ద ఛాలెంజీస్ ఏమీ లేవు.. సమంతలా నేను ఫైట్స్ ఏమీ చేయలేను..నటిగా మంచి క్యారెక్టర్ చేశాను.ఒక డిఫరెంట్ రోల్ చేసేటపుడు నన్నునేను ఛాలెంజ్ చేసుకుంటూ ఆ విధంగా ఛాలెంజింగ్ అన్పించింది.

**మీరు యశోద చేయటానికి , ఈ కథలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు?**

సమంతతోపాటు నా క్యారెకట్ కూడ పార్లల్‌గా ఉంటుంది.. సినిమాలో లీడ్ రోల్ సమంతచేశారు. ఆమెకు ఒకరు అవసరం అవుతారు. అపుడు నా క్యారెక్టర్ ఎంటర్ అవుతుంది.. రెండు కథలు జరుగుతాయి.. ఆ రెండూ ఎలా కలిశాయి.. ? అనేది సినిమా . సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ సినిమా ఇది.. నాది సెకండ్‌లీడ్ అని చెప్పొచ్చు.. ఇంతకంటే ఎక్కువ చెబితే స్టోరీ రివీల్ అవుతుంది.. ప్రతిఒక్కరిలో మంచి,చెడులు చూపించారు.

**దర్శకుడు హరి, హరీష్ గురించి చెప్పండి?**

దర్శకులిద్దరూ చాలా కామ్.. నేనుపనిచేసినదర్శకుల్లో అంత కామ్‌గా ఎవరినీచూడలేదు. వాళ్లిద్దరూ అరవటం ఎపుడూచూడలేదు.. వాళ్లకు ఏం కావాలో చాలా తెలుసు.. ఒక్కో క్యారెక్టర్ కోసం చాలా రీసెర్చ్ చేశారు.మహిళల పాత్రలనుచాలా మంది రిలేట్ చేసుకుంటారు.. ఆ విధంగా క్యారెక్టర్లను డిజైన్ చేశారు..

**సమంతతో తొలిసారిగా సినిమాచేశారు కదా.. ఆమెతో వర్కింగ్‌ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది?**

నాకు సమంత పది పన్నెండు ఏళ్ల క్రితమే తెలుసు.. మాకు చెన్నైలోపరిచయం అయ్యింది. సినిమాలో తనకు సీరియస్ సీన్స్ ఉన్నాయి.. నేను ఏమో షూటింగ్‌గ్యాప్ వస్తే జోక్స్ వేసేదాన్ని ..తను నవ్వేది..షాట్‌ముందే ఎందుకు ఇటువంటి జోన్స్ వేస్తావ్?.. అనేది.. తనతోనటించటం సరదాగా ఉంది..తను స్ట్రాంగ్ ఉమెన్.. పాత్రలో జీవించింది.. పవర్‌పుల్ రోల్ బాగా చేసింది.

**తెలుగు ప్రేక్షకుల గురించి?**

క్రాక్ ..మూవీలో జయమ్మ తర్వాత నాకు మంచి రోల్స్ వస్తున్నాయి.. రచయితలు నా కోసం ప్రత్యేకంగా క్యారెక్టర్లు రాస్తున్నారు.ఇపుడు నేను తెలుగులో ఎక్కువసినిమాలు చేస్తున్నాను. బయటకు వెళ్ళటానికి ఖాళీ లేదు.. తమిళసినిమాలుచేయటానికి డేట్స్ లేవు.. నాకు స్టీరియో టైప్‌రోల్స్ రావటం లేదు.. అది సంతోషంగా ఉంది..

**ప్రస్తుతం చేస్తున్న చిత్రాలు?**

తెలుగులో 'శబరి' చేస్తున్నా.. అందులోనాది లీడ్ రోల్.. 'వీరసింహారెడ్డి' లో నాది క్రేజీ క్యారెక్టర్ ..ఇంకొన్ని సినిమాలు ఉన్నాయి.


# అశోక్ సెల్వన్ 'ఆకాశం'



వెర్సటైల్ యాక్టర్ అశోక్ సెల్వన్ తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం ఆకాశం... కాగా ఈచిత్రం నీదాం ఒరు నానమ్‌గా తమిళంలోనవంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ వయాకామ్ 18, రైజ్ ఈస్ట్ బ్యానర్లపై ఆర్ఎ కార్తీక్ దర్శకత్వంలో రూపొందు తున్న ఈచిత్రంలో రీతూ వర్మ, అపర్ణ బాలమురళి, శివాత్మిక రాజశేఖర్ హీరో యిన్లుగా నటిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా ట్రైలర్‌ను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు. రీసెం ట్‌గా విడుదల చేసిన ఆకాశం టీజర్‌కు మంచి స్పందన వచ్చిం ది.. అలాగే పాటలకూ కూడ మంచి స్పందన వచ్చింది. సినిమా రిలీజ్ సందర్భంగా ఇపుడు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అశోక్ సెల్వన్ మూడు డిఫరెంట్ పీరియడ్ ఆఫ్ టైమ్‌లో కన్పించారు.. అతని లైఫ్‌లో మూడు దశల్లోని జీవితాన్ని ఈచిత్రంలోఆవిష్కరించినట్లు తెలుస్తోంది.. ఇదొక ఫీల్ గుడ్ రొమాంటిక్ డ్రామాగా రూపొందుతోంది.. రీతూవర్మ, అపర్ణ బాలమురళి, శివాత్మిక పాత్రలను తీర్చిదిద్దిన తీరు వాటిని వారు క్యాచ్ చేసిన విధానం ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. నవంబర్ 4న ఈచిత్రం విడుదల కాబోతోంది.

# మంచి, చెడులను చెప్పే 'కొరమీను'


జాలరిపేట నేపథ్యంలో సాగేసినిమాలు వాస్తవానికి దగ్గరగా ఉంటాయి.. అలాంటి ఆసక్తికరమైన , ఉత్కంఠభరితమైన చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది కొరమీను.. ఫుల్ బాటిల్ ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై ఆనంద్‌రవి , హరీష్ ఉత్తమన్, శత్రు, కిశోర్ రాత్రక్, రాజా రవీంద్ర, గిరిధర్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ నటించారు.. శ్రీపతి కర్రి దర్శకత్వంలో పెళ్లకూరు సామాన్య రెడ్డి




నిర్మించారు.. ఈ కొరమీను మోషన్ పోస్టర్‌ను సోషల్‌మీడియా ద్వారా ప్రముఖ హీరోయిన్ లావణ్య త్రిపాఠి శనివారం విడుదలచేశారు.. మోషన్ పోస్టర్‌లోఆకాశంలోవిపరీతమైన మబ్బులతో మేఘావృతమై ఉరుములు, మెరుపులమధ్య జాలర్లు పట్టే కొన్ని వందల బోట్స్ కన్పించగా, అందులోని ఒక బోట్‌పై మీసాల రాజ్ మీసాలు ఎవరో కత్తిరించారా? ఎందుకు అటూ పోస్టర్‌లోని బిజిఎం , ,సెట్టింగ్, మరియు పోస్టర్ చూస్తుంటేఎంతో క్యూరియాసిటీని కల్గిస్తోంది.. దర్శకుడు మాట్లాడుతూ, జాలారిపేట అనే మత్స్యకారుల కాలనీ నేపథ్యలోసాగే కథ అన్నారు. సరదా ప్రేమ గల డ్రైవర్, అతని యజమాని.. ఆయన అహంకారి ధనవంతుడు , వైజాగ్‌లో శక్తివంతమైన పోలీసు ఇలా మూడుముఖ్యమైన పాత్రలతోమంచి కంటెంట్‌తో ఈచిత్రం రాబోతోం దన్నారు. అందరికీ కచ్చితంగా నచ్చేలా ఉంటుందన్నారు.

# 25 మిలియన్ ప్లస్ వ్యూస్

మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్‌త్రినాధనరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవి తేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగానిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.. ఇప్పటికే విడుదలైన ధమాకా పాటలు, టీజర్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. ధమాకా ఆల్బమ్‌లోని జింతాక్ పట మాస్ చార్ట్ బస్టర్ హిట్‌గా నిలిచింది.. తాజాగా ఈ పాట 26 మిలియన్ వ్యూస్‌ను క్రాస్ ఏసి సెన్సేషనల్ సాంగ్‌గా అలరిస్తోంది. బీమ్స్ సిసిరోలియో సంగీ తం అందించారు.. ఈపాటకు అన్ని వర్గాల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది.. ప్రతి రెండురోజులకు వన్ మిలియన్ వ్యూస్ పెంచుకుంటూ యూట్యూబ్, మ్యూజిక్ ప్లాట్‌ఫామ్స్‌లో దూసుకుపోతోంది.. ఈ పాటలో రవితేజ మాస్ డ్యాన్సులు ఫ్యాన్‌ను మెస్మరైజ్ చేస్తున్నాయి.. రవితేజ, శ్రీలీల కెమిస్ట్రీ ఆకట్టుకుం టోంది.. ఈచిత్రం డిసెంబర్ 23న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. ప్రసన్నకుమార్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు..




# 'వినరో భాగ్యము విష్ణు కథ'



సూపర్‌హిట్ చిత్రాలను నిర్మించిన జీఎ2 పిక్చర్స్‌లో రాబోతున్న మరో చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ'. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ,కశ్మీర పరదేశి కాంబినేషన్‌లోఈచిత్రం రాబోతోంది.. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.. ఈచిత్రాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న రిలీజ్ చేయబోతున్నారు.. ఈచిత్రాన్ని జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మిస్తు న్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తు న్నారు. మురళీ కిశోర్ అబ్బురూ దర్శ కత్వం వహిస్తున్నారు. చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తు న్నారు. విలేజ్ డ్రామా నేపథ్యంలో సాగనున్న ఈసినిమా ఫిబ్రవరి 17న విడుదల మేకర్స్ ప్రకటించారు.

కర్ణాటక రాష్ట్ర సీనియర్ పొలిటీషియన్ జమీర్ అహ్మద్ కుమారుడు జైద్‌ఖాన్.. బెల్ బాటమ్‌ఫేమ్ జయతీర్ధ దర్శకత్వం వహించిన పాన్ ఇండియా ప్రాజెక్టు 'బనారస్'తో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు. బనారస్ సిటీ (వారణాసి) నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథగా రూపొందుతోంది..సోనాల్ మోంటెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కెప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిలక్‌రాజ్ బల్లాల్ ఈచిత్రాన్నిభారీగా నిర్మిస్తున్నారు..నాంది సతీష్ వర్మ



# విజువల్ ట్రీట్‌లా ఉంటుంది

ఈచిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. భారీస్థాయిలోతెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 4న విడుదల కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో జైద్‌ఖాన్‌మీడియాతో మాట్లాడారు .ఆయన మాటల్లోనే.. ఈచిత్రం ప్రమోషన్స్‌ను దేశం మొత్తం కవర్ చేశాం.. ముంబై, పూణే, ఢిల్లీ, లక్నో, బనారస్,గుజరాత్, ఆంధ్రా, తెలంగాణ ,కోల్‌కతా, తమిళనాడు,ఇలా అంతా తిరిగాం.. అన్ని చోట్ల నుంచి మంచిస్పందన వచ్చింది. వైజాగ్‌ఈవెంట్‌లో వచ్చిన స్పందన చాలా ప్రత్యేకం.. ప్రేక్షకులు చూపిన అభిమానానికి కృతజ్ఞతలు..లక్నోలోకూడ బాగా అద్భుతమైన స్పందన వచ్చింది.. తొలుత నాంది సతీష్‌గారు ఒక తెలుగుసినిమాచేద్దామని కలిశారు. అయితే అప్పటికే నేను ఇంకా రెడీగా లేను.. ఒక కోర్సుట్రైనింగ్‌లోఉన్నాను.. అలాగే హిందీ నుంచి కూడ రెండు అవకాశాలు వచ్చాయి.. అయితే నా దృష్టి సౌత్ సినిమాపైనే ఉంది.. బనారస్ చాయిస్ నాదే.. నేనే దర్శకుడు జయతీర్ధను అప్రోచ్ అయ్యాను..చాలా కాలం నుంచి మంచి స్క్రిప్టు , దర్శకుడు కోసం ఎదురుచూశాను.. ఫైనల్‌గా బనారస్‌తో జయతీర్ధగారు వచ్చారు. అలా మా ప్రయాణం మొదలైంది. పెద్ద సినిమాలు విడుదలై ఇండస్ట్రీపై అంచనాలు పెంచుతున్నాయి.. ఇపుడు బనారస్ వస్తోంది..అయితే ఎలాంటి ఒత్తిడి కాదు.. కానీ బాధ్యత ఉంటుంది..నేను కొత్త కావచ్చు.. కానీ పాన్‌ఇండియా అనేది చిన్న విషయం కాదు.. మా నిర్మాతలకు ముందే చెప్పాను. కన్నడ నుంచిమరో పాన్‌ఇండియా వస్తుందంటే ఒకస్థాయిలో ఉండాలి.. బనారస్ ను అన్నిభాషల పంపిణీదారులకు చూపించాం.. వాళ్లంతా ఈ సినిమా అన్ని భాషల ప్రేక్షకులను అలరిస్తుందని అభిప్రాయపడిన తర్వాతే పాన్‌ఇండియా విడుదలను నిర్ణయించాం..ఈచిత్రం ఒకమిస్టీరియస్ , డార్క్ ఎలిమెంట్ ఉంది.. దానికి బనారస్ నేపథ్యం ఎంచుకున్నాం.. కంటెంట్, బ్యాగ్రౌండ , రెండూప్రేక్షకులను థ్రిల్ చేస్తాయి..బనారస్ మంచి లవ్ స్టోరీ.. 85శాతం షూటింగ్ బనారస్‌లోనే తీశాం.. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది.. అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి.. ఇందులో ఒక ప్రయోగం కూడ చేశాం.. అది ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది..ఇందులో టైం ట్రావెల్ కూడ ఉంటుంది..అయితే అది కథలో కొంత భాగమే.. ఎన్టీఆర్, రామ్‌చరణ్, రవితేజ గారు పర్సనల్‌గా తెలుసు. చిరంజీవిగారుకూడ తెలుసు.. అలాగే పవన్ కల్యాణ్‌గారు కూడ తెలుసు.. ఇపుడు కొత్తగా నాలుగు ప్రాజెక్టులున్నాయి.. బనారస్ విడుదల తర్వాత ఒక్కొక్కటిగా చేయాలి.. ప్రేమకథలు ఎక్కువగా చేయాలని ఉంది.

# 'భీమదేవరపల్లి బ్రాంచి' ఫస్ట్‌లుక్

భీమదేవరపల్లి బ్రాంచి .. ఇటీవల షూటింగ్‌పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్ ను ప్రముఖ దర్శకుడు వేణుశ్రీరామ్ విడుదల చేశారు.. ఇలాంటి కథాంశాన్ని కామెడీ వేలోచెప్పటం వల్లప్రేక్షకులకు ఈజీగా సినిమా రీచ్ అవుతుం దన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ అనితెలిపారు. చెప్పాల నుకున్న కథలోసహజత్వం పోకూడదని, వెతికి వెతికి అనేక మంది టాలెంటెడ్ థియేటర్ ఆర్టిస్టులతోచేయటం వల్ల ఈ సినిమాకు సహజత్వంగా ఉంటుందని, స్క్రీన్‌ప్లే రెండు గంటలు ప్రేక్షకుడిని కట్టిపడేస్తుందని అన్నా రు.. కాగా అంజిబాబు, రాజవ్వ, సుధాకర్‌రెడ్డి, కీర్తి లత, అభి, రూప శ్రీనివాస్, శుభోదయం సుబ్బారావు, సిఎస్ఆర్ వివరెడ్డి, పద్మ, సాయి ప్రసన్న, మానుకోట ప్రసాద్, గడ్డం నవీన్, తాటి గీత మల్లికార్జున్ నటిస్తున్నారు. బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి నిర్మాతలు. రమేష్ చెప్పాల రచన, దర్శకత్వం వహిస్తున్నారు.



# కార్తికమాసం స్పెషల్..ఉసిరి రైస్..

కార్తీక మాసంలో ఉసిరికాయలు ఎక్కువగా లభిస్తాయి. వాటితో ఎంతో ఈజీగా ఉసిరి రైస్ తయారు చేసుకోవచ్చు. అదెలాగో తెలుసు కుందాం.



కార్తీకమాసంలో చాలా మంది ఉపవాసాలు ఉంటారు. ప్రత్యేక వ్రతాలు, పూజలు చేస్తారు. అంతా ఆధ్యాత్మికమే. అయితే శీతాకాలంలో కొన్ని రకాల రోగాలకు చెక్ పెట్టేందుకు.. అదే శీతాకాలంలో కొన్ని రకాల ఫలాలు కాస్తుంటాయి. వాటిలో చెప్పుకోతగ్గవి ఉసిరికాయలు. ఈ ఉసిరికాయలతో చట్నీలు చేసుకోవడం కామన్. వీటితో ఉసిరి రైస్ కూడా చేసుకోవచ్చు. ఇది ఎంతో ఈజీ కూడా. పిక్నిక్‌కి, వనభోజనాలకూ వెళ్లినప్పుడు.. అప్పటికప్పుడు దీన్ని తయారుచేసుకోవచ్చు. కార్తీకమాసంలో ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చెయ్యాలనే సంప్రదాయం ఉంటుంది. ఆ చెట్టుకిందే ఎందుకో తెలుసా. ఉసిరి చెట్టు శీతాకాలంలో చక్కగా పెరిగి.. గుబురుగా ఉంటుంది. ఎక్కువగా ఆక్సిజన్ రిలీజ్ చేస్తుంది. అందువల్ల దాని కింద కాసేపు ఉంటే.. చక్కగా ఆక్సిజన్ అందుతుంది. అలాంటి ఉసిరి చెట్టు నుంచీ వచ్చే కాయలతో రెసిపీ చేసుకోవడం ఇంకా మంచిది. దీని వల్ల వింటర్‌లో వచ్చే ఆనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు.



**ఉసిరి రైస్‌కి కావలసిన పదార్థాలు :.**
6 ఉసిరి కాయలు, అరకేజీ రైస్ (ఉడికించినది), నాలుగు టీస్పూన్ల నూనె, 3 టీస్పూన్ల శెనగపప్పు, ఐదు స్పూన్ల పల్లీలు, ఆరు ఎండు మిర్చి, అర స్పూన్ ఆవాలు, ఒక స్పూన్ పంచదార, తగినంత ఉప్పు, ఒక కప్పు కరివేపాకు తరుగు, ఒక టీస్పూన్ మినపప్పు.

**ఉసిరి రైస్ తయారీ :** ఉసిరికాయల్లో గింజల్ని తొలగించి మిక్సీల ముద్దలా చేసుకోవాలి. ఉడికిన అన్నాన్ని.. ఒ ప్లేటులో వేసి ఆరబెట్టుకోవాలి. స్టౌ వెలిగించి ప్యాన్ (బాణలి) పెట్టి.. నూనె వెయ్యాలి. నూనె వేడెక్కాక.. ఆవాలు, ఎండుమిర్చి, వెనగపప్పు, పల్లీలు, మినపప్పులను వేసి వేపాలి. అవి వేగాక ఉసిరి ముద్దను కూడా వేసిఐదు నిమిషాలు వేయించాలి. అందులో పసుపు, కరివేపాకు, నిలువుగా చిల్చిన పచ్చిమిర్చి లేదా ఎండు మిర్చి వెయ్యాలి. ఇప్పుడు అందులో రైస్ వేసి కలపొచ్చు. లేదా. ఆ మిశ్రమాన్ని రైస్‌లో వేసి కలపొచ్చు. లాస్ట్‌లో పంచదార వేసి కలిపి ఓ గంటసేపు పక్కన పెట్టాలి. అప్పుడు తింటే చాలా టేస్టీగా ఉంటుంది. కొత్త రెసిపీ తిన్న ఫీల్ కలుగుతుంది. ఈ రెసిపీని ఇంటి దగ్గర వండుకొని వన భోజనాలకు వెళ్లి.. అక్కడ తింటే కూడా చాలా మంచిది. ❑

# కార్తిక వనభోజనం శుభకరం



**కార్తీక మాసంలో** పవిత్రమైన ఉసిరిక చెట్టుకింద ఒక్కపూటైనా భోజనం చేయాలని హిందూ ధర్మశాస్త్రాలు ఘోషిస్తున్నాయి. కార్తీక మాసంలో బంధుమిత్రులతో కలిసి ఏటి ఒడ్డున ఉన్న రకరకాల పూల ఫలవృక్షలు కలిగిన వనంలో భోజనాలు చేయడాన్ని కార్తీక వనభోజనం లేదా కార్తీక సమారాధనం అంటారు. అయితే వనభోజనాలు చేసే వనంలో ఉసిరిక చెట్టు తప్పకుండా ఉండాలి. తులసి మొక్కలు కూడా ఉంటే మంచిది. వనభోజనాల ప్రదేశం చాలా శుభ్రమైనది. అత్యంత పవిత్రమైనదై ఉండాలి. వనభోజనాలలో సాత్విక ఆహారం తీసుకోవడం మేలు.
కార్తీక వనభోజనం విశేషమైన ఫలితాన్ని యిస్తుందని స్కాంద పురాణం చెబుతోంది. హోమాలు, పూజలు, తర్పణాలు చేసేటప్పుడు యితర సమయాల్లో భోజనం చేసేటప్పుడు కలిగిన దోషాలను, పాపాత్ముల దుష్ట సంభాషణలు వినటం వలన కలిగిన దోషాలను కార్తీక వన భోజనాలు పోగొడుతాయని స్కాందపురాణం చెబుతోంది. ఉసిరిక చెట్టుకింద సాలగ్రామాన్ని ఉంచి, గంధ పుష్పాక్షతలతో పూజించిన తర్వాత, విప్రులను శక్తికొలది సత్కరించాలి. తరువాత అందరితో కలిసి భోజనం చేయాలి. ఈ విధంగా శాస్త్ర బద్ధంగా వన భోజనం చేయడం వలన సకల పాపాలు నశించి, విష్ణులోక ప్రాప్తి కలుగుతుందనేది స్కాంద పురాణం చెబుతోంది. ఉసిరికచెట్టు కింద శ్రీమహా విష్ణువును ఉసిరిక కాయలతో దీపారాధన చేసిన వారిని తర్వాత వన భోజనాలు చేసిన వారిని చూసేందుకు యమ ధర్మరాజుకు శక్తి చాలదట. ఉసిరిక చెట్టుకు ఎనిమిది వైపులా దీపాలు పెట్టి, ఎనిమిది ప్రదక్షిణలు చేసి, ఉసిరిక చెట్టు మొదట్లో విష్ణుమూర్తి పటాన్ని లేదా విగ్రహాన్ని పెట్టి, ఉసిరిక పత్రితో విష్ణువుకి పూజ చేసిన తర్వాత వన భోజనం చేయాలని పండితులు చెబుతారు. లక్ష్మీదేవికి ఉసిరిక చెట్టు ఇష్టమైంది కాబట్టి ఉసిరిక చెట్టు కింద భోజనం చేస్తే, లక్ష్మీదేవి అనుగ్రహం విశేషంగా కలుగుతుందని ప్రజల విశ్వాసం.
ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు అన్న బలరాముడు గోప బాలకులతో కలిసి, ఉసిరిక మొదలైన వృక్షాలు కల యమునా తీరంలో ఉన్న, బృందావనంలో వన భోజనం చేసేవారని శ్రీమద్భాగవతం చెబుతోంది.



సూత మహర్షి నైమిశారణ్యంలో యితర మునులతో కలిసి, కార్తీక పౌర్ణమినాడు ఉసిరిక చెట్టుకింద వనభోజనం చేసినట్లు కార్తీక పురాణం చెబుతోంది. ఉసిరిచెట్టు మూలంలో శ్రీహరి, స్కంధంలో రుద్రుడు, ఊర్ధ్వంలో బ్రహ్మ, శాఖలలో సూర్యుడు, ఉప శాఖల్లో దేవతలు ఆశ్రయించి ఉంటారని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకనే కార్తీకమాసంలో ఉసిరి చెట్టు కింద పాలు పెట్టడం, పూజలు చేయడం, వనభోజనాలు చేయడం లాంటి వ్యాపకాలతో ఎక్కువ సేపు ఉసిరిక చెట్టు కింద గడపటం మంచిదనే వైద్యకారణమే, కార్తీక మాసంలో ఉసిరిక చెట్టు క్రింద దీపాలు పెట్టడం, పూజలు చేయడం, వనభోజనాలు చేయడం వెనుక దాగున్న రహస్యం. ప్రకృతి అనుగ్రహాన్ని, పరమాత్మ అనుగ్రహాన్ని పొంది, యింటికి తిరిగి వచ్చే ప్రక్రియే వనభోజనం. వనభోజనాలు సామాజిక సామూహిక తత్వాన్ని పెంపొందిస్తాయి. మనషుల మధ్య మానవ సంబంధాలను మెరుగు పడేందుకు దోహదపడాయి. బృంద కార్యక్రమాలు నిర్వహించే సామర్థ్యాన్ని పెంచుతాయి. నాయకత్వ లక్షణాలను పరోక్షంగా నేర్పుతాయి. మనషుల కలివిడి తనాన్ని పెంచుతాయి. ఒకరికి ఒకరు సహాయం చేసుకునే మంచిని అలవాటు చేస్తాయి.
పిల్లల్లో పెద్దల్లో సృజనాత్మకతను తట్టి లేపే క్రీడలు పోటీలు నిర్వహించుకోవడానికి మంచి అవకాశం, భోజనాలు చేయడం, ఒకరినొకరు పరిచయం చేసుకోవడంతో కొత్త స్నేహబంధాలు చిగురిస్తాయి. భోనాలనంతరం ఎవరిదారిన వారు వెళ్లిపోవడం కాకుండా అంతా కలిసి వెళ్లడం వల్ల మంచి జ్ఞాపకంగా మిగిలిపోతుంది. బాల్యంలో చేసిన వనభోజనాలు, ఆనాటి అల్లర్లు జీవితాంతం గుర్తుండిపోతాయి కూడా. భక్తి, ఆధ్యాత్మికత, ఆనందం, ఆరోగ్యం, మధుర స్మృతులను అందించే వనభోజనాలు మరెన్నో సందేశాలని అందిస్తాయంటే అతిశయోక్తి కాదు మానవళికి ప్రకృతి పరంగా చెట్లు, వనాలు చేసే మేలు ఇంతా అంతాకాదు. మానవ జీవితానికి అవసరమయే ఎన్నింటినో వనాలు మనకందిస్తున్నాయి. అయినా స్వార్థపరుడై మనిషి వనాలను నరుక్కుంటోనే పోతున్నాడు. దీంతో ఎడారి ప్రపంచాన్ని. ప్రతిరోజూ పరోక్షంగా వీక్షిస్తున్నాడు. వన సమారాధన ద్వారా మొక్కలను పెంచాలని, వనాలని సంరక్షించాలన్న సందేశాన్ని ప్రతి ఒక్కరికీ అందిస్తున్నాయి. వనభోజనాల్లో కేవలం భోజనాలదే ప్రాముఖ్యత కాదు. అంతకుమించి గ్రహించాల్సినవి ఎన్నో ఉన్నాయి. ఎన్నో ప్రయోజనాలు వనభోజనాల్లో కనిపిస్తాయి. ప్రజల మధ్య సమైక్యతనూ, మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇవి దోహదం చేస్తాయి. ప్రస్తుత దైనందిన యాంత్రిక జీవనంలో ఆనందాన్ని మానవ సంబంధాల్ని మరిచిపోతున్న మనిషి ఒక్క రోజైనా ఆహ్లాదంగా అందరితో కలిసి భోజనం చేయడం, సర్వత్రా కాలుష్యం కోరలు చాచి మనిషి ఆరోగ్యాన్ని కబళిస్తున్న తరుణంలో పచ్చని చెట్లు అందించే స్వచ్ఛమైన గాలిని, ఆపహ్లాదకరమైన పరిసరాలతో మానసిక ప్రశాంతలను పొందేందుకు వీలవుతుంది. మొత్తంగా కార్తీకవనభోజనాలు, సర్వ విధాలా లాభకరం ఆనందకరం, ఆహ్లాదకరం, శ్రీకరం, శుభకరం.

**- రమా ప్రసాద్ ఆదిభట్ల.**

# చన్నీటి స్నానంతో ఆరోగ్యం



స్పందన కలిగించి...
**రక్త నాళాలను స్పందించేలా చేసే చన్నీటి స్నానం శరీరానికి మనసుకు ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఈ స్పందనతో గుండెకు రక్త సరఫరా చేసే నాళాల్లో పేరుకుపోయే కొవ్వు నిల్వల శాతం తగ్గుముఖం పడుతుందంటున్నారు నిపుణులు.**
మానసికంగానూ చాలా రకాల ప్రయోజనాలున్నాయి. చన్నీటి స్నానం అలవాటున్నవారు అనారోగ్యానికి దూరంగా ఉన్నట్లు ఎన్నో అధ్యయనాల్లో తేలింది.

**సమన్వయం :...** మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి పరిస్థితులను ఈ స్నానం మెరుగుపరుస్తుంది. చన్నీటి స్నానంతో శరీరంలో డోపమైన్, సెరటోనిన్ స్థాయులు పెరిగినట్లు పలు అధ్యయనాలు కూడా తేల్చాయి. చన్నీళ్లను ఒంటిపై వేసుకున్న వెంటనే రక్తనాళాలు శరీరాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావడానికి, వెచ్చగా మార్చడానికి ప్రయత్నిస్తాయి. ఇలా చేయడంతో శరీరం అదనపు శక్తిని పొందడమే కాదు , జీవక్రియలన్నీ సమన్వయమడానికి తోడ్పడతాయి.

**వ్యాధినిరోధక శక్తి....** నెదర్లాండ్స్‌లో జరిపిన ఓ అధ్యయనం చన్నీటి స్నానం వ్యాధినిరోధక శక్తిని పెంచి, అనారోగ్యాలు దరిచేరకుండా కాపాడుతుందని తేల్చి చెప్పింది. అలాగే ఒత్తిడిని దూరం చేసే హార్మోన్లను విడుదల య్యేలా చేసి మనసు ఉల్లాసంగా మారుసు_్తందని మెడికల్ హైపోథీసిస్ జర్నల్‌లో ప్రచురించారు. అయితే ఎక్కువ సమయం చన్నీళ్లలో ఉండకుండా అయిదు నుంచి పది నిమిషాల్లో_ ప్రచురించారు. అయితే ఎక్కువ సమయం చన్నీళ్లలో ఉండకుండా అయిదు నుంచి పది నిమిషాల్లో స్నానాన్ని ముగిస్తే శారీరక, మానసికారోగ్యాలు మెరుగ్గా ఉంటా యంటున్నారు నిపుణులు. ❑

**చెలి చిట్కా**

కొంచెం నిమ్మరసాన్ని పాదాలకు రాసపి కాసేపయ్యాక స్నానం చేస్తే వాటికి పట్టిన మురికి దూరమవుతుంది. పాదాలు మృదువుగానూ మారతాయి.

# ఆలస్యంగా భోజనం వద్దు..



**రకరకాల కారణాల వల్ల కొందరు రాత్రిళ్లు ఆలస్యంగా భోజనం చేస్తుంటారు. ముఖ్యంగా మహిళలు ఇలాంటి తప్పు చేస్తే.. దీర్ఘకాలంలో ఎన్నో అనారోగ్య ముప్పుల్ని ఎదుర్కొంటారని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు.**
- ఆలస్యంగా తినడం వల్ల.. జీర్ణ సంబంధిత సమస్యలతో పాటు నిద్రలేమీ ఇబ్బంది పెడుతుంది. జీవక్రియారేటు తగ్గి.. ఆ ప్రభావం మర్నాటి దినచర్యపై పడుతుంది. శరీరంలో ఇన్సులిన్, కొవ్వు శాతం పెరుగుతుంది. అధిక బరువూ పెరుగుతారు.
- చర్మం, జుట్టు నిగారింపుని కోల్పోతాయి. హార్మోన్ల సమతుల్యత దెబ్బతిని..నెలసరి క్రమం తప్పుతుంది. అందుకే రాత్రిపూట విధులు నిర్వర్తించేవారు సమయానికి తినేలా జీవనశైలిని క్రమబద్ధం చేసుకోవాలి. లేదంటే అధిక రక్తపోటు, గుండె సంబంధితసమస్యలు వెంటాడుతాయి. ❑

# క్యాన్సర్ తగ్గించే సైక్లింగ్



కసరత్తులు కష్టంగా కాకుండా.. కాస్త సరదాగానూ ఉండాలని కోరుకుంటారు కొందరు. ఆలాంటి వారికి సైక్లింగ్ చక్కటి సాధనం. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి సరదాగానూ చేసేయొచ్చు. దృఢంగా ఉండొచ్చు.
- కాస్త విసుగ్గా ఉన్నప్పుడు సైక్లింగ్ చేస్తే.. క్షణాల్లో చిరాకు మాయమై మనసంతా హాయిగా ఉంటుంది. సైకిల్ తొక్కుతున్నప్పుడు మెదడులో విడుదలయ్యే డొపమైన్ అనే హార్మోన్ మనసుని ఉల్లాసంగా ఉంచుతుంది. శక్తిని అందిస్తుంది.
- ఒక వయసుకు వచ్చేసరికి మహిళల్లో ఎముకలు బలహీనంగా మారతాయి. దాంతో కీళ్ల నొప్పులూ ప్రారంభ మవుతాయి. సైకిల్ తొక్కడం వల్ల మోకాళ్లు మోచేతులు, ముంజేతుల దగ్గరి ఎముకలుచురుగ్గా, దృఢంగా మారతాయి. అంతేకాదు రక్త పోటును అదుపులో ఉంచుతుంది.
- సైకిల్ తొక్కడం వల్ల శరీరం మొత్తానికి రక్త ప్రసరణ సక్రమంగా సాగి శరీరంలోని అన్ని భాగాలకూ సరిపడినంత ఆక్సిజన్ అందుతుంది. మెనోపాజ్ ముందూ తరువాత దశల్లో రొమ్ము కాన్సర్ బారిన పడకుండా కాపాడుతుంది.
- ఎలాంటి ఒత్తిడికీ గురి కాకుండా అధిక బరువును తగ్గించుకోవడానికి సైక్లింగ్ తోడ్పడుతుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయులను నియంత్రిస్తుంది. అంతేకాదు శరీరమూ చురుగ్గా మారుతుంది. ❑

# మనల్ని ఆదరించే దేవుడు..

‘ఆయన సమరయ మార్గమున వెళ్లవలసి వచ్చెను...సమరయ స్త్రీ ఒకతె నీళ్ల చేదుకొనుటకు అక్కడికి రాగా యేసు-నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను.. ఏలయనగా యూదులు సమరయులతో సాంగత్యము చేయరు’ (యోహాను 4:4-26). యేసుప్రభువు సమరయుల మార్గంలో ఎందుకు వెళ్లాల్సి వచ్చింది? అక్కడ ఒక స్త్రీ ఉంది. ఆమె ఐదుగురి భర్తలను వదిలేసి, ఆరవ వ్యక్తితో వివాహం చేసుకోకుండానే సహజీవనం సాగిస్తున్నది. సమాజంలో ఆమె ఒక చెడిపోయిన స్త్రీగా ముద్రించ బడింది. అందుకే ఆమె ఉదయకాలంలో కాక మధ్యాహ్నం 12గంటల సమయంలో బావివద్దకు నీళ్ల చేదుకునేందుకు వచ్చింది. ఆమె ఆ సమయంలో వస్తుందని యేసు ముందే గ్రహించి, ఆమెకోసం వెళ్లాడు. ఆమెతో అతిసౌమ్యంగా మాట్లాడాడు. మనుష్యుల చేత ద్వేషించబడుతున్న స్త్రీతో ఆరాధన గురించి ప్రభువు చర్చించాడు. అంటే ఆమె మనసు దేవుడిని ఎంతగా హత్తుకుని ఉందో గ్రహించవచ్చు. యేసుప్రభువు ఆమెతో మాట్లాడి, ఆమె రహస్య జీవితాన్ని గురించి చెప్పాడు. అంతేకాదు చివరికి తాను దేవుడని తనను తాను ప్రత్యక్షపరచుకున్నాడు. దాంతో ఆ స్త్రీ ఊర్లోకి వెళ్లి ఆ ఊరి ప్రజలనందరినీ తీసుకొచ్చింది. ప్రభువు వాక్యాన్ని విన్న ఆ ప్రజలు ప్రభువుని విశ్వసించారు. అప్పటివరకు ఆయన 12మంది శిష్యులు చేయలేని సువార్త పనిని ఆ సమరయ స్త్రీ చేసింది. ప్రజలను రక్షణమార్గంలోకి నడిపింది.



అవును దేవుడు మన హృదయాన్ని చూస్తున్నాడు. మనం చాలాసార్లు మనలో ఉన్న లోపాలను బట్టి మనుష్యుల చేత తృణీకరింప బడి, నిరాశ నిస్పృహల్లో జీవిస్తుంటాం. కానీ ప్రభువు మాత్రం మనల్ని తృణీకరించడు. మనల్ని ప్రేమిస్తున్నాడు.. ఆదరిస్తున్నాడు. మనుష్యులు పైరూపాన్ని, సొగసును, తెలివితేటల్ని చూసి, మనల్ని గౌరవించవచ్చు. కానీ ప్రభువు మాత్రం హృదయాన్ని చూస్తాడు. అందుకే మనమందరం రక్షణ ధన్యతలోకి వచ్చాం. కాబట్టి పరిస్థితులను బట్టి, ఆర్థిక, ఆరోగ్య ఇబ్బందులను బట్టి కృంగిపోతున్న వారు దేవుడివైపు చూసి, ధైర్యంగా జీవించాలి. దేవుడి పని చేసేందుకు ప్రయాసపడాలి. పాపంలో జీవిస్తుంటే నేడే ఆయన చెంతకు చేరి, క్షమాపణలు వేడుకుని, దేవుడు ఉచితంగా అనుగ్రహించే రక్షణభాగ్యాన్ని పొందుకోవాలి. దేవుడు అట్టి కృపను అనుగ్రహించునుగాక..

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# ఇరవై నిమిషాలకోసారి విరామం..

**మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు వంటివి.. ప్రస్తుతం దాదాపు అందరి జీవితాల్లోనూ భాగమైపోయాయి. ఇక విధుల్లో భాగంగా రోజుకు గంటల కొద్దీ కంప్యూటర్ స్క్రీన్‌ను చూస్తూనే పని చేయడం మన కళ్లపై ఒకింత ప్రభావం చూపిస్తుంది. కంటి సంబంధింత సమస్యలను నివారించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం..**



- ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకన్ల విరామం తీసుకోండి. ఆ సమయంలో 20 వీటర్ల దూరం ఉన్న వస్తువుపై మీ దృష్టిని కేంద్రీకరించండి. లేదా గంటకు అయిదు నిమిషాల పాటు మీ కళ్లకు తగినంత విశ్రాంతినివ్వండి. 2.చాలామంది కనురెప్ప వేయకుండా కళ్లు పెద్దవి చేసి మరీ స్క్రీన్ వైపు చూస్తూ ఉంటారు. ఇలా చేస్తే కళ్లు పొడిబారి, మంట పుడతాయి. అందుకే తరచుగా రెప్పలు వాల్చుతూ ఉండాలి. ఒకవేళ కళ్లు తరచూ పొడిబారుతూ ఉంటే వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదించి ఐడ్రాప్స్ తీసుకోవడం మంచిది.
- కళ్లు, మానిటర్ పైభాగం ఒకే ఎత్తులో ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల మానిటర్ మధ్య భాగానికి కళ్లకు 15 నుంచి 20 డిగ్రీ కోణం ఉంటుంది. ఫలితంగా కళ్లు ఎటువంటి ఒత్తిడికి గురవ్వవు.
- విశ్రాంతి తసీఉకొనే సమయంలో కళ్లను సవ్య, అపసవ్య దిశల్లో గుండ్రంగా తిప్పాలి. లేదంటే కళ్లను మూఐసి ఉంచాలి.
- దుమ్ము, ధూళి లేకుండా స్క్రీన్‌ను తరచూ శుభ్రం చేసుకోవాలి.
- అలాగే స్క్రీన్ బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ మన కంటికి సరిపోయే రీతిలో అమర్చుకోవాలి.
- కళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనిచేయడానికి వీలుగా లభించే యాంటీ రిఫ్లెక్టివ్ కళ్లద్దాలను ఉపయోగించవచ్చు. ఈ విషయంలో వైద్యుని సలహా తప్పనిసరి.
- గదిలో ప్రసరిస్తున్న వెలుగుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కలర్ సెట్టింగులను మార్చే సాఫ్ట్‌వేర్‌లను కంప్యూటర్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. వీటి వల్ల గది వెలుతురుకు అనుగుణంగా స్క్రీన్ బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ మారుతూ ఉంటాయి.
- సాధ్యమైనంత వరకు ఫాంట్‌సైజు పెంచుకోవాలి.
- ముఖానికి ఎదురుగా ఫ్యాన్ పెట్టుకోవద్దు.గాలి వల్ల కూడా కళ్లు తొందరగా పొడిబారిపోయే అవకాశం ఉంటుంది.
- కంప్యూటర్‌పై ఎక్కువ సమయం పనిచేసేవాఉ కాంటాక్ట్ లెన్సులను ఉపయోగించకపోవడం ఉత్తమం. ఎందుకంటే వాటివల్ల కూడా కళ్లు పొడిబారే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. చూశారుగా! కంప్యూటర్ ఉపయోగించేటప్పుడు కళ్ల విషయంలో తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలు. మీరు కూడా వీటిని తప్పకుండా పాటించండి. మీ కళ్లను జాగ్రత్తగా సంరక్షించుకోండి.

అలాగే నిర్ణీత వ్యవధిఉల్లో క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.❑




కోట్లాదిమంది వచ్చేసారు, మ్యూచువల్ ఫండ్స్ గ్రౌండ్‌లోకి.
ఇప్పుడు మీరూ దిగండి!

MUTUAL FUNDS నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్ గురించి మరింత తెలుసుకునేందుకు, మీ **మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌ని** కానీ, **ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌ని** కానీ సంప్రదించండి **ఇవాళే!**

సందర్శించండి: mutualfundssahihai.com

ఫాలో కండి:

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.